PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 216 | విజయవాడ, గురువారం 9 మార్చి 2023 | 6 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Thursday 9 March 2023 | Rs

పసుపు రైతు పరేషాన్!

- ఎంఎస్‌పి రూ.6,850
- మార్కెట్ ధర రూ.4,500 నుంచి రూ.5 వేలు
- సేకరణపై వెలువడని ప్రభుత్వ ప్రకటన

• లోపలి పేజీలో.. •

11 నుంచి ఇఎపిసెట్‌కు దరఖాస్తులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఇఎపిసెట్)కు ఈ నెల 11 నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 10న విడుదల చేస్తామని ఉన్నత విద్యామండలి కార్యదర్శి వై నజీర్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇసెట్ నోటిఫికేషన్ బుధవారం విడుదలైంది. ఐసెట్ నోటిఫికేషన్ ఈ నెల 17న విడుదల కానుంది. ఇఎపిసెట్‌కు ఈ నెల 11 నుంచి ఏప్రిల్ 15 వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.500 రుసుంతో ఏప్రిల్ 16 నుంచి 30 వరకు, రూ.1000తో మే 5వ తేదీ వరకు, రూ.5వేలతో మే 12 వరకు, రూ.10 వేలతో మే 14 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. దరఖాస్తు ఫారంలో తప్పులుంటే మే 4 నుంచి 6 వరకు సరిచేసుకోవచ్చు. హాల్ టిక్కెట్ల డౌన్‌లోడ్ మే 7 నుంచి ప్రారంభం కానుంది. మే 15 నుంచి 18 వరకు ఎంపిసి విద్యార్థులకు, 22, 23 తేదీల్లో బైపిసి విద్యార్థులకు ఆన్‌లైన్‌లో పరీక్ష జరగనుంది.

యాంత్రీకరణ కొత్త ఫార్ములా!



- రైతులే రాయితీ పెట్టుకోవాలి
- నిధులున్నప్పుడు సర్కారు విడుదల చేస్తుంది

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

యాంత్రీకరణలో సర్కారీ సబ్సిడీ భాగాన్ని ముందు రైతులే పెట్టుకోవాలని, తన వద్ద నిధులున్నప్పుడు సబ్సిడీ రీయింబర్స్ చేస్తామని రాష్ట్రప్రభుత్వం కొత్త మెలిక ముందుకు తెచ్చింది. వ్యవసాయ యాంత్రీకరణ పథకాల్లో రైతులకు యంత్ర పరికరాలను సరఫరా చేశాక కూడా ప్రభుత్వం తానివ్వాల్సిన రాయితీ సొమ్మును విడుదల చేయకపోవడంతో సప్లయర్స్ గగ్గోలు పెడుతున్నారు. కొత్తగా యంత్రాల సరఫరాకు ముందుకు రావట్లేదు. దాంతో యాంత్రీకరణ స్కీంలు నిలిచిపోతున్నాయి. ఇదే సమయంలో తన వాటా నిధులిస్తున్న కేంద్రం పథకాల అమలుకు రాష్ట్ర సర్కారుపై ఒత్తిడి పెంచింది. ఈ తరుణంలో అటు పథకాలు ఆగకుండా ఇటు నిధుల విడుదల విషయంలో తనకు వెసులుబాటు కలిగేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త చిట్కా కనిపెట్టింది. ముందే సబ్సిడీ అమౌంట్ పే చేసేలా రైతులను ఒప్పించాలని అధికారులకు నిర్దేశించింది. ఈ నెలాఖరులోపు యాంత్రీకరణ పూర్తి చేయాలని ఆదేశించింది. అసలే సేద్యం అస్తవ్యస్తంగా తయారైన పరిస్థితుల్లో ప్రభుత్వం పెట్టుకోవాల్సిన సబ్సిడీ సొమ్మును చెల్లించేందుకు రైతులు ముందుకు రాకపోవడంతో యంత్రాంగం తలలు పట్టుకుంటోంది.

ఒకేసారి సగం కట్టాలి

ప్రతి రైతు భరోసా కేంద్రం (ఆర్‌బికె) పరిధిలో ఒక యంత్ర సేవా కేంద్రం (కమ్యూనిటీ హైరింగ్ సెంటర్/సిహెచ్‌సి) నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 10,750 ఆర్‌బికెలు టార్గెట్. దశలవారీగా వాటన్నింటికీ సిహెచ్‌సిలు ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కో సిహెచ్‌సికి నలుగురికి తగ్గకుండా రైతులతో గ్రూపులు ఏర్పాటు చేశారు. ఒక్కో సిహెచ్‌సికి రూ.15 లక్షల విలువైన యంత్రాల కొనుగోలుకు అనుమతిచ్చారు. కొన్ని యంత్రాలను గ్రూపు రైతులు తాము వినియోగించుకోవడంతో పాటు ఆర్‌బికె పరిధిలో మిగతా రైతులకు అద్దెకిచ్చి, వచ్చిన సొమ్ముతో బ్యాంక్ రుణం తిరిగి చెల్లించాలి. యూనిట్ విలువలో పది శాతం రైతులు, 50 శాతం బ్యాంక్ రుణం కాగా, ప్రభుత్వం 40 శాతం రాయితీ అన్నారు. కేంద్రానికి చెందిన ఆర్‌కెవివై, స్మామ్ వంటి పథకాలకు వచ్చే నిధులకు, రాష్ట్రం కొంత కలిపి సబ్సిడీ ఇస్తోంది. యూనిట్ కాస్ట్ రూ.15 లక్షలలో రైతులు సొంతంగా పది శాతం... అంటే రూ.లక్షా యాభై వేలు చెల్లించాలి. ప్రభుత్వ సబ్సిడీ రూ.ఆరున్నర లక్షలు (40 శాతం). ప్రభుత్వ షరతు ప్రకారం ఆ మొత్తాన్నీ రైతులే చెల్లించాలి. దాన్ని ప్రభుత్వం ఎప్పుడు రీయింబర్స్ చేస్తుందో తెలీదు. రైతులు అప్పు చేసి కడితే సర్కారు వడ్డీ ఇవ్వదు. వడ్డీ భారాన్ని రైతులే మోయాలి. ఇక ప్రభుత్వం రూ.ఏడున్నర లక్షలను బ్యాంకుల నుంచి రుణం ఇప్పిస్తామంటోంది. ఆ రుణాన్ని వడ్డీతో సహా బ్యాంకులకు రైతులే చెల్లించాలి. ఏతావాతా యంత్ర సేవా కేంద్రాల వలన రైతులకు నష్టం తప్ప లాభం లేదు.

కంపెనీల ఒత్తిడితోనే...

యంత్రాలను సరఫరా చేసిన కంపెనీలకు ప్రభుత్వం సబ్సిడీ సొమ్ము సకాలంలో చెల్లించట్లేదు. పనిముట్లు సరఫరా చేసి, డబ్బుల కోసం కోర్టులకెక్కాల్సి వస్తోందని కంపెనీలు చెబుతున్నాయి. తమకు ముందు మొత్తం డబ్బులిస్తేనే యంత్రాలు సరఫరా చేస్తామంటున్నాయి. నిరుడు మే నాటికి కోట్లాది రూపాయల బకాయిలు ఇంకా అందలేదని వాపోతున్నాయి. మరో వైపు కేంద్ర నిధులు ఈ నెలాఖరుకు వెనక్కి వెళ్లేలా ఉన్నాయి. అందుకే మొత్తం డబ్బు ముందే చెల్లించి యంత్రాలు కొనుగోలు చేయాలని రైతులపై ఒత్తిడి పెంచింది సర్కారు. ఈ మొత్తం వ్యవహారంలో కంపెనీలకు బిజినెస్ వస్తుంది. కంపెనీల నుంచి ప్రభుత్వానికి చెందిన కొందరు పెద్దలు, ఉన్నతాధికారులకు కమీషన్లు, కిట్ బాగ్స్ అందుతాయి. యాంత్రీకరణ పథకం అమలైనట్లు ప్రచారం సాగుతుంది. ఎటొచ్చీ నష్టపోయేది రైతులే.

యుపిలో రెచ్చిపోయిన గో గూండాలు

- పశువులు తరలిస్తున్నాడంటూ ట్రక్ డ్రైవర్‌పై కాల్పులు
- పరిస్థితి విషమం

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో బిజెపి పాలనలో గో గూండాలు మరోసారి రెచ్చిపోయారు. పశువులను అక్రమంగా తరలిస్తున్నాడన్న నెపంతో ఒక ట్రక్కు డ్రైవర్‌పై కాల్పులు జరిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ ప్రస్తుతం చావుబతుకుల మధ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం..

లక్నోలోని మోహన్ నగర్‌లో బుధవారం ఉదయం ఒక కల్వర్ట్ వద్ద గో గూండాలు ఈ కాల్పులకు తెగబడ్డారు. కాల్పుల్లో గాయపడ్డ డ్రైవర్‌ను ప్రేమ్ సింగ్ యాదవ్‌గా గుర్తించారు. యాదవ్ తన యజమాని సంజీవ్ సింగ్‌తో కలిసి గోరఖ్‌పూర్ నుంచి లక్నోకు డిసిఎం ట్రక్కులో పశువులను రవాణా చేస్తున్నాడంటూ దారి మధ్యలో కాషాయ గూండాలు వాహనాన్ని అడ్డుకున్నారు. ఆయనపై ఒక్కసారిగా కాల్పులు జరిపారు. ఆ తరువాత అక్కడ నుంచి పారిపోయారు. తీవ్రంగా గాయపడిన ప్రేమ్ సింగ్‌ను స్థానిక ప్రజానీకం కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్శిటీకి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. చిన్నప్ప తెలిపారు. ఉత్తరప్రదేశ్‌తో సహా బిజెపి పాలిత రాష్ట్రాల్లో గోగూండాలు రెచ్చిపోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల హర్యానాలో ఇద్దరు అమాయక యువకుల్ని గోగూండాలు సజీవ దహనం చేసిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వీరిని రాజస్థాన్ నుంచి అపహరించి తీసుకుని వచ్చి మరీ హర్యానాలో సజీవ దహనం చేశారు.



సదస్సులో ప్రసంగిస్తున్న పికె శ్రీమతి

మహిళా దినోత్సవం..

ఓ పోరాట స్ఫూర్తి

సమానత్వ పోరాటంలోకి యువత రావాలి
మనువాదంతో మహిళకు సంకెళ్లు
ఐద్వా జాతీయ అధ్యక్షులు పికె శ్రీమతి

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

మహిళా దినోత్సవం అంటే ఉత్సవం కాదు... అది ఒక పోరాట స్ఫూర్తి అని కేరళ ఆరోగ్య శాఖ మాజీ మంత్రి, ఐద్వా జాతీయ అధ్యక్షులు పికె శ్రీమతి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురంలోని టిటిడి కల్యాణ మండపంలో ఐద్వా, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఆశా, ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు, సిఐటియు, ఎండిఎం ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సదస్సు నిర్వహించారు. 'సమానతను సాధించుకుందాం - ఉద్యమాలను బలపరుచుకుందాం' అనే అంశం జరిగిన ఈ సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతర్జాతీయంగా మహిళల పోరాట ఫలితంగా హక్కులు సాధించుకున్నారని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు కల్పించబడుతున్నట్టు చెబుతున్నా సోషలిస్టు ప్రభుత్వాలున్న చోట తప్ప, తక్కిన ఎక్కడా అమలు జరగలేదన్నారు. ఆఫ్ఘనిస్తాన్ వంటి ఫాసిస్టు ప్రభుత్వాలున్న చోట మహిళలపై మరింత వివక్ష, అణచివేత కొనసాగుతోందని తెలిపారు. ఇదే భావజాలంగల ప్రభుత్వం మనదేశంలో బిజెపి రూపంలో అధికారంలో ఉందన్నారు. దేశంలో మనుసంస్కృతిని అమలు చేయాలని చూస్తోందని తెలిపారు. మనుధర్మంలో మహిళలకు ఎటువంటి హక్కులూ ఉండవన్నారు. ఇప్పటికే దేశంలో మైనార్టీలు, దళితులపై దాడులు పెరుగుతున్నాయని గుర్తు చేశారు. ఇందులో ఆ తరగతుల మహిళలు మరింత ఎక్కువగా బాధించబడుతున్నారని తెలిపారు. మెజార్టీగా ఉన్న హిందూ మహిళలకు కూడా రాబోయే రోజుల్లో ఇదే పరిస్థితి రానుందని హెచ్చరించారు. మతతత్వ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబడాల్సిన అవసరముందన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో మహిళలపై హింస రోజురోజుకు పెరుగుతూనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేరళలోని లెఫ్ట్ ప్రభుత్వం ఒక్కటే దేశంలో మహిళా రక్షణకు పాటుపడుతోందని తెలిపారు. పోక్సో కేసుల విచారణ మూడు నుంచి నాలుగు వారాల్లో పూర్తి చేసి నిందితులకు శిక్షపడే విధంగా ఆ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. తక్కిన రాష్ట్రాల్లో అటువంటి చర్యలు కనిపించడం లేదని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో హత్రాస్ విషయంలో ముగ్గురు నిందితులను నిర్దోషులుగా వదిలేసి ఒక్కరికి మాత్రమే శిక్షపడిందని గుర్తు చేశారు. మహిళా రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు జరపాలని ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాల్సిన అవసరముందన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారత దేశ రాజకీయాల్లో మహిళల పాత్ర ఇప్పటికీ పది శాతానికి మించిలేదని తెలిపారు. మహిళలు నిర్ణయాత్మక శక్తిగా ఎదగాల్సిన అవసరముందని తెలిపారు. సమాన హక్కుల సాధనకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో మహిళలతోపాటు వారి పిల్లలుగా ఉన్న యువత కూడా రావాలని కోరారు. ప్రముఖ మానసిక వైద్యులు ఎండ్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఆడపిల్ల పుడుతోందంటూ పురిట్లోనే చంపేసే సంస్కృతి ఇటీవల పెరుగుతోందన్నారు. దీన్ని మహిళలే అరికట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి భానుజ మాట్లాడుతూ మహిళల రక్షణకు అనేక మిగతా 2లో

ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారందరూ

పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటేయాలి

- కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు



పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటేయాలని విజ్ఞప్తి చేస్తున్న కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను వ్యతిరేకించే వారందరూ శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. పిడిఎఫ్ తరుపు ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ నియోజకవర్గ అభ్యర్థి రమాప్రభ, తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, పశ్చిమ రాయలసీమ అభ్యర్థి పి.నాగరాజు, తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థి బాబురెడ్డి, పశ్చిమ రాయలసీమ టీచర్ నియోజకవర్గ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మద్దతుగా 250 కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయుల శ్రామికవాణి చట్టసభలో వినిపిస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను బలపరుస్తున్నామని చెప్పారు. గతంలో ఎన్నడూలేని విధంగా పెద్దల సభకు లిక్కర్ మాఫియాను దింపిన వైసిపి వారి గెలుపు కోసం అనేక అక్రమాలు, ప్రలోభాలకు దిగుతోందని తెలిపారు. బోగస్ ఓట్లను చేర్పించారని పేర్కొన్నారు. దీనిపై న్యాయపరమైన పోరాటమూ చేస్తామని వివరించారు. ఇప్పటి వరకూ పిడిఎఫ్ తరుపున గెలిచిన వారందరూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల తరుపున ప్రయోజనకరమైన పద్ధతిలో పనిచేస్తున్నారని వివరించారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రమాదకరమైన ఉద్యోగ, కార్మిక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. వీటిని ప్రశ్నించడానికి పిడిఎఫ్ ప్రతినిధులను గెలిపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పిడిఎఫ్ ప్రతినిధులు సభకు ఎన్నికకాకుండా అడ్డుకోవాలనే కుట్రలో భాగంగానే చట్టసభలో తమను ప్రశ్నించకూడదనే అహంకారపూరిత వైఖరితోనే వైసిపి అభ్యర్థులను పోటీలో పెట్టిందని తెలిపారు. అలాగే ఉత్తరాంధ్రకు కనీస న్యాయం చేయని, స్టీలు ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టిన బిజెపి అభ్యర్థిని కూడా ఓడించడం ద్వారా ఈ ప్రభుత్వాల తీరుపై కార్మిక, ఉద్యోగ వ్యతిరేకత ఏ స్థాయిలో ఉందో చూపాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైసిపి అభ్యర్థులకు మద్దతుగా అధికార దుర్వినియోగానికి మిగతా 2లో

సచివాలయాల్లో 13,995 ఖాళీలు

- అత్యధికంగా పశుసంవర్ధక శాఖలోనే

• లోపలి పేజీలో.. •

మహారాష్ట్రలో కిడ్నాప్.. ఎన్‌టిఆర్ జిల్లాలో ఆచూకీ

• లోపలి పేజీలో.. •

ఆర్మీ ఫైరింగ్ రేంజ్ నుంచి దూసుకొచ్చిన మోర్టార్ షెల్స్

- బీహార్‌లో ముగ్గురి మృతి
- మరో ముగ్గురి పరిస్థితి విషమం

స్మార్ట్ మీటర్ల నిర్ణయం ఉపసంహరించుకోవాలి

అఖిలపక్ష సమావేశం జరపాలి : సిపిఎం

ప్రజాశక్తి -అమరావతి బ్యూరో

వ్యవసాయ పంప్‌సెట్లకు మీటర్లు బిగించడంవల్ల ప్రయోజనం ఏమీలేదని శ్రీకాకుళం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అధ్యయనం చేసిన ప్రయాస్ ఎనర్జీ గ్రూప్ నివేదిక తేల్చిచెప్పిన నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం స్మార్ట్‌మీటర్ల ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు బుధవారం ప్రకటన విడుదల చేశారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం జరపాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ ఆదా అవ్వకపోగా ప్రజాధనం వృథా అవుతోందని ప్రయాస్ రిపోర్టు పేర్కొందని తెలిపారు. అనేక మంది విద్యుత్ నిపుణులు ఇంతకుముందే ఈ విషయం స్పష్టం చేశారని, అయినా ప్రయాస్ వారు తీసుకున్న ప్రాతిపదికలు సరికావని ప్రభుత్వం బుకాయించడం దారుణమని వివరించారు. ప్రయాస్ గ్రూప్ పూర్తి రిపోర్ట్‌ను ప్రభుత్వం ఇప్పటికైనా వెల్లడించాలని, అలా చేయకుండా ప్రాతిపదిక తప్పు అనడం 'ఆడలేక మద్దెల ఓడ'న్న చందంగా వుందని విమర్శించారు. రూ.6,500 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో వ్యవసాయ పంప్‌సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఇప్పటికైనా ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రజాధనాన్ని స్మార్ట్‌మీటర్ తయారీదార్లకు, సాఫ్ట్‌వేర్ సర్వీసులు అందించే కార్పొరేట్లకు కట్టబెట్టడం తగదని తెలిపారు.

ప్రపంచ బ్యాంకు ఆదేశాలతో వినాశకర విద్యుత్ సంస్కరణలను ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలుచేసి ప్రజాగ్రహానికి గురైందని, బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అవే విధానాలను అమలు చేస్తున్న ప్రస్తుత ప్రభుత్వం చరిత్రను గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. రాష్ట్రంలో వ్యవసాయ పంప్‌సెట్లకేగాక అన్ని కనెక్షన్లకూ 2025 నాటికి స్మార్ట్ మీటర్లు అమర్చుతామన్న నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ కవితకు ఇడి నోటీసులు

నేడు విచారణకు హాజరు కావాలని ఆదేశం



ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ఢిల్లీ మద్యం కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) బుధవారం నోటీసులు జారీ చేసింది. గురువారం ఢిల్లీలో విచారణకు హాజరు కావాలని ఈ నోటీసులో పేర్కొంది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన హైదరాబాద్ వ్యాపారి రామచంద్ర పిళ్లైతో కలిపి కవితను ప్రశ్నించనున్నట్లు సమాచారం. లిక్కర్ కుంభకోణం కేసులో నిందితుడైన రామచంద్ర పిళ్లై... కవితకు బినామీ అని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానానికి ఇడి తెలిపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కవితను విచారణకు పిలిచారంటే అరెస్టు చేయడానికేనని ప్రచారం జరుగుతోంది. ఇదే కేసులో గతేడాది డిసెంబర్ 11న కవితను హైదరాబాద్‌లోని ఆమె ఇంటి వద్దే సిబిఐ అధికారులు విచారించారు. దాదాపు ఏడున్నర గంటలపాటు వివిధ అంశాలపై ప్రశ్నించారు.

లొంగతీసుకోలేమని బిజెపి తెలుసుకోవాలి : కవిత

ఇడి నోటీసులపై కవిత స్పందించారు. చట్టాన్ని గౌరవించే పౌరురాలిగా దర్యాప్తునకు పూర్తి స్థాయిలో సహకరిస్తానని చెప్పారు. కెసిఆర్, బిఆర్ఎస్‌ను లొంగదీసుకోవడం కుదరదని బిజెపి తెలుసుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో ఈ నెల పదిన ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరగనుందని, దీనికి ఒకరోజు ముందుగానే విచారణకు రావాలని ఇడి నోటీసులు వచ్చాయని కవిత అన్నారు. తెలంగాణ తలవంచదనే క్యాప్షన్‌తో బుధవారం ఆమె ట్వీట్ చేశారు. 'మహిళా బిల్లు కోసం నిరాహార దీక్ష తలపెట్టాం. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలన్నది మా ప్రధాన డిమాండ్. ప్రజల హక్కుల కోసం ధైర్యంగా పోరాడుతాం. భాజపా వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం. కేంద్రంలోని ప్రజావ్యతిరేక ప్రభుత్వానికి తెలంగాణ ఎప్పటికీ తలవంచదు' అని కవిత తన ట్వీట్‌లో పేర్కొన్నారు.


బండరాయి పడి వెలుగొండ ప్రాజెక్టు కార్మికుడు దుర్మరణం

ప్రజాశక్తి- పెద్దదోర్నాల (ప్రకాశం జిల్లా)

బండరాయి పడి వెలిగొండ ప్రాజెక్టు కార్మికుడు దుర్మణం చెందారు. ప్రకాశం జిల్లా దోర్నాలలోని ప్రాజెక్టు వద్ద జరిగిన ఈ సంఘటన ఒక రోజు ఆలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం... నిర్మాణంలో ఉన్న వెలుగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్‌లో బీహార్ రాష్ట్రం రాయిపూర్ జిల్లా మోట్లేజ్ గ్రామానికి చెందిన అబీద్ హుస్సేన్ (22) కార్మికుడిగా పని చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం సొరంగం వద్ద తవ్వుతుండగా పైనుంచి బండరాయి పడడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. మార్కాపురంలోని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో హుస్సేన్ చనిపోయారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, వెలుగొండ ప్రాజెక్టు పనులు చేసేందుకు బీహార్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలకు చెందిన 300 మంది కార్మికులు వచ్చారు. గతంలో కూడా ఇలాగే పలువురు కార్మికులు మృతి చెందినా బయటకు పొక్కనీయకుండా కాంట్రాక్టర్ జాగ్రత్తలు తీసుకున్నట్లు సమాచారం.

పార్లమెంటరీ స్థాయీ సంఘాల్లో వ్యక్తిగత సిబ్బందికి చోటు

- ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ నిర్వాకం
- ప్రతిపక్షాల ఆగ్రహం



న్యూఢిల్లీ : బెంగాల్ గవర్నర్‌గా వివాదాస్పదుడైన జగదీప్ ధన్‌కర్ ఉపరాష్ట్రపతి అయ్యాక రోజుకో వివాదాన్ని సృష్టిస్తున్నారు. రాజ్యసభ చైర్మన్ కూడా అయిన ధన్‌కర్ రాజ్యాంగ నియమనిబంధనలు, పార్లమెంటరీ సాంప్రదాయాలను అన్నిటినీ తుంగలో తొక్కి తన వ్యక్తిగత సిబ్బంది నుంచి ఎనిమిది మందిని వివిధ పార్లమెంటరీ స్థాయీ సంఘాలకు సభ్యులుగా నియమించారు. తద్వారా అసాధారణమైన రీతిలో ఒక చెడు సాంప్రదాయానికి ఆయన తెర తీశారు. ఉపరాష్ట్రపతి చర్యపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. రాజ్యసభ సభ్యులకు బదులు, తన వ్యక్తిగత కార్యదర్శులను (పిఎస్‌లను), రాజ్యసభ సెక్రటేరియట్‌కు అధికారులను 20 స్టాండింగ్ కమిటీల్లో సభ్యులుగా నియమిస్తూ మంగళవారం రాజ్యసభ సచివాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఇవి తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొంది. కమిటీలో కొత్తగా చోటు చేసుకున్న అధికారుల్లో రాజ్యసభ చైర్మన్ కార్యాలయంలో ఆఫీసర్ ఆఫ్ స్పెషల్ డ్యూటీ (ఒఎస్‌డి)గా విధులు నిర్వర్తిస్తున్న అఖిల్ చౌదరి, పర్సనల్ సెక్రటరీ అదిత్ చౌదరి, ప్రైవేట్ సెక్రటరీ సుజిత్ కుమార్, అదనపు ప్రైవేట్ కార్యదర్శి సంజయ్ వర్మ తదితరులు వున్నారు. ఇదొక అసాధారణమైన చర్య అని పేరు తెలపడానికి ఇష్ట పడని రాజ్యసభ సెక్రటేరియట్ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. ఇది పార్లమెంటరీ సాంప్రదాయాలను నిలువునా మంట గలపడమేనని ప్రతిపక్షాలు విమర్శించాయి. ధనకర్ రాజ్యసభ ఎక్స్ అఫీషియో సభ్యుడే తప్ప మామూలు సభ్యుడు కాదని కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారి పేర్కొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీకి అధ్యక్షులుగా ఉన్న కాంగ్రెస్ నాయకులు జైరాం రమేష్ వ్యాఖ్యానిస్తూ 'ఇటువంటి విడ్డూరం ఇదివరకెన్నడూ చూడలేదు' అని అన్నారు. కమిటీ అధ్యక్షుడిగా ఇలాంటి ఏకపక్ష చర్యను సహించను. ఇవి రాజ్యసభ స్టాండింగ్ కమిటీలు, చైర్మన్‌ల స్టాండింగ్ కమిటీలు కాదు' అని విమర్శించారు.. దీనిపై రిటైర్ట్ సెక్రటరీ జనరల్ ఒకరు మాట్లాడుతూ 'ప్రతీ కమిటీకి జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారి సేవలందిస్తారు. ఇప్పటికే సజావుగా పనిచేసే అధికారులు ఉన్నప్పుడు అదనపు సిబ్బందిని తీసుకురావాల్సిన అవసరం ఏమిటో బోధపడడం లేదని అన్నారు. 2014లో 67 శాతంగా ఉన్న బిల్లల పరిశీలన ప్రస్తుతం 14 శాతానికి పడిపోయిందని ప్రతిపక్ష నాయకులు పేర్కొన్నారు.

ఆనందపురం ఎంఇఒ సస్పెన్షన్

ప్రజాశక్తి- విశాఖపట్నం



ఎస్ఎస్.పద్మావతి (ఫైల్)

ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిబంధనలు ఉల్లంఘించిన విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండల విద్యా శాఖాధికారి (ఎంఇఒ) ఎస్ఎస్.పద్మావతిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు ఎ.మల్లికార్జున బుధవారం సస్పెండ్ చేశారు. ప్రజాసంఘాల ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఈ చర్య తీసుకున్నారు. పాఠశాలల్లోని సమస్యలపై సమావేశమని చెప్పి మండలంలోని ఉపాధ్యాయులను ఆనందపురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు ఎంఇఒ గత నెల ఫిబ్రవరి 28న రప్పించారు. వాస్తవానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థికి మద్దతుగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరై వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. దీనిపై ప్రజాసంఘాల నాయకుల ఫిర్యాదు మేరకు భీమునిపట్నం ఆర్‌డిఒతో కలెక్టర్ విచారణ చేయించారు. ఎన్నికలు నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణ కావడంతో ఎంఇఒను సస్పెండ్ చేశారు.

గవర్నరుతో జస్టిస్ మన్మథరావు భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గవర్నరు ఎస్ నజీర్‌తో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె మన్మథరావు రాజ్‌భవన్‌లో బుధవారం భేటీ అయ్యారు. మర్యాద పూర్వక భేటీ మాత్రమేనని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి.

మహిళలకు పెద్దపీట

- ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఎపి ప్రెస్ అకాడమీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో బుధవారం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయంగా, సామాజికంగా మహిళలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తుందన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న జర్నలిజంలో మహిళలు రాణించడం చాలా గొప్ప అంశమని పేర్కొన్నారు. సమాచారశాఖ కమిషనరు టి విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ కార్యదర్శి బాలగంగాధర తిలక్, నాగార్జున యూనివర్శిటీ జర్నలిజం విభాగపు అధిపతి ప్రొఫెసర్ అనిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా జర్నలిస్టులు రెహానా, హసీనా తదితరులను ప్రెస్ అకాడమీ సత్కరించింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి- పెద్దవడుగూరు (అనంతపురం)


మార్కండేయ (ఫైల్)

అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. క్రిష్టిపాడు గ్రామానికి చెందిన మార్కండేయ (50) తనకున్న ఎకరం పొలంతో పాటు మరో మూడు ఎకరాలను కౌలుకు తీసుకుని తమలపాకు పంట సాగుచేశారు. సాగు నిమిత్తం దాదాపు రూ.3.70లక్షలు అప్పులు చేశారు. పంట దక్కకపోవడంతో అప్పులు తీరే దారిలేక శనివారం గ్రామంలోని ఓ పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. చికిత్స నిమిత్తం ఆయన్ను అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

2వ ఉత్తమ గనిగా జిఎంఎంకు అవార్డు

ప్రజాశక్తి-విశాఖపట్నం

హైదరాబాద్ పరిధిలోని 22 గనులలో (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్) ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ద్వారా మీడియం లార్జ్ మెకనైజ్డ్ మైన్స్ కేటగిరీ కింద విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని గర్భాం మాంగనీస్ మైన్స్ (జిఎంఎం)కు 2వ ఉత్తమ గనిగా అవార్డు లభించింది. ఈ మేరకు స్టీల్‌ప్లాంట్ అధికారులు బుధవారం ఒక ప్రకటన విడుదలచేశారు. ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఏటా వివిధ ప్రధాన ఖనిజ గనులను తనిఖీ చేసి, ముఖ్యమైన అంశాల ఆధారంగా బహుమతులను అందజేస్తుందని పేర్కొన్నారు. గర్భాం మాంగనీస్ మైన్ వివిధ కేటగిరీ పోటీలలో నాలుగు బహుమతులను గెలుచుకుందని తెలిపారు. వేస్ట్ డంప్ మేనేజ్‌మెంట్‌లో 1వ బహుమతి, స్థిరమైన అభివృద్ధి, ఖనిజాల శుద్ధీకరణ, క్రమబద్ధమైన, శాస్త్రీయ అభివృద్ధి విభాగాలలో 2వ బహుమతి గెలుచుకుందని వివరించారు. ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, ప్రభుత్వం ఆధ్వర్యాన ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించిన 28వ మైన్స్ ఎన్విరాన్‌మెంటల్ అండ్ మినరల్ కన్జర్వేషన్ 2022-23లో బహుమతులను అందించారని పేర్కొన్నారు.

చీఫ్ కంట్రోలర్ ఆఫ్ మైన్స్ (ఇన్‌చార్జి) పిఎన్ శర్మ ద్వారా మీడియం లార్జ్ మెకనైజ్డ్ మైన్ విభాగంలో 2వ బహుమతిని జిఎంఎం యూనిట్ హెడ్‌వి విజయ్ వివేకానంద, విశాఖ స్టీల్‌ప్లాంట్ డిజిఎం పి రామకృష్ణ, మైన్స్ ఫోర్‌మెన్ పి వెంకటేష్ అందుకున్నారని తెలిపారు. అలాగే మైన్స్ ఎన్విరాన్‌మెంటల్ అండ్ మినరల్ కన్జర్వేషన్ 2022-23 కార్యక్రమంలో "లార్జ్ మెకనైజ్డ్ మైన్స్ విభాగంలో" 22 గనులతో పోటీపడిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు చెందిన జగ్గయ్యపేట లైమ్ స్టోన్ మైన్స్ (జెఎల్ఎం) సస్టైనబుల్ డెవలప్‌మెంట్‌లో 2వ బహుమతి, మినరల్ బెనిఫిసియేషన్ కేటగిరీలలో 3వ బహుమతిని గెలుచుకుందని వివరించారు. ఈ అవార్డులను ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ రీజనల్ కంట్రోలర్ ఆఫ్ మైన్స్ శైలేంద్రకుమార్ ద్వారా జగ్గయ్యపేట లైమ్‌స్టోన్ మైన్స్, స్టీల్‌ప్లాంట్ డిజిఎం బియువిఎన్ రాజు, సీనియర్ మేనేజర్ కిరణ్ కుమార్ సింగ్, బహుమతులు అందుకున్నారని పేర్కొన్నారు.

సమానత్వం సాధిద్దాం

- ఐద్వా, ఇతర సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి-విజయవాడ



ప్రదర్శనకు హాజరైన మహిళలు, మహిళాసంఘాల నాయకులు

సమానత్వాన్ని సాధించుదాం..ఐక్య పోరాటాలను బలపరుచుకుందాం...అంటూ మహిళలు నినదించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా, సిఐటియు, శ్రామిక మహిళ, యుటిఎఫ్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రి సెంటర్ నుంచి లెనిన్ సెంటర్ వరకూ ర్యాలీ జరిగింది. అనంతరం కొవ్వొత్తులతో లెనిన్ సెంటర్‌లో ప్రదర్శన నిర్వహించారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కె ధనలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ మాట్లాడుతూ.. బిజెపి విధానాలతో మహిళల హక్కులు, సమానత్వం ప్రమాదంలో పడ్డాయని, వాటి సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. దేశంలో, రాష్ట్రంలో నిత్యం మహిళలు, బాలికలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని, వాటిని నియంత్రించడంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయని విమర్శించారు. కార్మిక చట్టాల్లో చేసిన మార్పుల కారణంగా కార్మికుల హక్కులు ప్రమాదంలో పడడమే గాక, పనులు కోల్పోతున్నారని, ఒకవేళ పని ఉన్నా వేతనాలు గణనీయంగా పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రంగంలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పెరిగిపోతున్నారని, ఫలితంగా పని భద్రత లేకుండా పోయిందని అన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని కోరిన ఉద్యోగులను, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరిన అంగన్‌వాడీ, ఆశా, తదితర రంగాల వారిని అరెస్టులు చేయిస్తూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందని తెలిపారు. ఇటువంటి తరుణంలో ఐక్యంగా ఉద్యమించి హక్కులు సాధించుకోవాలని కోరారు.



నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యార్థులందరికీ హాల్ టికెట్లు ఇవ్వాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి- హిందూపురం

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న అన్ని కళాశాలల్లో ఈ నెల తొమ్మిది నుంచి డిగ్రీ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని, ఫీజులతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ హాల్ టికెట్లు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.

ఈ మేరకు శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం ప్రభుత్వ కళాశాల వసతి గృహం వద్ద నిరసన తెలిపింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ.. ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని జిల్లా వ్యాప్తంగా ప్రయివేటు కళాశాల నిర్వహకులు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందించకపోవడం వల్లే విద్యార్థులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఫీజులతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ హాల్‌టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, హర్షకుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

నా తొలి గురువు తల్లే

- అధికారంలోకి వస్తే చెత్త పన్ను తొలగిస్తాం
- టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



తన జీవితంలో తొలి గురువు తన తల్లే అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఆమె కష్టం, పెంపకమే తనను ఈ స్థాయికి తెచ్చిందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం సిబిఎన్ కనెక్ట్ కార్యక్రమం ద్వారా వర్చువల్ విధానంలో వివిధ తరగతుల మహిళలతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. తేజస్వి అడిగిన ప్రశ్నకు సమాధానంగా తన తల్లి గురించి చంద్రబాబు తెలిపారు. తన తల్లి చదువుకోలేదని, కానీ తనను క్రమశిక్షణతో, ఒక స్ఫూర్తితో పెంచారని ఆయన వివరించారు. కట్టెల పొయ్యితో వంట చేసి చాలా ఇబ్బందులు పడ్డారని, పొగతో వంట చేయడం వల్ల మహిళల ఆరోగ్యం దెబ్బతినేదని పేర్కొన్నారు. తన తల్లిలా మహిళలు కష్టపడకూడదనే ఆలోచనతో 'దీపం పథకం' తీసుకొచ్చానని వివరించారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి రోజే చెత్తపన్ను తొలగిస్తామని, దీనిపైనే తొలి ఉత్తర్వులిస్తామని సౌభాగ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దేశంలో చెత్తకు పన్ను వేసిన చెత్త సిఎంను ఎక్కడా చూడలేదని వ్యాఖ్యానించారు. నేటి మహిళలు పారిశ్రామికవేత్తలుగా కూడా రాణిస్తున్నారని వెంకట నర్సకుమారి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చంద్రబాబు చెప్పారు. డ్వాక్రా ఉత్పత్తులను అమ్మడం ద్వారా సాధారణ మహిళలు వ్యాపారం చేయడం మొదలుపెట్టారని తెలిపారు. 1986లోనే మహిళలకు ఆస్తి హక్కును టిడిపి కల్పించిందని, తిరుపతిలో మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టిడిపి తెచ్చిన 33 శాతం రిజర్వేషన్ వల్ల విద్యలో ఆడపిల్లలు మంచి అవకాశాలు పొందారని, మగవారి కంటే ఎక్కువ సంపాదిస్తున్నారని వివరించారు. ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకరుగా చేశామని, మహిళల ఆత్మగౌరవం కోసం ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు నిర్మించామని చెప్పారు. ఏజెన్సీలో టూ వీలర్ అంబులెన్స్‌లు తీసుకొచ్చామన్నారు. ప్రభుత్వ నిర్ణయాల ద్వారా నిత్యావసర ధరలను తగ్గించవచ్చని విజయకుమారి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రాజకీయ కారణాలతో సంక్షేమ పథకాలు తొలగిస్తున్నారని రిటైర్డు టీచర్ నర్రా క్రాంతి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజకీయ అర్హతలు కాకుండా నిజమైన అర్హతలు చూసి పథకాలు ఇస్తామని, మహిళలకు తొలగించిన పథకాలు తిరిగి పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికీ ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పేరుతో సురక్షిత తాగు నీరు ఇస్తామని మానస అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. గతంలో తీసుకొచ్చిన ఈ పథకాన్ని నాశనం చేశారని విమర్శించారు.

పోలవరం డయాఫ్రం వాల్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గోదావరికి వచ్చిన వరదల్లో దెబ్బతిన్న పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ పనులను అధికారులు ఎట్టకేలకు ప్రారంభించారు. 2019లో వరదలకు దెబ్బతిన్న తర్వాత పనులు నిలిచిపోయిన విషయం తెలిసిందే. డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానల్ కమిటీ పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో రెండు రోజులు పర్యటించిన అనంతరం ఈ నెల 5న అక్కడే నిపుణులతో సమావేశమై వరదలకు గోతులు పడ్డ ప్రాంతాల్లో నింపి వైబ్రో కంప్రెస్సర్ ద్వారా ఇసుకను నింపి డయాఫ్రం వాల్ పనులను చేపట్టాలని డిడిఆర్‌పి ఇచ్చిన డిజైన్స్ మేరకు బుధవారం గ్యాప్‌ల వద్ద ఏర్పడ్డ అగాధాలను పూడ్చే పనులను కాంట్రాక్టు సంస్థ మేఘా ప్రారంభించింది. పోలవరం ప్రాజెక్టులోని గ్యాప్-1, 2లోని అగాధాలను పూడ్చే ప్రక్రియను మొదలుపెట్టారు. జలవనరులశాఖ ఎస్ఇ నరసింహమూర్తి, ఇఇ మల్లికార్జునరావు, పాండురంగయ్య, మేఘా సిజిఎం ఎం ముద్దుకృష్ణ, జనరల్ మేనేజర్ గంగాధర్, అసోసియేట్ జనరల్ మేనేజర్ మురళి పమ్మిల పర్యవేక్షణలో పనులు ప్రారంభమయ్యాయి. ఈ రెండు ప్రాంతాల్లో ఏర్పడిన అగాధాలను పూడ్చటంలో భాగంగా ఇసుకను అక్కడ డోజర్ల ద్వారా నింపుతున్నారు. తర్వాత వైబ్రో క్యాంపక్షన్ విధానం ద్వారా ఆ ప్రాంతాన్ని గట్టి పరుస్తారు. ఇది పూర్తయిన తరువాత నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ డయాఫ్రం వాల్ పటిష్టతపై ఇచ్చిన నివేదిక ఆధారంగా డిడిఆర్‌పి ఆమోదంతో పనులను పూర్తి చేస్తారు.



డయాఫ్రం వాల్ పనులు పూర్తికాగానే కీలకమైన ఎర్త్‌కంరాక్ ఫిల్ డ్యామ్ పనులు చేపడతారు.

నేడు ఎపి జెఎసి అమరావతి అత్యవసర కార్యవర్గ సమావేశం

- ఉద్యోగ సంఘాలకు అందని మినిట్స్ కాపీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపి జెఎసి అమరావతి అత్యవసర కార్యవర్గ సమావేశం గురువారం విజయవాడ లెనిన్ సెంటర్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించనున్నట్లు ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పాలిశెట్టి దామోదరరావు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యులు, భాగస్వామ్య సంఘాల రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, 26 జిల్లాల ఛైర్మన్లు, ప్రధాన కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. సచివాలయంలో మంగళవారం మంత్రివర్గ ఉప సంఘం, సిఎస్, ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చల అనంతరం ఈ నెలాఖరులోగా రూ.3,007 కోట్లకు సంబంధించిన బిల్లులు క్లియర్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. చర్చలకు సంబంధించిన మినిట్స్ కాపీని తమకు బుధవారం సాయంత్రంలోగా అందజేస్తే పరిష్కార అంశాలను రాష్ట్ర కమిటీలో చర్చించి 9 నుంచి చేపట్టనున్న ఉద్యమ కార్యాచరణను కొనసాగించాలా? లేక వాయిదా వేయాలా? అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని ఎపి జెఎసి అమరావతి నాయకులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం ఉద్యోగ సంఘ నాయకులు సిఎస్ జవహర్‌రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. అయినప్పటికీ మినిట్స్ కాపీ బుధవారం రాత్రి 9:30 వరకు ఉద్యోగ సంఘాలకు అందలేదు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం రాష్ట్ర కార్యవర్గం సమావేశం కానుంది. ఇందులో తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఉద్యమ కార్యాచరణ వాయిదా వేయాలా? ముందుకు వెళ్లాలా? అనే అంశాలపై ఎపి జెఎసి అమరావతి నాయకులు కీలక నిర్ణయం తీసుకోనున్నారు.

కనిపించిన పులి!

ప్రజాశక్తి-కొత్తపల్లి (నంద్యాల) : పులి కూనల తల్లి కనిపించింది. బుధవారం సాయంత్రం నల్లమల్ల అటవీ ప్రాంతం నుంచి అచ్చిరెడ్డికుంట మీదుగా ప్రధాన రహదారిపైకి వచ్చింది. ములసమడుగు గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు పులిని చూశారు. ఈ సమాచారాన్ని వారు ఫారెస్టు అధికారులకు తెలిపారు. శ్రీశైలం అటవీ శాఖ ఫీల్డ్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆత్మకూర్ డిఎఫ్ఒ అలెన్ చాంగ్ టేరన్‌తో కలిసి పులి జాడ కోసం అన్వేషించారు. అచ్చిరెడ్డి కుంట పరిసరాల్లో పులి పాదముద్రలను గుర్తించారు. ఆచూకీ కోసం ఫారెస్ట్ అధికారుల బృందం నల్లమల్ల అడవిలో గాలిస్తోంది. పులి గ్రామంలోకి వస్తుందని పలు గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

మహారాష్ట్రలో కిడ్నాప్.. ఎన్‌టిఆర్ జిల్లాలో ఆచూకీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట (ఎన్‌టిఆర్ జిల్లా)

మహారాష్ట్రలో గత సంవత్సరం 17 మంది బాలురు కిడ్నాప్ అవ్వగా అందులో నలుగురిని ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో గుర్తించారు. కిడ్నాప్ ముఠాను మహారాష్ట్ర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న పగడాల శ్రావణి హైదరాబాదులోని ఇందిరా హాస్పిటల్, పద్మజ హాస్పిటల్‌కు ఏజెంట్‌గా వ్యవహరిస్తుంది. ఈ సమయంలో హైదరాబాద్‌కు చెందిన సంగీత అలియాస్ గీతాతో శ్రావణికి పరిచయం ఏర్పడింది. సంగీత ద్వారా మహారాష్ట్రలోని మరికొంతమందితో పరిచయం ఏర్పడింది. వారి ద్వారా పిల్లలను కిడ్నాప్ చేసే ముఠా పరిచయం అయింది. మొత్తం నలుగురు బాలురులను జగ్గయ్యపేట పట్టణం చెరువు బజారు చెందిన ఇరగదండ్ల శిల్ప, దేశ్‌పాలెంకు చెందిన నాగులు మీరాల ద్వారా విక్రయించారు. వారిలో రెండు సంవత్సరాల చరణ్ రూ.1.5 లక్షలకు జగ్గయ్యపేట పట్టణం అలంకారం బ్రాహ్మణ బజార్‌కు చెందిన చవట సత్యనారాయణ, జయలక్ష్మి దంపతులకు, ఏడు సంవత్సరాల వయసు గల సయ్యద్ సుభానిని వత్సవాయి మండలం దేచుపాలెం గ్రామానికి చెందిన సయ్యద్ నాగుల్ మీరా, మైబు దంపతులకు, ఏడు సంవత్సరాల వయసు గల షేక్ హరీష్‌ను రూ.3.5 లక్షలకు విసన్నపేటకు చెందిన షేక్ మహమ్మద్ హుస్సేన్ సైదాబీ దంపతులకు విక్రయించారు. ఈనెల ఐదు ఆరు సంవత్సరాల వయసు గల షేక్ హాయిల్‌ను రూ. మూడు లక్షలకు వత్సవాయి మండలం దేచుపాలేం గ్రామానికి చెందిన షేక్ నాగుల మీరా, షాహినాబిలకు విక్రయించారు. ఈ బాలుడిని ఈ నెల ఐదున జగ్గయ్యపేటలోని ఓ ఫంక్షన్‌లో మహారాష్ట్ర పోలీసులు చూసి ఆరా తీశారు. డొంక అంతా కదలడంతో శ్రావణిని అదుపులోకి తీసుకుని మహారాష్ట్రకు తరలించి విచారించారు. మిగతా ముగ్గురు బాలురతో పాటు శ్రావణి భర్త రంజిత్‌ను, శిల్పను అదుపులోకి తీసుకున్నారు. కిడ్నాప్ అయినా ముగ్గురు బాలురలను మహారాష్ట్రలోని చైల్డ్ వెల్ఫేర్‌కు అప్పజెప్పినట్లు పోలీసులు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

- కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్స్ అండ్ వర్కర్స్ జెఎసి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వివిధ శాఖల్లోని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్స్ అండ్ వర్కర్స్ జెఎసి డిమాండ్ చేసింది. ఈ మేరకు జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, సెక్రటరీ జనరల్ ఎం బాలకాశి, కో ఛైర్మన్ ఈ విజయకుమార్‌రాజు, వైస్ ఛైర్మన్ నూర్‌మహ్మద్ బుధవారం ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి రావత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఏళ్ల తరబడి కనీస వేతనాలకు ప్రభుత్వం ఉద్యోగులకు అమలు చేసే పిఎఫ్, ఇఎస్ఐ వంటి పథకాలకు నోచుకోవడం లేదని వివరించారు. కనీసం రిటైర్మెంటు ప్రయోజనాలు కూడా అందడం లేదని తెలిపారు. సర్వీస్‌లో ఉండి మృతి చెందితే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వివరించారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే నిబంధన కూడా అమలు కావడం లేదని అన్నారు. రాష్ట్రంలో చాలా శాఖల్లో ఈ నెల 31తో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ గడువు ముగుస్తోందని, తక్షణమే వీరందరినీ రెన్యువల్ చేయడంతోపాటు సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఐక్య పోరాటాలతోనే స్టీల్‌ప్లాంట్ రక్షణ

ప్రజాశక్తి-ఉక్కునగరం, విశాఖ



ఐక్య పోరాటాల ద్వారానే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోగలమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్పష్టంచేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 755వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేష్ విభాగ కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ, కార్మికులు చేస్తోన్న పోరాటం వల్లే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రయివేటీకరణపై ముందుకు వెళ్లలేకపోతుందన్నారు. ఈ పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తే విజయం తథ్యమని తెలిపారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు పోరాట కమిటీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ వ్యతిరేక పోరాటంలో ప్రతి అడుగులోను అండగా నిలబడిన మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

రేపటి నుంచి ఇసెట్ దరఖాస్తులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఇసెట్) దరఖాస్తుల ప్రక్రియ ఈ నెల 10 నుంచి ప్రారంభం కానుంది. బుధవారం నోటిఫికేషన్ విడుదలైంది. ఏప్రిల్ 10 వరకు అభ్యర్థులు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.500 అపరాధ రుసుంతో ఏప్రిల్ 11 నుంచి 15 వరకు, రూ.2వేలతో 19 వరకు, రూ.5వేలతో 24వ తేదీ వరకు అవకాశం ఉంది. హాల్ టికెట్లను అభ్యర్థులు ఏప్రిల్ 28 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మే 5న పరీక్ష జరగనుంది.

ఐసెట్‌కు 20 నుంచి..

ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఐసెట్)కు దరఖాస్తు ప్రక్రియ ఈ నెల 20 నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 17న విడుదల కానుంది. ఈ నెల 19 వరకు అభ్యర్థులు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.1000 రుసుంతో ఈ నెల 26 వరకు, రూ.2వేలతో మే 3 వరకు, రూ.3వేలతో 10 వరకు, రూ.5వేలతో 15వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. మే 24, 25 తేదీల్లో ఈ పరీక్ష జరగనుంది. మే 20 నుంచి అభ్యర్థులు హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తుల్లో తప్పులుంటే మే 16, 17 తేదీల్లో సరిచేసుకునే అవకాశం ఉంది.

డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ సాబ్జీ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన రూ.వేలకోట్ల బకాయిలపై మంత్రివర్గ ఉపసంఘం ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి రూ.3 వేలకోట్లు మాత్రమే మార్చిలోపు చెల్లించేందుకు అంగీకారం తెలిపిందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2018 జులై 1 నుంచి 2020 డిసెంబరు 31 వరకు చెల్లించాల్సిన డిఎ బకాయిలు రూ.2 వేలకోట్లు, 2019 జనవరి 1 నుంచి 2021 జూన్ 30 వరకు 30 నెలల బకాయిలు రూ.2 వేలకోట్లు, 2019 జనవరి 1 నుంచి 2021 జూన్ వరకు చెల్లించాల్సిన డిఎ బకాయిలు రూ.2 వేలకోట్లు, సరెండర్ లీవ్ బకాయిలు రూ.1000 కోట్లు మొత్తం రూ.5 వేలకోట్ల చెల్లింపు చేసేందుకు మళ్లీ గడువులు పెట్టి వాయిదా వేయడం ఉద్యోగులను మోసగించడమేనని విమర్శించారు. 2021 జనవరిలో జిఓ జారీ చేసి మూడు వాయిదాల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రెండేళ్లు గడిచినప్పటికీ బకాయిలు చెల్లించకుండా జాప్యం చేయడం వల్ల ఉద్యోగులకు వడ్డీ రూపంలో రూ.400 కోట్లు నష్టపోయారని వివరించారు. ఈ బకాయిలు చెల్లించేందుకు మళ్లీ సెప్టెంబరు వరకు గడువు పెట్టడం శోచనీయని పేర్కొన్నారు. ప్రభుత్వం జిఓ జారీ చేసిన నాటి నుంచి డిఎ బకాయిలు, పిఎఫ్ వడ్డీ రేటు ప్రకారం వడ్డీతో సహా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

మహిళా ద్రోహి జగన్ : టిడిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా ద్రోహి అని టిడిపి నేత, మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. జగన్ అసమర్థపాలన, ఉదాసీన వైఖరితో మహిళా దినోత్సవ మూలాలు కనుమరుగవుతున్నాయని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా సంక్షేమాన్ని నాలుగేళ్లలో పూర్తిగా విస్మరించి, వారి భద్రతను గాలికొదిలేశారన్నారు. తాడేపల్లిలో వరుస అత్యాచారాలు జరుగుతున్నా, గంజాయి యథేచ్ఛగా లభిస్తున్నా.. తనకేం పట్టనట్టు వ్యవహరించడం మహిళా రక్షణపై జగన్ చిత్తశుద్ధికి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. సీమెన్స్ సంస్థ తప్పు చేస్తే దానికి టిడిపి ప్రభుత్వం, చంద్రబాబు ఎలా బాధ్యులవుతారని టిడిపి ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మన్ పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. టిడిపి నేతల ఖాతాల్లోకి నిధులు వచ్చాయంటున్న సిఐడి ఎటునుంచి వచ్చాయో, ఎవరి ఖాతాల్లోకి ఎప్పుడు వచ్చాయో పూర్తి ఆధారాల్ని బయటపెట్టాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తిరుపతిలో అధికార పార్టీ అండతో ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదైన దొంగ ఓట్లపై స్థానిక ఎస్‌పి, కలెక్టరు స్పందించరా? అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనరుకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తిరుపతి వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు భారీ కుట్రలతో పట్టభద్ర ఓటర్ల నమోదులో పెద్దఎత్తున దొంగ ఓట్ల నమోదుకు తెరలేపారని విమర్శించారు.

పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటేయాలి

(మొదటిపేజి తరువాయి)

పాల్పడుతున్న ఎమ్మెల్యేలు, ఎంపిలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి ఓబులేసు మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల్లో జగన్ అన్ని రకాల పదవులూ దౌర్జన్యంగా పొందాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. మేధావులుగా ఉన్న వారిని ఐదువేలు, పదివేలు ఇస్తున్నామని చెప్పి ప్రలోభాలకు గురిచేస్తున్నారని విమర్శించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు తిరస్కరించాలని కోరారు. అధికారంలో ఉన్న ప్రభుత్వానికి వీరవిధేయుడిగా ఉన్న ప్రతాపరెడ్డి అభ్యర్థుల కోసం ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య నాయకులు వెంకట్రామిరెడ్డి సుధాకర్‌కు ఓట్లు వేయాలని పిలుపు ఇస్తున్నారని, ఇది పూర్తిగా అధికార దుర్వినియోగమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ప్రచారం చేస్తే నోటీసులు ఇప్పిస్తున్న ప్రభుత్వం మంత్రులు, సామంతులు అందరూ అక్కడ ప్రచారాలు చేస్తున్నా, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నా వాటిని ప్రోత్సహిస్తోందని తెలిపారు. 5, 6 తరగతులు చదివిన వారిని కూడా గ్రాడ్యుయేట్లుగా నమోదు చేశారని తెలిపారు. వైసిపి అభ్యర్థులు గెలిస్తే అందరికీ అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఎన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ పిడిఎఫ్ తరుపున పోటీచేస్తున్న పట్టభద్ర, ఉపాధ్యాయ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నూతన పెన్షన్ విధానం రద్దు పోరాటంలో భాగంగా వామపక్ష ప్రతినిధులు శాసన మండలిలో ఉండాలని అన్నారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థులు తప్ప మరొకరు ఉద్యోగుల కోసం పనిచేయరని అన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ మాట్లాడుతూ కార్మికులు, శ్రామికుల గొంతు శాసనమండలిలో వినపడుతోందంటే పిడిఎఫ్ సభ్యుల వలనేనని, విలువలు, నీతి నిజాయితీకి కట్టుబడి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పనిచేస్తున్నారని అన్నారు. బెఫీ నాయకులు అజయ్‌కుమార్ మాట్లాడుతూ మార్చి 13న జరిగే ఎన్నికల్లో ప్రజాస్వామ్య విలువలు, ప్రజల గళం మండలిలో వినిపించేందుకు పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఆల్ యూనివర్శిటీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.కోటేశ్వరరావు మాట్లాడుతూ యూనివర్శిటీలు, పాఠశాలల్లో విద్యను పాడుచేస్తున్న వైసిపి, బిజెపిని ఓడించాలని కోరారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పెద్దల సభలో దొంగ మందు వ్యాపారం చేసే నాయకులను వైసిపి నిలబెట్టిందని, వారిని ఓడించాలని కోరారు. ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, మున్సిపల్ యూనియన్ నాయకులు రంగనాయకులు తదితరులు మాట్లాడారు.

మహిళా దినోత్సవం.. ఓ పోరాట స్ఫూర్తి

(మొదటిపేజి తరువాయి)

చట్టాలున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయన్నారు. వాటి అమలుకు పోరాడాల్సిన దుస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. మహిళా దినోత్సవంలో భాగంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సు సందర్భంగా నాట్య శిక్షకురాలు సంధ్యామూర్తి శిష్య బృందం ఆధ్వర్యంలో చేపట్టిన నృత్య ప్రదర్శనలు, యువతుల కర్ర సాము ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి అధ్యక్షత జరిగిన ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగమణి, ఐద్వా జిల్లా అధ్యక్షులు శ్యామల, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, యుటిఎఫ్ నాయకులు లింగమయ్య, గోవిందరాజులు, కోటేశ్వరప్ప పాల్గొన్నారు.

అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగొద్దు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - గూడూరు (తిరుపతి)

అధికార పార్టీ ఒత్తిళ్లకు అధికారులు లొంగితే ప్రజాస్వామ్యవాదులంతా ప్రతిఘటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. తిరుపతి జిల్లా గూడూరులోని సిఐటియు కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా ఎన్నికల కమిషనర్ పటిష్టంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాకాకుండా అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగిపోతే ప్రజాస్వామ్యవాదులంతా ఏకమై ప్రతిఘటిస్తారని హెచ్చరించారు. టీచర్లను, ఉద్యోగులను భయపెట్టి ఓట్లు గుంజాలని అధికార పార్టీ ప్రయత్నాలు చేస్తోందని, ఇది మంచిది కాదన్నారు. పీఆర్సీ సందర్భంగా ఒక్కో ఉద్యోగికి వారి సర్వీసు మొత్తంలో రూ.20 లక్షలు నష్టం వాటిల్లిందని, అధికార పార్టీ డబ్బులు ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసి గెలవాలనుకోవడం ఉద్యోగుల, ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనన్నారు. అధికార పార్టీ నకిలీ ఓట్లను సృష్టించి, ఏజెంట్లను బెదిరించి, ఓట్లు వేసుకునే ప్రయత్నాలు చేస్తోందని, నకిలీ ఐడి కార్డులు తయారు చేశారని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఈ అక్రమ పద్ధతులను ఎన్నికల కమిషనర్ నివారించాలని కోరారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క డిఎస్‌సి కూడా ప్రకటించ లేదన్నారు. నాడు-నేడు పేరుతో ఉన్న స్కూళ్లను తగ్గించి, ఉపాధ్యాయులపై ఒత్తిళ్లు తెచ్చి, వాళ్లకి నిర్బంధాల కేసులు చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెల్లూరు యాదగిరి, సిపిఎం నాయకులు మిరియం. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

17న బడ్జెట్

- సమావేశాలకు 50 మంది నోడల్ అధికారులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఈ నెల 17వ తేదీన ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు ఆర్థికశాఖ ఏర్పాట్లు చేస్తోంది. 17న బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం 18, 19 తేదీలను సభకు సెలవుగా ప్రకటించి, 20వ తేదీన సమావేశాలను ప్రారంభించాలని నిర్ణయించారు. సమావేశాల సందర్భంగా శాసనసభ సచివాలయానికి సహకరించేందుకు ప్రతిశాఖ నుంచి కొంతమంది నోడల్ అధికారులను నియమించాలని నిర్ణయించారు. మొత్తం 50 మంది మధ్యస్థాయి అధికారులను నియమించి ఆ మేరకు శాసనసభకు కూడా వివరాలు అందించారు. సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయడం, సమాధానాలు చెప్పే అధికారులకు సహకరించడం ఈ నోడల్ అధికారుల బాధ్యతగా నిర్ణయించారు.

వైసిపి హయాంలో ప్రజాస్వామ్యం అపహాస్యం

తిరుపతిలో ఏడువేల దొంగ ఓట్లు : నారాయణ, మురళి


నకిలీ ఓట్లను చూపుతున్న నారాయణ, తదితరులు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

'వైసిపి హయాంలో ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లను భారీగా నమోదు చేసిన అధికారిని ఉరితీసినా పాపం లేదు. దొంగ ఓట్ల కోసం ఓ మహిళకు 18 మంది భర్తలను సృష్టించారా' అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు పన్నినా పిడిఎఫ్ అభ్యర్థుల విజయం తథ్యమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరుపతిలో దొంగ ఓట్లు నమోదైన ఇళ్లను నారాయణ, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి క్షేత్రస్థాయిలో బుధవారం పర్యటించి పరిశీలించారు. ఒక్కో ఇంట్లో 30 ఓట్లు, 11 ఓట్లు నమోదై ఉన్న పరిస్థితిని పరిశీలించారు.

తిరుపతి యశోదనగర్ 18-1-90/12బి ఖాళీ ప్రదేశంలో పది, సుందరయ్యనగర్ ఒకటో క్రాస్ వలంటీర్ ఇంట్లో 12 ఓట్లు నమోదయ్యాయని గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే జగన్మోహన్‌రెడ్డి దొంగ ఓట్లకు తెరలేపారన్నారు. సినిమాల్లో ద్రౌపదికి ఐదుమంది భర్తలని విన్నామని, ఎమ్మెల్సీ ఎన్నికల కోసం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఓ మహిళకు 18 మంది భర్తలు ఉన్నట్లుగా నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. ఒక్క తిరుపతిలోనే ఏడు వేల దొంగ ఓట్లు ఉన్నాయని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి నియోజకవర్గంలో ఈ దొంగ ఓట్ల దందా కొనసాగుతుండటం దుర్మార్గమన్నారు. అప్రజాస్వామిక తీరును ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మురళి, సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం, మాధవరెడ్డి, వేణు, బుజ్జి, శ్రీను పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల కోసం బడ్జెట్‌లో రూ.3 వేల కోట్లు కేటాయించాలి

- 15, 16 తేదీల్లో విజయవాడలో రిలే నిరాహార దీక్షలు : ముప్పాళ్ల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు బడ్జెట్‌లో రూ.3 వేలకోట్లు కేటాయించి, మూడు నెలల్లోగా సమస్యను పరిష్కరించాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్పటికి పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే జూన్ నుంచి ఉద్యమాన్ని తీవ్రతరం చేయడంతోపాటు ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామన్నారు. విజయవాడలోని దాసరి భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అగ్రిగోల్డ్ బాధితులకు అండగా నిలిచేందుకు అన్ని రాజకీయ పార్టీలను ఒకే వేదికపైకి తీసుకొస్తామన్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో విజయవాడ ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్షలు, 17న సామూహిక సత్యాగ్రహం నిర్వహించనున్నట్లు తెలిపారు. బాధితుల కోసం వేసిన కమిటీ ఉందో లేదో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేయాలన్నారు. ఏలూరులోని డిపాజిట్ ప్రొటెక్షన్ యాక్ట్‌పై ఉన్న స్పెషల్ కోర్టులో ఇతరత్రా ఏ కేసులూ విచారించకుండా కేవలం అగ్రిగోల్డ్ కేసులు మాత్రమే రోజువారీ విచారణ చేయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసేందుకు స్పెషల్ ఎస్‌ఐబిని, నిబద్ధత గల అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం బినామీ ఆస్తులను అమ్ముకుంటోందని, వాటి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి వాటన్నిటినీ సిఐడి పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బివి చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అగస్త్యన్ పాల్గొన్నారు.

పసుపు రైతు పరేషాన్!



- ఎంఎస్‌పి రూ.6,850
- మార్కెట్ ధర రూ.4,500 నుంచి రూ.5 వేలు
- సేకరణపై వెలువడని ప్రభుత్వ ప్రకటన

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

పసుపు ధర దారుణంగా పతనమైంది. క్వింటాలు పసుపుకు ప్రభుత్వం రూ.6,850గా కనీస మద్దతు ధరగా 2020లో నిర్ణయించింది. కానీ, మార్కెట్లో ధర రూ.4,500కు దిగజారింది. ధర పెరిగే వరకు నిల్వ చేసుకోవడానికి అవకాశం లేనంతగా ఏసి గోదాముల అద్దెలు పెరిగిపోయాయి. గతంలో ఏడాదికి క్వింటాలు ఒక్కందికి రూ.100 అద్దె ఉండేది. అది కాస్తా ఇప్పుడు రూ.300కు పెరిగింది. ఈ నేపథ్యంలో పసుపు సేకరణపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది.

పెరిగిన దిగుబడి... పతనమైన ధర

కృష్ణా జిల్లాలోని 11 మండలాల్లో 4,450 ఎకరాల్లో ఈ ఏడాది రైతులు పసుపు పంటను సాగు చేశారు. గతేడాది జూన్ రెండో వారంలో విత్తిన పసుపు ఈ ఏడాది మార్చి మొదటి వారంలో చేతికందుతోంది. వర్షాలు తక్కువగా ఉండడంతో గత మూడేళ్ల కన్నా దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. ఎకరానికి 25 క్వింటాళ్లు (2.5 టన్నులు) దిగుబడి వస్తోంది. ఈ క్రమంలో మార్కెట్లో ధరలు దిగజారడంతో గత నష్టాలను పూడ్చుకోవచ్చనుకున్న రైతులను తీవ్రంగా నిరాశపరిచింది. మద్దతు ధర కన్నా క్వింటాలుకు రూ.2,350 వరకు ధర తగ్గడంతో పెట్టుబడులు కూడా రావని వాపోతున్నారు. పసుపు విస్తీర్ణంలో 80 శాతం కౌలు రైతులే సాగు చేస్తున్నారు. ఎకరాకు ఎనిమిది క్వింటాళ్లు కౌలు చెల్లిస్తున్నారు. మరోవైపు ఎకరానికి రూ.1.20 లక్షల వరకు పెట్టుబడి అవుతోంది. ఈ పరిస్థితుల్లో రెక్కల కష్టం కూడా చేతికిరాదని కౌలు రైతులు వాపోతున్నారు. బహిరంగ మార్కెట్లో ధరలు దిగజారిన పరిస్థితుల్లో ప్రభుత్వం మార్కెట్ యార్డుల ద్వారా పసుపు పంటను సేకరించాల్సి ఉంది. రైతులకు కనీస మద్దతు ధర దక్కేలా చూడాలి. ఈ నెలతోపాటు ఏప్రిల్, మేలోనూ రైతులు పసుపు పంటను ఎక్కువగా విక్రయిస్తారు. ప్రస్తుతం మార్చి రెండో వారంలోకి ప్రవేశించినా ఇప్పటి వరకు పసుపు సేకరణపై ప్రభుత్వం ఎటువంటి ప్రకటనా చేయలేదు. బహిరంగ మార్కెట్లో వ్యాపారులకు అమ్ముకుని నష్టపోకముందే మార్కెట్ యార్డుల ద్వారా పసుపు సేకరణ ప్రారంభించి మద్దతు ధర అందించాలని రైతులు కోరుతున్నారు.

ధర గిట్టుబాటు కాదు



మూడెకరాల్లో పసుపు సాగు చేస్తున్నాను. ఈ ఏడాది వాతావరణం అనుకూలించడంతో మంచి దిగుబడులు వచ్చాయి. అయితే, ఎప్పుడూ లేనంతగా ధర పతనమైంది. క్వింటా లు పసుపు రూ.4,500కు అడుగుతున్నారు. ఈ ధరకు అమ్ముకుంటే కౌలుపోనూ పెట్టుబడి ఖర్చులు రెక్కల కష్టం కూడా మిగలదు.

-గొరిపర్తి కోటేశ్వరరావు,పసుపు రైతు, తోట్లవల్లూరు

ప్రభుత్వం సేకరించాలి



మార్కెట్లో ధర పెరిగే వరకు గతంలో ఎసి గోదాముల్లో నిల్వ చేసుకునేవాడిని. రెండేళ్లుగా ఎసి గోదాముల అద్దెలు భారీగా పెరిగాయి. క్వింటాలుకు రూ.100 చెల్లించాం. ఇప్పుడు రూ.300కు ఇవ్వాల్సి వస్తోంది. పసుపు నిల్వ చేసే గన్నీ బ్యాగ్ ఖరీదు రూ.40 నుంచి 100కు పెరిగింది. ఈ పరిస్థితుల్లో నిల్వ చేసుకోవడం కష్టంగా మారింది. వెంటనే మార్కెట్ యార్డుల ద్వారా ప్రభుత్వం పసుపు పంట సేకరించాలి. రైతులకు మద్దతు ధర అందించాలి.

-ఆర్.వెంకటేశ్వరరావు, పసుపు రైతు, గోసాల, పెనమలూరు మండలం

జగన్ పాలనలో మహిళలపై నిరంతర దాడులు

మహిళా దినోత్సవ సభలో లోకేష్

ప్రజాశక్తి-వాల్మీకిపురం (అన్నమయ్య జిల్లా)

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, వాటిని అరికట్టడంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి విఫలమ య్యారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర బుధవారం 38వ రోజుకు చేరుకుంది. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోని చింతపర్తి బోయపల్లి క్రాస్ నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలతో ముఖాముఖి, మైనార్టీలు, స్థానికులతో మాటామంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఫిజియోథెరపి అసోసియేషన్ నాయకులు చింతపల్లిలో లోకేష్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. మాజీ మంత్రి దేవినేని ఉమా పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. లోకేష్ మాట్లాడుతూ.. ఏనాడూ రాజకీయాల్లో లేని తన తల్లిని అసెంబ్లీ సాక్షిగా వైసిపి నాయకులు అవమానించారన్నారు. చట్టాలతోనే మహిళలకు రక్షణ రాదని, మహిళల గౌరవం తెలిసేలా ప్రత్యేక పాఠ్యాంశాలు ఉండాలని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే కేజీ నుండి పీజీ వరకూ మహిళల గొప్పతనం, వారు పడే కష్టాలు తెలిసేలా ప్రత్యేక పాఠ్యాంశాలు తీసుకువస్తామని తెలిపారు. జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేదని, కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం 52 వేల మంది మహిళలపై వేధింపులు జరిగాయని వివరించారు. సిఎం సొంత నియోజకవర్గంలో నాగమ్మ అనే మహిళపై జరిగిన అత్యాచారంపై పోరాడిన దళిత మహిళా నాయకులు అనితపై ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేయడం వైసిపి సంస్కారానికి నిదర్శనమని దుయ్యబట్టారు. విద్యా రంగంలో ఇంకా మహిళలు వెనకబడి ఉన్నారని, ఎక్కువ మంది మహిళలు చదువుకోవడానికి, డ్రాప్ అవుట్స్ లేకుండా చూడడానికి టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తుందని హామీనిచ్చారు. టిడిపి మహిళా రాష్ట్ర అధ్యక్షులు అనిత మాట్లాడు తూ.. జగన్ పాలనలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, గంజాయి మత్తులో మృగాళ్ళు రెచ్చిపోతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి అమరనాథరెడ్డి పాల్గొన్నారు. పాదయాత్ర విటలం, పునుగుపల్లి, వాల్మీకిపురం మీదుగా పూలవాండ్లపల్లి గ్రామానికి చేరుకుంది. గురువారం పూలవాండపల్లి నుంచి ప్రారంభం కానుంది.


మహిళా స్వరం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో మహిళలకు పాదాభివందనం చేస్తున్న లోకేష్

ప్రెజర్ ఐడి బాంబు పేలి యువకుడు మృతి

ప్రజాశక్తి - చింతూరు, అల్లూరి సీతారామరాజు జిల్లా

పోలీసుల లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ ఐడి బాంబు పేలి యువకుడు దుర్మరణం చెందిన ఘటన ఛత్తీస్‌గఢ్‌లో రాష్ట్రం కాంకేరు జిల్లాలో బుధవారం చోటు చేసుకుంది. కాంకేర్ జిల్లా ఎస్‌పి సులభ్ సింహ కథనం ప్రకారం.. కానా గ్రామ నివాసి వీరేష్ మండవి (28) బైక్‌పై పక్కనే ఉన్న మురుగం గ్రామానికి బయలుదేరారు. కొర్ర పోలీస్ స్టేషన్ పరిధిలోని భైంసాగావ్ గ్రామ సమీపంలో బైకును నిలిపి మూత్ర విసర్జన కోసం రోడ్డు పక్కకు వెళ్లారు. మావోయిస్టులు అమర్చిన ఐడి ప్రెషర్ బాంబుకు యువకుడు కాలు తగలడంతో అది పేలింది. ఈ ఘటనలో వీరేష్ మండవి అక్కడికక్కడే మృతి చెందారు.

విద్యుదాఘాతంతో యువరైతు మృతి

ప్రజాశక్తి-దర్శి (ప్రకాశం జిల్లా)

విద్యుదాఘాతంతో యువరైతు మృతిచెందిన ఘటన ప్రకాశం జిల్లా దర్శి మండలంలోని వెంకటాచలం పంచాయతీ, అబ్బాయిపాలెంలో బుధవారం జరిగింది. అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన కిష్టిపాటి శ్రీనివాసరెడ్డి (25) తన పొలంలో మిరప తోటకు నీరు పెట్టేందుకు వెళ్లారు. కరెంట్ బాక్సును తెరిచి స్విచ్ వేయడానికి ప్రయత్నించగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు.

అగ్రిగోల్డు బాధితుల చెల్లింపులపై శ్వేతపత్రం

సిఎంకు సోము వీర్రాజు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అగ్రిగోల్డు బాధితులకు ఇప్పటి వరకు ప్రభుత్వం ఎంతమేర చెల్లింపులు చేసింది? ఇంకెంత మొత్తం బాధితులకు చెల్లించాల్సి ఉంటుందనే అంశంపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బుధవారం బహిరంగ లేఖ రాశారు.

మహిళలకు రక్షణ కరువు

- నాదెండ్ల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని, ఉన్నత చదువులు చదువుకుని ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు సైతం రక్షణ కరువైందని జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ప్రపంచ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ.. తాడేపల్లిలో సిఎం నివాసానికి కూత వేటు దూరంలో ఓ అంధురాలిని గంజాయి మత్తులో హత్య చేస్తే దానిని కప్పిపుచ్చేలా ప్రభుత్వం వ్యవహరించిందే తప్ప రాష్ట్రంలో గంజాయి లేకుండా చేస్తామనే మాట కూడా చెప్పలేకపోయిందన్నారు. జనసేన అధికారంలోకి వస్తే గ్రామీణ మహిళల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకొస్తామని, సోషల్ మీడియాలో మహిళలపై అసభ్య పోస్టులు పెడితే తీవ్రంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లకు జనసేన కట్టుబడి ఉందన్నారు.

DhanlaxmiBank established 1927

కార్పొరేట్ ఆఫీస్ : త్రిసూర్
రీజనల్ ఆఫీసు: రోడ్ నం.2, గ్రౌండ్ ఫ్లోర్, ట్రెండ్ సెట్ టవర్స్, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

గోల్డ్ లోన్ వేలం ప్రకటన

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్ (బ్యాంక్) నుండి పొందిన బంగారు వస్తువులపై (రుణాలు) రుణాల కోసం వారి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా నోటీసులు జారీ చేయబడ్డాయి. రుణగ్రహీతలు తమ రుణాలలోని బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, HTTP://GOLD.SAMIL.IN ద్వారా ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ (ఇ-వేలం) ద్వారా దిగువ వివరించిన తాకట్టు పెట్టిన బంగారు వస్తువుల వేలం నిర్వహించాలని బ్యాంక్ నిర్బంధించబడింది. 20/03/2023న మధ్యాహ్నం 12:00 నుండి మధ్యాహ్నం 3:30 వరకు ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అలా పద్ధతిన, స్వచ్ఛతపై ఎటువంటి హామీ లేకుండా, స్పష్టమైన లేదా సూచించిన షరతు లేదా బరువు లేదా దానితో అనుసంధానించబడిన ఏదైనా విషయం, బ్యాంక్ యొక్క స్వంత అభీష్టానుసారం, బ్యాంక్ బకాయిల రికవరీ కోసం. ఈ క్రింది ఖాతాలలో దేనినైనా వేలం నుండి తీసివేయడానికి మరియు ముందస్తు సమాచారం లేకుండా వేలం తేదీ మరియు సమయాన్ని మార్చడానికి బ్యాంక్ హక్కును కలిగి ఉంది.

బ్రాంచి: రింగ్ రోడ్ - విజయవాడ

క్ర. సం.	రుణగ్రహీత/ల పేరు	రుణ ఖాతా నెం.	బకాయి మొత్తం రూ.
1	మారీడు సాయి బాబు	018056100050920	9,61,698.00

బరువు, స్వచ్ఛత, కనీస అంచనా ధర, వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి నమోదు చేసుకోవడం మొదలైన వాటికి సంబంధించి మరింత సమాచారం కోసం, ఆసక్తిగల బిడ్డర్లు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌కి లాగిన్ చేయవచ్చు లేదా వేలం పోర్టల్ / బ్యాంక్‌ని సంప్రదించవచ్చు. సమయ పరిమితి కారణంగా లేదా మరేదైనా కారణాల వల్ల అదే రోజున వేలం పూర్తి కాకపోతే, వేలం వేసిన తేదీ నుండి 7 పని దినాలలోపు లేదా బ్యాంకు యొక్క అభీష్టానుసారం ఏదైనా తేదీలోపు వేలం నిర్వహించే హక్కును బ్యాంక్ కలిగి ఉంది. బ్యాంక్ నోటీసు బోర్డులో అటువంటి చర్య యొక్క తేదీ మరియు సమయాన్ని ప్రచురించడం ద్వారా అదే నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. రుణగ్రహీత మరణించినట్లయితే, వేలం యొక్క అన్ని నిబంధనలు అతని చట్టపరమైన వారసులకు కూడా వర్తిస్తాయి. రుణగ్రహీత/లు తమ తాకట్టు పెట్టిన బంగారు వస్తువులను వేలం తేదీ వరకు మాత్రమే రీడీమ్ చేసుకునే హక్కు కలిగి ఉంటారు.

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 09-03-2023
సం/-, రీజనల్ హెడ్, ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ గ్రిద్దలూరు వంశీకృష్ణ యొక్క క్రెడిటార్‌లకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా **నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్** వారు ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ కోడ్ యొక్క సెక్షన్ 95 క్రింద దివాలా తీర్మాన ప్రక్రియ విషయంలో M/s.సెగ్నో సిరామిక్స్ **ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వ్యక్తిగత హామీ పొడిగించుట కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే** దాఖలు చేయబడిన ఐబిసి లోని సెక్షన్ 95 క్రింద ఉత్తర్వు **CP (IB) No.13/95/AMR/2022** ప్రకారం **గుంటూరులో** నివాసం ఉంటున్న **శ్రీ గ్రిద్దలూరు వంశీకృష్ణ** పై దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభించుటకు **24.02.2023** తేదీన ఉత్తర్వు జారీచేయడమైనది. సదరు ఉత్తర్వు సర్టిఫైడ్ కాపీ **07-03-2023** తేదీన తీర్మాణనిపుణులకు అందటమైనది. **శ్రీ గ్రిద్దలూరు వంశీకృష్ణ** యొక్క క్రెడిటార్లను **29-03-2023**న లేదా ఆలోగా తగిన రుజువుతో వారి క్లైములను "ఫామ్ బి"లో రుజువతో దాఖలు చేయవలసిందిగా తీర్మాన నిపుణులు కోరుచున్నారు. **చిరునామా: ఫ్లాట్ నెం.501, రాజ్యలక్ష్మి హెవెన్స్, రోడ్డు నెం.3, అశోక్‌నగర్, ఏలూరు-534002 (ఎ.పి.).** క్రెడిటార్‌లు స్వయంగా లేదా రిజిష్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా వారి క్లైములను దాఖలు చేయవచ్చును.

వ.నెం.	వ్యక్తిగత హామీదారు శ్రీ గ్రిద్దలూరు వంశీకృష్ణ వివరములు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ గ్రిద్దలూరు వంశీకృష్ణ
2.	వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	ఫ్లాట్ నెం.ఎ3, కపీష రెసిడెన్సీ, రాజేంద్రనగర్, 1వ లైను, గుంటూరు-522006 (ఆంధ్రప్రదేశ్)
3.	దివాలా ప్రారంభ తేది	24-02-2023
4.	దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపుకు అంచనా తేది	23-08-2023
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	29-03-2023
	తీర్మాన నిపుణుల వివరములు:	
6.	తీర్మాన నిపుణులుగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	పేరు: పివియస్ కలికి మూర్తి Reg. No: IBBI/IPA-003/IP-N00367/2021-2022/13871
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాణ నిపుణుని యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.501, రాజ్యలక్ష్మి హెవెన్స్, రోడ్డు నెం.3, అశోక్‌నగర్, ఏలూరు-534002 (ఎ.పి.). Email: pvskmurthy@yahoo.com
8.	తీర్మాన నిపుణులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.501, రాజ్యలక్ష్మి హెవెన్స్, రోడ్డు నెం.3, అశోక్‌నగర్, ఏలూరు-534002 (ఎ.పి.). Email: pg.segnoceramics@gmail.com

తప్పుడు లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలు చేసిన యెడల, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లేదా ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమానా విధించబడును.

తేది : 09-03-2023
ప్రదేశం : ఏలూరు
పివియస్ కలికి మూర్తి
తీర్మాన నిపుణులు

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
రికవరీ ఆఫీసర్-II కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
RP/456/2018 in OA/531/2017

(1) కెనరా బ్యాంక్, చంద్రమౌళీ నగర్ బ్రాంచ్, గుంటూరు (ఎఆర్‌ఎమ్‌బి, విజయవాడ ద్వారా) వర్సెస్ M/s. **టచ్ టెక్స్‌టైల్స్ మరియు ఇతరుల** మధ్యనున్న ఒ.ఎ. నెం.**531/2017** నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19(22) పరిధిలోని **గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం** వారిచే రికవరీ సర్టిఫికెట్ **23.05.2018 తేదీన** జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన **రూ.1,03,41,901/- (అక్షరాల ఒక కోటి మూడు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల ఒక్క రూపాయలు)** తో తేది. 27.07.2017 నుండి 13.15% చొప్పున నెలవారి తదుపరి వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు **ఆర్.పి.నెం.456/2018** నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) M/s **టచ్ టెక్స్‌టైల్స్**, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్, ఆఫీస్ చిరునామా: డి.నెం.3-18-41/9, కుందుల రోడ్డు, కృష్ణా నగర్, గుంటూరు.

(CD-2) **శ్రీ జి.వి. కృష్ణ వర్మ, తండ్రి: కన్యాసర కస్సరాజు**, ఫ్లాట్ నెం. 413, మై హోమ్ అపార్ట్‌మెంట్స్, నవోదయ కాలనీ, గణపతి కాంప్లెక్స్ ప్రక్కన, గుంటూరు.

(CD-3) **శ్రీ కె.జె.ఎ.ఎ.ఆర్. ప్రసాద్, తండ్రి: కన్యాసర కస్సరాజు**, డి.నెం. 3-33-54, ఎన్‌జిఒ కాలనీ ఏరియా, నరసరావుపేట, గుంటూరు జిల్లా.

(CD-4) **శ్రీ చింతమళ్ల పలంకయ్య, తండ్రి: గోపయ్య**, డి.నెం. 5093-30, 6/13, బ్రాడీపేట, గుంటూరు జిల్లా.

(3) **తేది 20.01.2023 నాటికి బకాయి రూ. 2,80,40,378.00** (తేది 20.01.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 12.04.2023, సా॥ 4 గం.ల వరకు **వేలం తేది: 14.04.2023**

షెడ్యూలు & ఐటమ్ నెం.	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-బి ఐటమ్ నెం.1	ఎ. 0.55 సెంట్లు ఖాళీ స్థలం	రూ. 82,50,000/-	రూ. 8,25,000/-	రూ.50,000/-	ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.లవరకు
షెడ్యూల్-బి ఐటమ్ నెం.2	303.33 చ॥గ॥ లోని రెసిడెన్షియల్ ఇల్లు	రూ. 38,00,000/-	రూ. 3,80,000/-	రూ.25,000/-	

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా **ఆన్‌లైన్ ఇ-వేలం** నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. **సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్**, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: **శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222**, ఇ-మెయిల్: andhra@c1india.com

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682** వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ఫ్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా **13.04.2023 సాయంత్రం 4 గంటల** లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ కారుమంచి కుమార్, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8331011695)**, ఇ-మెయిల్ ఐడి:**armvij@canarabank.com** వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు

షెడ్యూల్ "బి": **ఐటమ్ నెం-1: పిడుగురాళ్ల ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నెం. 2901/2011 తేది. 20.05.2011** ప్రకారం **సి.హెచ్. పలంకయ్య పేరునగల ఆస్తి:** గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల ఎస్ఆర్ఒ పరిధి, నరసరావుపేట, పిడుగురాళ్ల పంచాయితీ మరియు గ్రామం, ఎ. 0.75 సెంట్లులో **ఎ. 0.55 సెంట్లు విస్తీర్ణం గల భూమి. హద్దులు:** తూర్పు: జి. మార్కు భూమి, దక్షిణం: ఎమ్. చంద్రయ్య భూమి, పడమర: డొంక, ఉత్తరం: జి. వెంకటేశ్వర్లు భూమి.

ఐటమ్ నెం-2: నరసరావుపేట ఎస్ఆర్ఒ, రిజిష్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 10728/2010 తేది. 12.7.2010 ప్రకారం **కె.జె.ఎ రాజేంద్ర ప్రసాద్ పేరునగల ఆస్తి:** గుంటూరు జిల్లా, నరసరావుపేట ఎస్ఆర్ఒ పరిధి, నరసరావుపేట మండలం, రావిపాడు మరియు గ్రామం మరియు పంచాయితీ, డి.నెం. 28/4సి గల **303.33 చ॥గ॥ స్థలం విస్తీర్ణం మరియు అందులో నిర్మించిన 10 సంవత్సరాలు కలిగిన గ్రౌండ్, 1వ, 2వ, 3వ అంతస్తులు గల రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు. హద్దులు:** తూర్పు: రోడ్డు, దక్షిణం: అమ్మకందారుని మిగతా భూమి, పడమర: పి. ఐన్నయ్య మరియు ఇతరుల స్థలం, ఉత్తరం: పి. అన్నమ్మ భూమి.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.22-02-2023 న జారీచేయడమైనది)

సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

kotak **కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**

రిజిష్టర్డు ఆఫీస్: 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్ర కుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కొటక్ ఇన్‌ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్‌ఫినిటి పార్క్, జనరల్ ఎ.కే వైద్య మార్గ్, మలడ్ (ఈ)), ముంబాయి-400097 www.kotak.com

వేలం-ప్రకటన

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు స్వాధీనపరుచుకొని వేలం వేస్తుంది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం ఇక్కడ నిర్వహించబడుతుంది:-తేది: 17-మార్చి-2023 & 18-మార్చి-2023 & 20-మార్చి-2023 & 21-మార్చి-2023 & 22-మార్చి-2023 & 23-మార్చి-2023 సమయం: ఉ.11.00 గం.లకు ప్రదేశం: సంబంధిత శాఖ ఆవరణలు

ఎపిపిఎల్‌ఎపిఎసి	కక్షీదారుని పేరు	రాష్ట్రం	ఉప ప్రదేశం	శాఖ పేరు	బరువు (గ్రాములలో)	వేలం తేది
GLN2440055	షేక్ బషీర్	ఆంధ్ర	విజయవాడ	అరండల్‌పేట	11.50	21-Mar-23
GLN2400575	షేక్ ఇర్ఫాన్	ఆంధ్ర	విజయవాడ	అరండల్‌పేట	21.50	21-Mar-23
GLN1776466	చింతలపాటి ఫణిశ్రీ సీతారామరాజు	ఆంధ్ర	విజయవాడ	భీమవరం	168.10	22-Mar-23
GLN2126162	ఎస్ భాస్కర్ నాయక్	ఆంధ్ర	విజయవాడ	బుక్కాపట్నం	27.10	17-Mar-23
GLN2310540	తుమ్మిశెట్టి క్రాంతి	ఆంధ్ర	విజయవాడ	కడప	48.40	17-Mar-23
GLN2427485	ఇసాయ్యసాయిరామ్	ఆంధ్ర	విజయవాడ	దానవాయిపేట	13.20	22-Mar-23
GLN2334181	దుడ్డె జయప్రసాద్	ఆంధ్ర	విజయవాడ	ద్వారకానగర్	131.20	23-Mar-23
GLN2408139	కొప్ప వెంకట అభిరామ్ నరసింగరావు	ఆంధ్ర	విజయవాడ	ద్వారకానగర్	18.40	23-Mar-23
GLN2211657	పెద్దింటి వెంకట వరదాచార్యులు	ఆంధ్ర	విజయవాడ	ద్వారకానగర్	39.80	23-Mar-23
GLN2272470	పెయ్యల నాగేశ్వరరావు	ఆంధ్ర	విజయవాడ	ద్వారకానగర్	11.90	23-Mar-23
GLN2418464	వన బాలకృష్ణ	ఆంధ్ర	విజయవాడ	ద్వారకానగర్	50.10	23-Mar-23
GLN2233409	గరుడాచలం రంగనాథం	ఆంధ్ర	విజయవాడ	గాజువాక	31.90	23-Mar-23
GLN2431873	బాలౌగ్రసింగంశెట్టి	ఆంధ్ర	విజయవాడ	గిద్దలూరు	17.20	18-Mar-23
GLN2282285	గోర్తి సత్యనారాయణ మూర్తి	ఆంధ్ర	విజయవాడ	కాకినాడ	12.00	22-Mar-23
GLN2360543	సి మునీర్ అహ్మద్	ఆంధ్ర	విజయవాడ	కర్నూలు	502.00	18-Mar-23
GLN2360900	సయ్యద్ సాదిక్ పీర్	ఆంధ్ర	విజయవాడ	కర్నూలు	30.70	18-Mar-23
GLN2327070	కలపల్ల సంతోష్	ఆంధ్ర	విజయవాడ	లబ్బీపేట	14.20	21-Mar-23
GLN2441302	షేక్ రబ్బాని	ఆంధ్ర	విజయవాడ	లబ్బీపేట	22.20	21-Mar-23
GLN2280283	తలకోల శ్రీనివాసరావు	ఆంధ్ర	విజయవాడ	లబ్బీపేట	15.99	21-Mar-23
GLN1711210	తియ్యగుర నాగ బసివిరెడ్డి	ఆంధ్ర	విజయవాడ	లబ్బీపేట	17.90	21-Mar-23
GLN2145259	గణపతిరాజు మాధవి	ఆంధ్ర	విజయవాడ	లలితానగర్	32.30	23-Mar-23
GLN2432537	పాములపాటి బాలాజీ	ఆంధ్ర	విజయవాడ	నందిగామ	23.10	22-Mar-23
GLN2435211	శ్రీరామినేని శివరామకృష్ణ	ఆంధ్ర	విజయవాడ	నందిగామ	17.70	22-Mar-23
GLN2435226	శ్రీరామినేని శివరామకృష్ణ	ఆంధ్ర	విజయవాడ	నందిగామ	19.50	22-Mar-23
GLN2445995	కనగాని గౌరి లక్ష్మీ తేజ	ఆంధ్ర	విజయవాడ	నంద్యాల	89.20	18-Mar-23
GLN2431666	నల్లగట్ల వెంకట సుబ్బా ప్రవీ కుమార్	ఆంధ్ర	విజయవాడ	నంద్యాల	26.80	18-Mar-23
GLN2299767	పొట్లూరి కోటేశ్వరరావు	ఆంధ్ర	విజయవాడ	నరసరావుపేట	16.00	21-Mar-23
GLN2229025	తన్నీరు సంత కుమార్	ఆంధ్ర	విజయవాడ	నరసరావుపేట	24.40	21-Mar-23
GLN2274140	తన్నీరు సంత కుమార్	ఆంధ్ర	విజయవాడ	నరసరావుపేట	30.40	21-Mar-23
GLN2403843	లెక్కల పార్వతి	ఆంధ్ర	విజయవాడ	నెల్లూరు	152.30	20-Mar-23
GLN2416125	లెక్కల ప్రసాద్	ఆంధ్ర	విజయవాడ	నెల్లూరు	49.98	20-Mar-23
GLN2356850	మారెళ్ల మధు సూధన్ రెడ్డి	ఆంధ్ర	విజయవాడ	నెల్లూరు	47.73	20-Mar-23
GLN2360784	మారెళ్ల మధు సూధన్ రెడ్డి	ఆంధ్ర	విజయవాడ	నెల్లూరు	52.89	20-Mar-23
GLN2443882	వేటూరు హరిష్	ఆంధ్ర	విజయవాడ	నెల్లూరు	16.13	20-Mar-23
GLN2372046	మానేపల్లి శ్రీరామ్	ఆంధ్ర	విజయవాడ	పాలకొల్లు	10.00	21-Mar-23
GLN2399481	పొన్నాడ గణేష్	ఆంధ్ర	విజయవాడ	పాలకొల్లు	203.50	21-Mar-23
GLN2445547	సాక రాంబాబు	ఆంధ్ర	విజయవాడ	పాలకొల్లు	7.50	21-Mar-23
GLN2391557	అన్నదేవర నాగ శివాజీ	ఆంధ్ర	విజయవాడ	రావుపాలెం	8.50	21-Mar-23
GLN2256483	కుసుమంచి పవన్ కుమార్	ఆంధ్ర	విజయవాడ	రావుపాలెం	29.17	21-Mar-23
GLN2416071	మర్ల కాలి కృష్ణ భగవాన్	ఆంధ్ర	విజయవాడ	రావుపాలెం	37.80	21-Mar-23
GLN2421606	నరేష్ పోలబత్తుల	ఆంధ్ర	విజయవాడ	రావుపాలెం	7.30	21-Mar-23
GLN2391542	పిల్లి రాజు	ఆంధ్ర	విజయవాడ	రావుపాలెం	7.70	21-Mar-23
GLN2363700	తమ్మళ్ల నాగేశ్వరరావు	ఆంధ్ర	విజయవాడ	రావుపాలెం	16.60	21-Mar-23
GLN1714323	గాయం శ్రీనాధరెడ్డి	ఆంధ్ర	విజయవాడ	సత్యనారాయణపురం	30.90	20-Mar-23
GLN2170007	కొత్తమాసు యు వి కృష్ణారావు	ఆంధ్ర	విజయవాడ	సత్యనారాయణపురం	23.10	20-Mar-23
GLN2362530	గజ్జల సుబ్బారావు	ఆంధ్ర	విజయవాడ	తాడేపల్లి గూడెం	59.60	21-Mar-23
GLN2316583	అనిల్ కుమార్ గోటేటి	ఆంధ్ర	విజయవాడ	తణుకు	40.80	21-Mar-23
GLN2443859	జవ్వాడి సుధీర్	ఆంధ్ర	విజయవాడ	తెనాలి	16.10	21-Mar-23
GLN2446287	జవ్వాడి సుధీర్	ఆంధ్ర	విజయవాడ	తెనాలి	7.00	21-Mar-23
GLN2290382	నల్లూరి కళ్యాణి	ఆంధ్ర	విజయవాడ	తెనాలి	42.50	21-Mar-23
GLN2355863	నల్లూరి కళ్యాణి	ఆంధ్ర	విజయవాడ	తెనాలి	22.90	21-Mar-23
GLN2442530	షేక్ రబ్బాని	ఆంధ్ర	విజయవాడ	తెనాలి	26.50	21-Mar-23
GLN2342800	షేక్ ఫయాజ్ బాష	ఆంధ్ర	విజయవాడ	తెనాలి	95.00	21-Mar-23
GLN2443212	షేక్ ఫయాజ్ బాష	ఆంధ్ర	విజయవాడ	తెనాలి	25.70	21-Mar-23
GLN2314003	సంపత్ సీతాలక్ష్మి	ఆంధ్ర	విజయవాడ	తిరుపతి	32.70	20-Mar-23
GLN2299714	చెరువు రాజశేఖర్	ఆంధ్ర	విజయవాడ	వెంకోజిపాలెం	20.70	23-Mar-23
GLN1824538	రవడ స్వామి రాజు	ఆంధ్ర	విజయవాడ	వెంకోజిపాలెం	15.70	23-Mar-23
GLN2222090	బిక్కిన శ్రీ సత్యశివనాగసాయి	ఆంధ్ర	విజయవాడ	వాల్టేర్	16.10	23-Mar-23
GLN2401335	సతివాడ సాయి కుమార్	ఆంధ్ర	విజయవాడ	వాల్టేర్	9.90	23-Mar-23

వేలం తేదిన రెండు ప్రస్తుత ఫోటోగ్రాఫ్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఓరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలం ను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు. వేలం పక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం యొక్క నియమాలు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహింద్రా బ్యాంక్ లిమిటెడ్. ఫోన్-9160017918

సంపాదకీయం

స్మార్ట్ మీటర్లు వద్దు!

వ్యవసాయ పంప్‌సెట్లకు మీటర్లు బిగించడంవల్ల ప్రయోజనం ఏమీలేదని శ్రీకాకుళం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అధ్యయనం చేసిన ప్రయాస్ ఎనర్జీ గ్రూప్ తేల్చి చెప్పిన నేపథ్యంలోనైనా రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకుంటే విజ్ఞతగా ఉంటుంది. విద్యుత్ ఆదా కాలేదు సరికదా ప్రజాధనం వృధా అవుతోందని ప్రయాస్ రిపోర్టు కుండబద్దలు కొట్టింది. ఎపిఇఆర్‌సి నిర్వహించిన పబ్లిక్ హియరింగ్‌లో కొందరు విద్యుత్ నిపుణులు ఈ విషయం స్పష్టం చేశారు కూడా. ఇంత జరిగాక పునరాలోచించుకోవలసిన ప్రభుత్వ పెద్దలు ప్రయాస్ వారు తీసుకున్న ప్రాతిపదికలు సరికావని బుకాయింపులకు దిగడం తగదు. సర్కారువారు ఆ అధ్యయన నివేదిక పూర్తి పాఠాన్ని ఇప్పటికైనా బయటపెట్టి ఎక్కడ తప్పు జరిగిందో వివరించాలి. ఆ పని చేయకుండా విద్యుత్ కొనుగోలు వ్యయం ప్రాతిపదిక కాదు కాస్ట్ టు సెర్వ్ అన్న వాదనను ముందుకు తెస్తోంది. ఇది నిర్హేతుకమైనది. అదానీ కంపెనీ నుండి సోలార్ పవర్‌ను సెకి ద్వారా కొనుగోలు చేయడాన్ని సమర్థించుకుంటూ ఆనాడు యూనిట్‌కు ఖర్చు రూ.2.49 పైసలని చెప్పారు. ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఖర్చు కూడా కలపలేదు. అదేమంటే కేంద్రం ఆ మొత్తాన్ని సబ్సిడీగా ఇస్తుందన్నారు. ఇప్పుడేమో కాస్ట్ టు సెర్వ్ లెక్క కట్టాలంటున్నారు. మరి టారిఫ్ లోనే ఉన్న క్రాస్ సబ్సిడైజేషన్ మాటేమిటి? కాబట్టి ప్రాతిపదికల్ని తమకు అనుకూలంగా చెప్పుకోవడం ప్రభుత్వాధికార్లకు అవసరమేమో కానీ అధ్యయన సంస్థలకు ఏం అవసరం? ఏ అంకెలు తీసుకున్నా అసలు విద్యుత్ ఆదా అవుతోందా లేదా అన్నది ముఖ్యం. అలా తేలిందా? ముమ్మాటికీ లేదు కదా! మీటర్ అంటే వాడే విద్యుత్ ఎంత అని లెక్క తేల్చేదేతప్ప వినియోగాన్ని నియంత్రించేది ఎంతమాత్రమూ కాదు. మరి సర్కారు చెప్పే ఆదా వాదనకు ప్రాతిపదిక ఏమిటి? మీటర్లు బిగించాక నెలకు ఎన్ని యూనిట్లు కరెంటు వాడారో తెలియవచ్చు. కాని, మీటర్లు బిగించక ముందు విద్యుత్ వాడకాన్ని ఎలా లెక్కగట్టారు? గత రెండు దశాబ్దాలకు పైగా డిస్కాములు చెబుతున్న అంచనా లెక్క. ఇది తప్పుల తడిక అని విద్యుత్ రంగ నిపుణులు ఎన్నో సందర్భాల్లో వివరాలతోసహా ఎండగట్టారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని కనెక్షన్లకూ 2025 నాటికి స్మార్ట్ మీటర్లు బిగిస్తామని పునరుద్ఘాటించడం తగదు. వ్యవసాయ మీటర్ల ఖర్చు మాత్రమే సర్కారు భరిస్తుంది తప్ప మిగతావాటి ఏర్పాటుకయ్యే ఖర్చు ఆయా వినియోగదార్లు భరించాల్సిందే. కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టర్ స్కీం (ఆర్‌డిఎస్‌ఎస్) అమలులో స్మార్ట్ మీటర్ ముఖ్యాంశం. వినియోగదార్లు ఇప్పటికే అధునాతనమైన ఐఆర్‌డిఎ మీటర్లకు డబ్బు చెల్లించి ఏర్పాటు చేసుకున్నారు. వాటిని తొలగించి, స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లు వేల రూపాయలు పోసి కొనుక్కోవలసిన అవసరం సాధారణ గృహ వినియోగదారులకేముంది? కేవలం స్మార్ట్ మీటర్ల తయారీ పరిశ్రమలకు, సాఫ్ట్‌వేర్ కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకు ఇటు వినియోగదారుల సొమ్ము కానీ అటు సర్కారు ఖజానా నుండి కానీ ఎందుకు చెల్లించాలి?

ప్రపంచమంతటా స్మార్ట్ మీటర్లకు ఎదురుగాలి వీస్తోంది. ఇటువంటి సంస్కరణల్ని తొలుత అమలు చేసిన బ్రిటన్‌లో ఇప్పుడు విద్యుత్, గ్యాస్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆందోళనలు సాగుతున్నాయి. బిల్లులు తప్పుల తడికలుగా రావడం ఒకటైతే తమ వినియోగ వివరాలు, ఇతర సమాచారాన్ని ఆయా విద్యుత్ కంపెనీలు అమ్ముకుంటున్నాయని ఆరోపణలు కుప్పలు తెప్పలుగా వస్తున్నాయి. వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన సమస్యలపై అక్కడి ప్రభుత్వం కూడా స్పందించవలసి వస్తోంది. స్వీడన్, జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లోనూ మీటర్లపై వివాదాలున్నాయి. అసోంలో కొన్ని స్మార్ట్ మీటర్లు తప్పు రీడింగ్స్ ఇచ్చాయని సాక్షాత్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగంగా ప్రకటించారు. విద్యుత్ సంస్కరణల్లో ముందున్న ఒడిషా, మహారాష్ట్ర వంటివి స్మార్ట్ మీటర్ల విషయంలో ఆచి తూచి వ్యవహరిస్తున్నాయి. బిజెపి కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లు బిగించడానికి పూనుకుంటే ప్రజలనుండి ప్రతిఘటన తప్పదు. ప్రపంచ బ్యాంకు ఆదేశాలతో వినాశకర విద్యుత్ సంస్కరణల్ని ఉమ్మడి రాష్ట్రంలో అమలుచేసిన ఆనాటి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురైన చరిత్రను గుర్తెరగాలి!

మహనీయుల మాట



నిజం చెప్పడానికి ఎంతో ధైర్యం వుండాలి. అలాగే నిజాన్ని ఒప్పుకోవడానికి కూడా అంతకు మించిన ధైర్యం వుండాలి.

- ఆర్.కె. నారాయణ్




అంతర్జాతీయం

పాకిస్తాన్ సంక్షోభం-ఒక పరిశీలన



> ఆర్థిక సంక్షోభం నుండి బయటపడటానికి పాకిస్తాన్ ఎంచుకున్న చివరి మార్గం అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి అప్పు తీసుకోవడం. ఇప్పుడు అందజేసే సాయంతో పాటు, ఐఎమ్ఎఫ్ ఇప్పటికే 22 సార్లు పాకిస్తాన్‌కు రుణాలు మంజూరు చేసింది. మరో 6.5 బిలియన్ డాలర్ల రుణం కోసం పాకిస్తాన్ ఐఎంఎఫ్‌తో చర్చలు జరుపుతోంది. అందుకుగాను ఐఎంఎఫ్ నిర్మాణాత్మక సంస్కరణలతో సహా అనేక చర్యలను ముందుకు తెచ్చింది. తన విదేశీ మారక ద్రవ్య నిల్వలను పెంచుకోవడానికి, తన విదేశీ అప్పుల వాయిదాలను తిరిగి చెల్లించడానికి వాటిని అంగీకరించడం మినహా పాకిస్తాన్‌కు మరో మార్గం లేదు.



ప్రొ॥ జోసెఫ్ ఆంటొనీ

ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు ఎప్పటికప్పుడు జరుగుతున్నప్పటికీ, పాకిస్తాన్ నిజానికి మిలిటరీ ఆధ్వర్యంలో నడిచే దేశం. కాబట్టి సైన్యం ఇప్పుడు అక్కడ అన్నిటికన్నా ప్రాధాన్యత కలిగిన విభాగం. ఆ సైన్యానికే రెండు పూటలా భోజనం కష్టమవుతుండడం పాకిస్తాన్‌లో నెలకొన్న తీవ్ర సంక్షోభానికి దర్పణం పడుతోంది.

తీవ్ర ఆర్థిక సంక్షోభంతో పాటు తీవ్రవాద దాడులు కూడా పదే పదే జరుగుతున్నాయి. సైన్యం, పోలీసులకు వ్యతిరేకంగా ఉగ్రవాద సంస్థ తెహ్రిక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్ (టిటిపి) ఈ దాడులకు పాల్పడుతోంది. ఈ ఏడాది పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న పాకిస్తాన్‌లో రాజకీయ రంగం కూడా ఉత్కంఠ రేపుతోంది. దీని నుంచి పాకిస్తాన్ ఆర్మీ కూడా ప్రయోజనం పొందాలని చూస్తోంది.

ఆర్థిక సంక్షోభం

పాకిస్తాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రస్తుతం ఆ దేశ విదేశీ అప్పు 1,30,000 కోట్ల డాలర్లు. దేశ బడ్జెట్‌లో సగం విదేశీ రుణం చెల్లించేందుకే సరిపోతుంది. ఆహార పదార్థాలు, ఇంధనం తదితరాలను దిగుమతి చేసుకోవడానికి అవసరమైన విదేశీ మారకద్రవ్య నిల్వలు కరువయ్యాయి. పాకిస్తాన్ తన విదేశీ రుణంలో భాగంగా వచ్చే ఏడాదిలో 22 బిలియన్ డాలర్లను తిరిగి చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం తన దగ్గర ఉన్న విదేశీ మారకద్రవ్య నిల్వలు 300 కోట్ల డాలర్లు మాత్రమే. తాజా సమాచారం ప్రకారం, రోజువారీ వినియోగ వస్తువుల ధరలు నలభై శాతం పెరిగాయి. దీంతో పెట్రోల్ ధర రూ.267, డీజిల్ రూ.184, కిరోసిన్ ధర రూ.187 ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, పెట్టుబడిదారీ దేశాలు తమ రుణ భారాన్ని తగ్గించుకోవడానికి అనుసరించిన పన్ను సంస్కరణలు విఫలమయ్యాయి.

ఈ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవడానికిగాను...ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు తగ్గించడం, విదేశాలలో పనిచేస్తున్న పాక్ రాయబార కార్యాలయాల సంఖ్యను తగ్గించడం, కోత పెట్టడం వంటి తీవ్రమైన పొదుపు చర్యల వైపు పాకిస్తాన్ అడుగులు వేస్తోంది. పాక్ గూఢచారి సంస్థ (ఐఎస్ఐ)కి మాత్రం ఎలాంటి నిధుల కొరత లేదు. ఇది ఇప్పటికే సంక్షోభంలో ఉన్న ప్రజలను మరింత దుర్భర పరిస్థితులలోకి నెడుతోంది.

ఆర్థిక సంక్షోభం నుండి బయటపడటానికి పాకిస్తాన్ ఎంచుకున్న చివరి మార్గం అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి అప్పు తీసుకోవడం. ఇప్పుడు అందజేసే సాయంతో పాటు, ఐఎమ్ఎఫ్ ఇప్పటికే 22 సార్లు పాకిస్తాన్‌కు రుణాలు మంజూరు చేసింది. మరో 6.5 బిలియన్ డాలర్ల రుణం కోసం పాకిస్తాన్ ఐఎంఎఫ్‌తో చర్చలు జరుపుతోంది. అందుకుగాను ఐఎంఎఫ్ నిర్మాణాత్మక సంస్కరణలతో సహా అనేక చర్యలను ముందుకు తెచ్చింది. తన విదేశీ మారక ద్రవ్య నిల్వలను పెంచుకోవడానికి, తన విదేశీ అప్పుల వాయిదాలను తిరిగి చెల్లించడానికి వాటిని అంగీకరించడం మినహా పాకిస్తాన్‌కు మరో మార్గం లేదు. అంతే కాకుండా సౌదీ అరేబియా, చైనా సహా పశ్చిమాసియా దేశాల సాయాన్ని కూడా అది కోరింది.

కోవిడ్ మహమ్మారి ప్రభావం నుండి కోలుకోక ముందే గత సంవత్సరం సింధ్, బెలూచిస్తాన్, ఖైబర్ పఖ్తుంక్వా రాష్ట్రాలను నాశనం చేసిన వరదలు పాకిస్తాన్ వెన్నెముకను విరిచేశాయనే చెప్పవచ్చు. మూడున్నర కోట్ల మంది ప్రజల జీవితాలను అతలాకుతలం చేసిన ఈ వరదల్లో 1800 మందికిపైగా మరణించారు. 20 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. 1500 కోట్ల డాలర్ల ఆస్తి నష్టం జరిగింది.

పని చేయని అమెరికన్ ఏటీఎం

1951 - 2011 మధ్య ఆరు దశాబ్దాల పాటు పాకిస్తాన్‌కు అమెరికా 6,700 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయం అందించింది. అయితే గత 20 ఏళ్లలో 3,200 కోట్ల డాలర్ల ఆర్థిక సాయం మాత్రమే అందించింది. అంతే కాకుండా కోవిడ్ మహమ్మారిపై పోరాడేందుకు ఎనిమిది కోట్ల డాలర్ల సాయం కూడా అందించింది. ఈ ఆర్థిక సహాయంలో ఎక్కువ భాగం 1960ల నుండి పాకిస్తాన్ అనుసరిస్తున్న అమెరికా అనుకూల విదేశాంగ విధానంలో భాగం. ప్రొఫెసర్ అజయ్ దర్శన్ బెహ్రా ప్రకారం....1960లలో జనరల్ యాహ్యా ఖాన్ హయాంలో, 1980లలో జనరల్ జియా-ఉల్-హక్ కాలంలో పాకిస్తాన్ అమెరికాకు తాబేదారుగా వ్యవహరించింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా ఆఫ్ఘనిస్తాన్‌లో జోక్యం చేసుకున్న అమెరికా పాకిస్తాన్‌ను పావుగా ఉపయోగించుకుంది. ఇందుకుగాను ఆ దేశానికి ఉదారంగా నిధులు అందజేసింది. ఆ తరువాత జనరల్ పర్వేజ్ ముషారఫ్ హయాంలో ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్లపై అమెరికా దాడులకు పాక్ సహకరించింది.

ఆఫ్ఘనిస్తాన్‌లో ఓటమిని అంగీకరించి వెనక్కి తగ్గిన అమెరికాకు ఇప్పుడు పాకిస్తాన్ అవసరం తీరిపోయింది.. అమెరికా భౌగోళిక రాజకీయ ప్రయోజనాలకు తోడ్పాటునందించడం పాకిస్తాన్ చేసిన ఘోర తప్పిదం. వచ్చే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు సిద్ధమైన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇప్పుడు జో బైడెన్, భారత సంతతికి చెందిన నిక్కీ హేలీలు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. పాకిస్తాన్ సహా సంబంధిత దేశాలకు అమెరికా ఏటీఎం కాకూడదని, అధికారంలోకి వస్తే పాకిస్తాన్ కు ఆర్థిక సాయం నిలిపివేస్తామని న్యూయార్క్ పోస్ట్‌లో రాసిన కథనంలో హేలీ పేర్కొన్నారు..

తెహ్రిక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్

ఇది సంక్షోభంలో ఒక అంశం మాత్రమే. అసలు ఈ ఉగ్రవాద సంస్థ మొదట ఉనికిలోకి తెచ్చింది అమెరికానే. ఆర్మీ చీఫ్ జియా-ఉల్-హక్ సైనిక పాలకుడిగా ఉన్న సమయంలో సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా అమెరికా ఈ తాలిబాన్లను తెరపైకి తెచ్చింది. దాని ఉప ఉత్పత్తే తెహ్రిక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్ (టిటిపి). ఈ ఉగ్రవాద సంస్థ ఇప్పుడు పాకిస్తాన్ ప్రభుత్వానికే సవాల్ విసురుతోంది. ఆఫ్ఘనిస్తాన్ లాగా పాకిస్తాన్‌ను పూర్తిగా ఇస్లామిక్ రాజ్యంగా మార్చడమే టిటిపి లక్ష్యం. అందుకోసం అమాయకులను ప్రాణాపాయంలోకి నెట్టే ఉగ్రవాద దాడులకు తెగబడ్డారు.

2022 ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం ద్వారా ప్రధానమంత్రి పదవి నుండి తొలగించబడిన తెహ్రీ-కె ఇన్సాఫ్ పార్టీ నాయకుడు ఇమ్రాన్ ఖాన్ ఆందోళన బాట పట్టారు. సైన్యం జోక్యంతో ఆయన గద్దెనెక్కిన సంగతి తెలిసిందే. నవంబర్‌లో ఇమ్రాన్‌పై జరిగిన హత్యాయత్నం షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వాన్ని మరింత బలహీనపరిచింది. ఇమ్రాన్‌పై విదేశీ నిధుల దుర్వినియోగం, దాడులు, హత్యాయత్నాలు, అనేక అవినీతి కేసులు ఉన్నప్పటికీ పాక్ కోర్టులు ఇమ్రాన్‌కు అండగా నిలుస్తున్నాయని బలమైన ఆరోపణ ఉంది.

గత పార్లమెంట్ ఎన్నికల్లో పాక్ ఆర్మీ జోక్యం వల్లే ఇమ్రాన్ ఖాన్ విజయం సాధించారని ఆరోపణలు వచ్చాయి. ఆర్మీలో ముఖ్యమైన పోస్టుల నియామకాల విషయంలో ఇమ్రాన్ ఖాన్‌కు, ఆర్మీ చీఫ్‌కు మధ్య ఏర్పడిన విభేదాల కారణంగా ఆయన ప్రధాని పదవిని కోల్పోయారు. ఆ తర్వాత మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ సోదరుడు షెహబాజ్ షరీఫ్ ప్రధాని అయ్యారు. ఆ మంత్రివర్గం ఏర్పాటులో సైన్యం పాత్ర కూడా ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే, సైన్యాన్ని విస్మరించి, వారితో పోరాడుతూ పాకిస్తాన్‌లో ఏ ప్రభుత్వమూ ముందుకు సాగదు. ఐఎమ్ఎఫ్ రుణం పొందడానికి, రక్షణ వ్యయం కూడా తగ్గించబడింది. ఒకవేళ ప్రభుత్వానికి దమ్ముంటే సైన్యం అంగీకరిస్తుందో లేదో చూడాలి. ఇది మరో సైనిక తిరుగుబాటుకు కూడా దారితీయవచ్చు.

పాకిస్తాన్‌లో మత ఛాందసవాదం, రాజకీయ నాయకుల అవకాశవాదం, సైనిక నాయకత్వం, అమెరికా సహకారంతో మత ఛాందసవాదం, ఉగ్రవాదం వెరసి పాకిస్తాన్‌ను సంక్షోభంలోకి నెట్టాయి. అమెరికా సహా ప్రపంచ ఆధిపత్య దేశాల క్రియాశీల మద్దతుతో, సైన్యం పాకిస్తాన్ రాజకీయాలపై పట్టు సాధించింది. పాకిస్తాన్‌లో నేడు మిగిలి ఉన్నది మత ఛాందసవాదం, ఉగ్రవాద దాడులు, అధికార దాహంతో కూడిన సైన్యం, ప్రజాస్వామ్యంలో పునాది లేని రాజకీయ పార్టీలు, కుప్పకూలుతున్న ఆర్థిక వ్యవస్థ, ప్రమాదకరమైన అణ్వాయుధాలు. అమెరికా విదిల్చే రొట్టెముక్కల కోసం, అది తెచ్చే ఒత్తిళ్లకు దాసోహమైనందుకు తన కాళ్ళ కింద నేల కదిలిపోతున్నా గ్రహించని దేశం యొక్క విషాద చిత్రమే నేటి పాకిస్తాన్ ముఖచిత్రం.

(వ్యాసకర్త: కేరళ విశ్వవిద్యాలయంలో మార్క్సియన్ స్టడీస్ ఇంటర్నేషనల్ సెంటర్ డైరెక్టర్)

★

ఉద్యోగుల బకాయిల మాటేంటి?

నిత్యవసర, విద్యుత్, రవాణా, గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువుల ధరలు గత రెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వోద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరువు భత్యం (డిఎ) చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నది. వేతన సవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్ఏబీ పి.జి.ఎల్.ఐ రుణాలు, రవాణా చార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లుగా చెల్లించలేదు. ఈ పరిస్థితుల్లో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేకుండాపోయింది. దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పులపాలై అవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు. పెరుగుతున్న ధరల సూచీననుసరించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులకు వెంటనే డి.ఎ, ఇతర బకాయిలు, రాయితీలు చెల్లించాలి.

- యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం.

కవిత్వం

కొత్త చిగుళ్లు

పడిపోతే ఓడిపోతే విఫలమైతే
మనం మనం కాకుండా పోము
కొత్తచిగుళ్లు వస్తూనే ఉంటాయ్
ఋతువులు మారతాయంతే..!
ప్రకృతిని పరిశీలిస్తే-
సహనం అబ్బుతుంది
పిడికిట్లోకి బలమొస్తుంది
దేహంలోకి సత్తువొస్తుంది
రక్తం శుద్ధి జరుగుతుంది
వదనం కళాకాంతులీనుతుంది
హృదయంలో సంగీతం వినవస్తుంది
ఒకటిమాత్రం అవగతమవుతుంది-
ఇదే ఆఖరు కాదు అని
ఇంకో సంభావ్యత ఎక్కడో
తెరుచుకుంటుందని
ఎక్కడైనా ఈ పడటాలు లేవటాలు
సామాన్యమేనని
ప్రకృతిలో వైపరీత్యాల్లా...
మళ్ళీ మెల్లిమెల్లిగా సర్దుకుంటూ
సద్దుమణుగుతూ కదులుతూ
సాగుతుంది జనజీవన చప్పుళ్ళతో
జీవించడం అంటే-
ప్రక్రియలో పాల్గొనడం!
గెలవడమో ఓడడమో అసలే కాదు
ప్రయాణించడం...
ఎదురీదడం...
పోరాడడం...
బొందిలో ప్రాణమున్నంతవరకూ..!!

- రఘు వగ్గు

వ్యాఖ్య

ఇరాన్ మహిళా గర్జన

'మత నాయకులారా! మా అడ్డు తొలగండి.' ఇప్పుడు ఈ నినాదం ఇరాన్‌లో దిక్కులు పిక్కటిల్లేలా ప్రతిధ్వనిస్తున్నది.

ఇరాన్‌లో రాజరికం కుప్పకూలి 44 ఏళ్లు కావస్తున్నది. 1979లో ఇరాన్‌రాజు షా మహమ్మద్ రెజా పెహ్లావి రాజరికం కూలిపోయిన తర్వాత అయితుల్లా ఖొమైనీ నాయకత్వంలో అక్కడ ఇస్లామిక్ మత ప్రభుత్వం ఏర్పడింది.

ఆసియా ఖండంలో ఇరాన్ ఓ మధ్య ప్రాచ్య దేశం. జనాభా దాదాపు ఏడు కోట్లు. గతంలో ఇరాన్‌ను పర్షియా అని కూడా పిలిచేవారు. ఇరాన్ పేరుకు అర్థం స్థలి ఆర్యన్. అంటే ఆర్య భూమి.

ఇప్పుడు ఆ దేశంలో ఉన్న ఇస్లామిక్ రిపబ్లిక్ ప్రభుత్వం. గతంలోని మత రాజరికం కన్నా ఏ విధంగానూ మెరుగైనది కాదని అక్కడి ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గత నాలుగైదు నెలలుగా ఇరాన్‌లో ప్రజల నిరసనాగ్రహ జ్వాలలు పెద్ద ఎత్తున చెలరేగుతున్నాయి.



గత సెప్టెంబర్‌లో 'మహసా అమీనీ' అనే యువతి హిజాబ్ వస్త్రధారణ సరిగా పాటించలేదనే నెపంపై ఆమెను పోలీసులు నిర్బంధించారు. ఆ నిర్బంధంలో చిత్రహింసలు పెట్టిన కారణాన ఆమె మరణించడంతో ప్రజా నిరసన మిన్నంటింది. ఆ నిరసనను అణగదొక్కాలనే కాంక్షతో ప్రభుత్వం రకరకాల నిరంకుశ చర్యలకు ఒడికట్టింది. నిరసన చెలరేగుతున్న ప్రాంతాలను గుర్తించి అంతర్జాల (నెట్) సౌకర్యాన్ని బంద్ చేసింది. సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించింది. ఉద్యమ శిబిరుపై పోలీసుల దమనకాండ నిత్యకృత్యమైపోయింది. బలైపోతున్న, బాధలు పడుతున్న కార్యకర్తలు పెద్ద సంఖ్యలోనే ఉంటున్నారు. అయినా హిజాబ్ వస్త్రధారణను బాహాటంగా ఉల్లంఘిస్తూ సివంగిల్లా యువతులు రుద్రనేత్రలై కదలడం ప్రభుత్వ అధికారులకే కాదు మత ఛాందసులకు మింగుడు పడలేదు.

మహిళల జీవితం మహిళలదే! మతం ముసుగులో మగ పెత్తనం ఏమిటి? మహిళలకు స్వేచ్ఛ కావాలి? నియంతలు నశించాలి. పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు లేవా? మగవాళ్ళు ఎక్కువేంటి? ఆడవాళ్ళు తక్కువేంటి. ఇలాంటి నినాదాలకు అక్కడి మహిళాలోకంతో పాటు ప్రజాస్వామ్య వాదులూ గళం కలుపుతున్నారు. ఇప్పుడు ఈ నినాదాలు విద్యాసంస్థల్లో కూడా వ్యాపిస్తూ ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నాయి.

ఇటీవల ఫ్రాన్స్ లోని స్ట్రాన్‌బర్గ్ నగరంలో ఇరాన్ నిరసనకారులకు సంఘీభావంగా వేలాదిమందితో ప్రదర్శన జరిగింది. ఐకానిక్ ఈఫిల్ టవర్ కూడా ఆ ఉద్యమంలో భాగమైంది. మద్దతుదారులు ఈఫిల్ టవర్‌ను విద్యుత్ కాంతులతో నింపివేసారు. 'మహిళకు కావాలి స్వేచ్ఛా జీవితం, ఇరాన్‌లో అణచివేత చర్యలు ఆపండి' అన్న నినాదాలు మిన్నంటాయి. ఇదంతా ట్విటర్ ద్వారా వైరల్ అయింది.

ఈ ఉద్యమంలో ఇరాన్ ప్రభుత్వ నేత అయితుల్లా ఖొమైనీని ధిక్కరించడం ఇప్పుడు సాధారణమైపోయింది. ఈ క్రమంలోనే 'మత నాయకులారా! మాకు అడ్డుతొలగండి' అనే నినాదం సార్వజనీనమైన నినాదంగా ముందుకొచ్చింది.

ఇరాన్ ప్రభుత్వం మహిళలను ఇప్పటికీ రెండవ శ్రేణి పౌరులుగానే గుర్తించడం ఎంత దారుణం? వారిని పాలకులు సక్రమంగా ఎదగనివ్వడం లేదు. బాలికలను చదువుకోనివ్వడం లేదు. ఇష్టమైన వృత్తిని, జీవిత భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛను యువతులకు ఇవ్వడం లేదు. దాంపత్యం నరకప్రాయమైనప్పుడు విడాకులు తీసుకునే స్వేచ్ఛ ఆ మహిళకు లేదు. ఇక వస్త్రధారణ విషయంలో అయితే అటు ప్రభుత్వ ఆధిపత్యాన్నే కాదు... ఇటు మత ఛాందసమూక వేధింపులను ఆ మహిళా లోకం ఎదుర్కోవలసి వస్తున్నది.

ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్‌ల ఆంక్షలను అక్కడి మహిళాలోకం ఎలా ప్రతిఘటిస్తున్నదో, ఇరాన్‌లో కూడా ఇప్పుడు జరుగుతున్న ఘటన అదే తీరులో ఉంటున్నది. అణచివేత ఎక్కువైనప్పుడు ప్రతిఘటన అనివార్యమనే సత్యం ఎల్లెడలా తెలుస్తున్నది.

ఇరాన్ పరిణామాల పట్ల నెదర్లాండ్స్ గామాన్ సంస్థ ఇటీవల ఓ సర్వే నిర్వహించింది. దాదాపు రెండు లక్షల మంది ఇరాన్ మహిళల అభిప్రాయాలు సేకరించింది. వారంతా ఇస్లామిక్ ప్రభుత్వ పాలనను తెగనాడుతున్నట్లు సంస్థ తెలిపింది. అలాగే ఇరాన్ ప్రజల అంతర్జాతీయ సంస్థ కూడా ఇరాన్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నది. తమకు వ్యతిరేకంగా సౌదీ అరేబియా కూడా కుట్ర పన్నుతున్నట్టు ఇరాన్ ప్రభుత్వం మరో పక్క ఆరోపిస్తున్నది.

పశ్చిమాసియాలో పెల్లుబికే ప్రజా ఉద్యమాలు ఆయా దేశాల ప్రభుత్వాలను గద్దె దింపడంలో కీలకపాత్ర వహిస్తాయనేది రాజకీయ పరిశీలకుల భావన. 2019-20లలో లెబనాన్, అల్జీరియా, ఇరాక్, సుడాన్‌లలో ఆ ప్రభుత్వాలు కూలిపోవడానికి ప్రజా ఉద్యమాలే ముఖ్య కారణం అని వారంటున్నారు. అందుకే ఇరాన్‌లో ఆరని కుంపటిలా రగులుకుంటున్న ప్రజా ఉద్యమం స్వభావం తెలుసుకునేందుకు గట్టిప్రయత్నం చేస్తున్నారు.

వెనువెంటనే సమూలమైన మార్పులు రాకపోవచ్చు. కానీ ఉద్యమ తీవ్రత ప్రభావం త్వరగా సమసిపోతుందని చెప్పడానికి వీలులేదు. ఎందుకంటే ఇది తరతరాల అణచివేత, 80 శాతం మంది మహిళలు ప్రస్తుత ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ ఉండాల్సిన అవసరం లేదని నిర్ద్వంద్వంగా చెప్పినట్టు ఆ సర్వే పేర్కొన్నది. అలాగే విదేశాల్లోని 99 శాతం ఇరానియన్‌లు ఇస్లామిక్ రిపబ్లిక్‌ను వ్యతిరేకిస్తున్నారు. ప్రజా నిరసనోద్యమాల్లో న్యాయం ఉంటుందని, సమానత్వం హక్కులు ఉంటాయని, మార్పు తప్పదని, ప్రజాస్వామ్య వాదులు భావిస్తున్నారు. 'ఆధునిక మహిళ చరిత్రను తిరగరాస్తుంది' అని చెప్పిన మహాకవి గురజాడ దార్శనికత ఇదే కదా!

- కె. శాంతారావు
సెల్ : 9959745723

★

అభిప్రాయం

సీరియళ్ళు ఇంతేనా!



టి.వి సీరియళ్ళన్నీ కల్పనలే. వాటి లక్ష్యం వినోదమే. ఈ వినోదపు తీరుతెన్నులు, సామాజిక ప్రయోజకత్వం, ప్రత్యేకించి స్త్రీలపై వీటి ప్రభావం రచయిత అవగాహనపై ఆధారపడి ఉంటాయి. శాస్త్రీయ దృక్పథం, సామాజిక స్పృహ బాధ్యతలు లేని రచయితలు సమాజ వినాశక రచనలు చేస్తారు. నిర్మాతలు వాటిని చిత్రీకరిస్తారు. దర్శకులు సహకరిస్తారు. 15 ఏళ్ల క్రితం ఒక మహిళా అధ్యయన సంస్థ నివేదిక ఇలా ఉంది. "ఉదయం 11 నుండి రాత్రి 11 దాకా కొందరు స్త్రీలు క్రమం తప్పకుండా సీరియళ్ళు చూస్తారు. వారి ప్రవర్తనలో ఊహించని మార్పొస్తుంది. కుటుంబ సభ్యులు, బంధువులు, ఇరుగుపొరుగువారు, స్నేహితులతో సంబంధాల్లో గణనీయమైన మార్పు వస్తుంది. తోటి స్త్రీలతో మనసు విప్పి మాట్లాడే అలవాటు, స్నేహభావం మాయమౌతాయి. సీరియళ్ళలోని ఆడంబరాలతో తమ స్థితిగతులను పోల్చుకొని న్యూనతాభావం చోటుచేసుకుంటుంది. సీరియళ్ళలో స్త్రీని స్త్రీకి శత్రువుగా చూపిస్తున్నారు. అత్తాకోడళ్ళు, తోడికోడళ్లు, అక్కాచెల్లెళ్లు, ఆడపడుచులు, అమ్మాకూతుళ్లు కొట్లాడుకుంటారు. కుట్రలు పన్నుతారు. మగాడికి ఇద్దరు పెళ్ళాలుంటారు. ఆ మగాడి అమ్మ, లేదా అమ్మాయి అమ్మ వంత పాడతారు. ఆ మగాడి తప్పేమీ లేనట్లు, భార్యలతో భర్త తెగ బాధపడిపోతున్నట్లు, తీవ్ర కష్టనష్టాలు భరిస్తున్నట్లు చూపిస్తారు. గయ్యాళులు కాని స్త్రీలంతా ఏడుస్తూనే ఉంటారు. ఎంత పేరుప్రఖ్యాతులున్నా అవివాహిత మహిళలను నీచులుగా, మగాళ్లను మోసగించేవాళ్లుగా చిత్రిస్తుంటారు. ఇవన్నీ వాస్తవ విరుద్ధాలు. నిజ జీవితానికి దూరమైనవి.

సీరియళ్ళ స్త్రీలలో సౌందర్య పోషణ ఎక్కువన్నట్లు చూపుతారు. 24 గంటలూ అలంకరించుకునే ఉంటారు. కట్టుబొట్టు, అలంకరణ, ఆహార్యం వికారంగా, వెటకారంగా ఉంటాయి. అలాంటి ఆభరణాలు, అలంకారాలు లేని బతుకు సాధారణ స్త్రీలకు దండగనిపిస్తుంది. స్త్రీలు అందంగా ఉండాలన్న భావన కల్పిస్తారు. వారి శారీరక సౌందర్యానికే కాని, వృత్తి, శక్తిసామర్థ్యాలు, వ్యక్తిత్వాలకు విలువనివ్వరు. చదువుకున్న పట్టణ ప్రాంత కోడలు గ్రామీణ ప్రాంత తోడికోడలిని రాచిరంపాన పెడుతుంది. సీరియళ్ళలో శారీరక శ్రమకు విలువ ఉండదు.

కథకు అవసరమైతే తప్పితే సీరియళ్ళలో కామన్‌మ్యాన్ కనపడడు. అంతా ధనవంతులే. ఇళ్ళు రాజభవనాలే. మానవ సంబంధాలను అమానవీకరిస్తారు. లింగవివక్ష కన్పిస్తుంది. మోసాలు, హత్యలు, క్షుద్రపూజలు ప్రదర్శిస్తారు. పూజలు, ఆచారాలు, యజ్ఞయాగాలు, క్రతువులు, పుట్టినరోజులు, నామకరణాలు, అక్షరాభ్యాసాలు, కర్మకాండలు ఆడంబరంగా చేయిస్తారు. ఆడంబరాలు, గుడ్డినమ్మకాలను పెంచుతున్నారు. సమాజంలో సగమైన మహిళలు సీరియళ్ళ మత్తులో మునిగితే సామాజిక ప్రగతి కుంటుపడి సమాజం వెనకకు నడుస్తుంది.

అరగంట సీరియల్‌లో ఐదు నిమిషాల కథ కూడా నడవదు. కాలమంతా ప్రకటనలతో, జరిగిన కథతో, జరగబోయే కథతో గడిచిపోతుంది. సీరియల్ ఏళ్ల తరబడి సాగుతుంది. వీక్షకుల కాలం వృధా అవుతుంది. వారు ఏమౌతుందోనన్న ఒత్తిళ్లకు లోనవుతూనే ఉంటారు. సీరియళ్ళ నిర్మాతలు విపరీత లాభార్జన పొందుతారు. మంచి సీరియళ్ళు ఉండవు కాని కొన్నింటిలో మంచి అంశాలు ఉంటాయి. ఒక సీరియల్‌లో కొడుకు వదిలేసిన కోడలితో అత్త చాలా ప్రేమగా వ్యవహరిస్తుంది. వీటిని ప్రచారం చేయాలి. ప్రజల్లో సామాజిక స్పృహ, చైతన్యం పెంచటానికి పౌరసంఘాలు కృషి చేయాలి. సీరియళ్ళను స్త్రీలు వినోదాత్మకంగానేకాక విమర్శనాత్మకంగానూ చూడాలి.

- సంగిరెడ్డి హనుమంత రెడ్డి,
ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం జాతీయ కార్యదర్శి,
సెల్ : 9490 20 4545

ఢిల్లీ మెట్రో, టెక్నోగ్లోబ్ మధ్యవర్తిగా జస్టిస్ రమణ



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో
ఢిల్లీ మెట్రో కార్పొరేషన్ లిమిటెడ్ (డిఎంఆర్సి), అరవింద్ టెక్నో గ్లోబ్ (జెవి) మధ్య నిర్మాణ ఒప్పందంపై తలెత్తిన వివాదాలకు సంబంధించి ఢిల్లీ హైకోర్టు మధ్యవర్తిత్వాన్ని సూచించింది. న్యాయనిర్ణేతగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వి రమణను ఏకైక మధ్యవర్తిగా నియమించింది. రెండు పార్టీల మధ్య వివాదాలపై జస్టిస్ చంద్ర ధరి సింగ్‌తో కూడిన ఢిల్లీ హైకోర్టు ధర్మాసనం విచారణ జరుపుతోంది.

కేంద్రం సమాధానమివ్వాలి : ఆప్

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయిన ఆప్ నేత మనీష్ సిసోడియాకు జైల్లో ధ్యానం కోసం విపాసన సెల్ కేటాయించడం లేదని ఆప్ ప్రతినిధి సౌరభ్ భరద్వాజ్ బుధవారం పేర్కొన్నారు. దీనిపై కేంద్రం సమాధానమివ్వాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధ్యానం కోసం తనకు విపాసన సెల్‌ను కేటాయించాల్సిందన్న సిసోడియా అభ్యర్థనను కోర్టు ఆమోదించిందని.. కానీ జైలు అధికారులు ఆదేశాలను పట్టించుకోవడం లేదని అన్నారు. సీనియర్ సిటిజన్‌ల కోసం ఉద్దేశించిన తీహార్ జైలులోని 1ను సిసోడియాకు కేటాయిస్తామని అధికారులు గతంలో పేర్కొన్న సంగతి తెలిసిందే. సిసోడియా మందులతో పాటు భగవద్గీత కాపీ, కళ్లద్దాలు జైలుకు తీసుకువెళ్లవచ్చని, ధ్యానం కోసం ప్రత్యేక గదిని కేటాయించాల్సిందన్న అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని తీహార్ అధికారులకు సూచించారు.



త్రిపుర ముఖ్యమంత్రిగా మాణిక్ సాహా ప్రమాణస్వీకారం

అగర్తల : త్రిపుర ముఖ్యమంత్రిగా మాణిక్ సాహా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. అగర్తలలో జరిగిన ఈ కార్యక్రమంలో సాహాతో కలిసి 8 మంది మంత్రులు కూడా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, బిజెపి చీఫ్ జె.పి. నడ్డాలతో పాటు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మలు హాజరయ్యారు. వీరితో పాటు అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, సిక్కిం ముఖ్యమంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో ఓటమి పాలైన బిజెపి మిత్రపక్షమైన ఇండిజినస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐపిఎఫ్‌టి) నుండి సుక్లా చరణ్ నోటియా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతరం బిజెపి పాల్పడిన హింసాకాండకు నిరసనగా ప్రతిపక్ష సిపిఎం, కాంగ్రెస్‌లు ఈ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించాయి.

ఆర్మీ ఫైరింగ్ రేంజ్ నుంచి దూసుకొచ్చిన మోర్టార్ షెల్స్

- బీహార్‌లో ముగ్గురి మృతి

గయా : బీహార్‌లో ఒక ఆర్మీ ఫైరింగ్ రేంజ్ నుంచి దూసుకొచ్చిన మోర్టార్ షెల్స్ హోళీ సంబరాల్లో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి ప్రాణాలు తీసాయి. మరో ముగ్గుర్ని తీవ్రంగా గాయపర్చాయి. ఈ దారుణ సంఘటన గయా జిల్లాలో బరచత్తి పోలీస్ స్టేషన్ పరధిలోని గులార్వెద్ గ్రామంలో చోటు చేసుకుంది. ఈ గ్రామానికి కేవలం కొన్ని వందల మీటర్ల దూరంలోనే ఒక ఆర్మీ ఫైరింగ్ రేంజ్ ఉంది. బుధవారం తెల్లవారుజామున ఈ కేంద్రం నుంచి దూసుకొచ్చిన మోర్టార్ షెల్స్ తగిలిన గాయాలతో సురాజ్ కుమార్, కంచన్ కుమారి అనే కొత్త దంపతులతో పాటు వీరి దగ్గరి బంధువు గోవింద్ మంఝి మరణించారు. బుధవారం హోళీ పండుగ కావడంతో కంచన్ కుమారి తన భర్తతో కలిసి సోదరుడి ఇంటికి వచ్చారు. తెల్లవారుజామున అల్పాహారం సిద్ధం చేస్తున్న సమయంలో మోర్టార్ షెల్స్ దూసుకొచ్చాయి. ఈ ఘటనలో మొత్తం ఆరుగురు గాయపడ్డారు. వీరిని గయాలోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సురాజ్ కుమార్, కంచన్ కుమారి, గోవింద్ మంఝి మృతి చెందారు. గీతా కుమారి, రాషో దేవి, పింటు మాంఝి ప్రాణాలతో పోరాడుతున్నారు.

రూ.25,599కే టాటా ఇ-బైక్

న్యూఢిల్లీ : టాటా గ్రూపునకు చెందిన స్ట్రైడర్ కొత్త ఇ-బైక్‌ను ఆవిష్కరించింది. దీని ధరను రూ.31,999గా నిర్ణయించింది. అయితే పరిమిత కాలపు ఆఫర్ కింద 20 శాతం తగ్గింపునతో రూ.25,5999కు అందిస్తున్నట్లు వెల్లడించింది. ఛార్జింగ్, పెడల్ హైబ్రిడ్ మోడల్‌తో రూపొందించిన ఈ బైకును ఒక్క సారి ఛార్జింగ్ చేస్తే 40 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుందని తెలిపింది. గరిష్టంగా గంటకు 25 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందని పేర్కొంది. దీన్ని స్ట్రైడర్ వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవచ్చని తెలిపింది.

ఆర్థిక స్వేచ్ఛకు దూరం..

- స్వంత సంపాదన ఉన్నా..'సాధికారత' లేదు : ఇండియా లెండ్స్ సర్వే
- శ్రామిక మహిళల్లో 90 శాతం మంది ఇంటి కోసమే ఖర్చు..



న్యూఢిల్లీ : శ్రామిక మహిళల ఆర్థిక నిర్ణయాల్లో పురుషాధిక్యత బలంగా ఉన్నదని 'ఇండియా లెండ్స్' సర్వే పేర్కొంది. సమాజంలో ఉన్న అడ్డంకులు, సాంప్రదాయాలు దీనికి కారణమని సర్వే అభిప్రాయపడింది. వీటిని ఛేదించి 'శ్రామిక మహిళ' సమాన అవకాశాల్ని అందుకోవాల్సిన సమయం వచ్చిందని తెలిపింది. 90శాతం మంది మహిళలు తమ ఆదాయాల్ని ఇంటి కోసం ఖర్చుచేస్తున్నారని, ఖర్చుల విషయమై నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినప్పుడు 67శాతం మంది భర్త లేదా తండ్రి లేదా సోదరుడిపై ఆధారపడుతున్నారని సర్వేలో తేలింది. తమ ఆదాయంలో 40 నుంచి 50శాతం మొత్తాన్ని ఇంటి కోసం ఖర్చు చేస్తున్నారని సర్వే తెలిపింది. వివిధ నగరాలకు చెందిన శ్రామిక మహిళలతో ఇంటర్వ్యూ జరిపిన 'ఇండియా లెండ్స్' ఈ గణాంకాల్ని విడుదల చేసింది.

శ్రామిక మహిళల్లో దాదాపు సగం మంది సోషల్ మీడియా ద్వారా ఆర్థిక అంశాల్ని నేర్చుకుంటున్నారని, 30శాతం మంది వార్తా కథనాల నుంచి, 20శాతం మంది వర్క్‌షాప్‌లు, సెమినార్‌ల నుంచి నేర్చుకుంటున్నారని సర్వే కనుగొన్నది. శ్రామిక మహిళల్లో మూడింట ఒకవంతు మాత్రమే ఆర్థిక నిర్ణయాలన్నింటిపై నమ్మకంతో ఉన్నారు. "మా సర్వేలో పాల్గొన్న మహిళల్లో 70శాతం మంది ఆదాయాలు రూ.5 లక్షల లోపున్నాయి. రూ.5లక్షల నుంచి రూ.10లక్షల మధ్య ఆదాయం గలవారు 23శాతం మంది ఉన్నారు. వీరంతా తమ ఆదాయంలో గరిష్ట భాగాన్ని ఇంటికోసం వినియోగిస్తున్నారు. అయినప్పటికీ 67శాతం మంది మహిళలు ఆర్థిక నిర్ణయాల్లో సాధికారతను కలిగిలేరు. ఆర్థిక అవసరాల కోసం భర్త లేదా తండ్రి లేదా సోదరుడిపై ఆధారపడుతున్నారు" అని నివేదిక పేర్కొంది.

ఆర్థిక నిర్ణయాలు తీసుకోవటంలో తమపై ఎవరి ప్రభావమూ లేదని 22శాతం మంది మహిళలు చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామివేత్తలుగా మారాలని 25శాతం మంది తమ అకాంక్షను వ్యక్తం చేశారు. వృత్తిపరంగా మరింత ఎదగాలని, ఇందుకోసం తమ వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని మరో 25శాతం మంది చెప్పారు. తమ సర్వేపై 'ఇండియాలెండ్స్' సీఈవో గౌరవ్ చోప్రా మాట్లాడుతూ, "మహిళలు తమ ఆర్థిక వ్యవహారాలను వారే చూసుకొనేలా సాధికారత కల్పించడం కేవలం నైతిక అవసరం మాత్రమే కాదు, ఆర్థిక అవసరం కూడా. సమాజంగా మనం సంప్రదాయ అడ్డంకులను ఛేదించి, అందరికీ సమాన అవకాశాలను కల్పించాల్సిన సమయం ఇది' అని చెప్పారు. నేడు ప్రతి ఇంటిలోని మహిళా ఆర్థిక అంశాల్ని తెలుసుకోవటంపై ఆసక్తితో ఉన్నారని అన్నారు.

బిజెపి ఎమ్మెల్యేకు జెట్ వేగంతో ముందస్తు బెయిలా?

- విఐపిలయితే రాత్రికి రాత్రే విచారణ
- విరూపాక్షప్ప వ్యవహారంపై న్యాయవాదుల విస్మయం
- సిజెఐ చంద్రచూడ్‌కు లేఖ

బెంగళూరు : నోట్ల గుట్టలతో అడ్డంగా దొరికిపోయిన కర్ణాటక బిజెపి ఎమ్మెల్యే విరూపాక్షప్పకు జెట్ వేగంతో ముందస్తు బెయిల్ లభించడంపై న్యాయ కోవిధులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సామాన్యుల ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ జాప్యం సర్వసాధారణమైపోగా, విఐపిల విషయంలో మాత్రమే రాత్రికి రాత్రే విచారణ ఎలా సాధ్యమవుతోందని, ఇది న్యాయ వ్యవస్థపై సామాన్యులకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది కదా అని ధర్మ సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. లంచం తీసుకుంటూ బిజెపి ఎమ్మెల్యే విరూపాక్షప్ప పుత్రరత్నం రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోవడంతో దర్యాప్తు అధికారులు విరూపాక్షప్ప నివాసంలో సోదాలు జరపగా రూ.ఆరు కోట్లకు పైగా నగదు పట్టుబడిన సంగతి విదితమే. ఈ కేసులో ఆయనను ప్రధాన నిందితుడి (ఎ1)గా చేర్చడంతో విరూపాక్షప్ప పరారవ్వడం, ఆ తర్వాత ఆఘమేఘాల మీద ముందస్తు బెయిల్ లభించడం, ఆ తర్వాత ఆయనను బిజెపి కార్యాకర్తలు బాజాభజీంత్రలతో ఘనంగా ఊరేగించడం వివాదస్పదమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లంచం కేసులో ఎ1గా ఉన్న విరూపాక్షప్పకు సంబంధించిన ముందస్తు బెయిల్ పిటిషన్ త్వరితంగా విచారణకు రావడం, ఆ తర్వాత బెయిల్ మంజూరు కావడంపై కర్ణాటక న్యాయవాదుల సంఘం బుధవారం నాడు విస్మయం వ్యక్తం చేసింది. ఇదే విషయంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్‌కు సంఘం అధ్యక్షులు వివేక్ సుబ్బారెడ్డి, ప్రధానకార్యదర్శి టిజి రవి లేఖ రాశారు. విఐపిలకు సంబంధించిన అంశాలు రాత్రికి రాత్రే విచారణకు రావడాన్ని ప్రధానంగా ప్రస్తావించిన న్యాయవాద సంఘం.. అందరికీ సమన్యాయం ఉండాలని విన్నవించారు. 'కర్ణాటక హైకోర్టులో ముందస్తు బెయిల్ వంటి కొత్త అంశాలకు సంబంధించిన పిటిషన్లు విచారణకు వచ్చేందుకు చాలా రోజులు, కొన్ని వారాలు పడుతుంది. కానీ, విఐపిల విషయాల్లో మాత్రం ఇవి రాత్రికి రాత్రే విచారణకు వస్తాయి. సామాన్యులకు న్యాయవ్యవస్థపై విశ్వాసం కోల్పోయేందుకు ఈ తరహా సంఘటనలు దారి తీస్తాయి. ఎమ్మెల్యేను కూడా సాధారణ పౌరుడి మాదిరిగానే చూడాలి' అని చంద్రచూడ్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

సిసోడియాను బేషరతుగా విడుదల చేయాలి

- ప్రధానికి స్టాలిన్ లేఖ



చెన్నై : మద్యం కేసులో అరెస్టు చేసిన ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను తక్షణమే బేషరతుగా విడుదల చేయడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మోడికి ఆయన లేఖ రాసారు. గవర్నర్ కార్యాలయాలతో సహా రాజ్యాంగ కార్యాలయాలు, దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయలేవని లేఖలో విమర్శించారు. సిసోడియాను అరెస్టు చేసిన రోజు బిజెపి పాలనలో న్యాయ ప్రక్రియను భయపెట్టిన బ్లాక్ డేగా గుర్తుంటుందని తెలిపారు. అబద్ధపు ఆరోపణలతో మనీష్ సిసోడియాను అరెస్టు చేసిన తీరుకు చాలా అన్యాయంగా ఉందన్నారు. కేంద్రంలోని అధికార పార్టీ సంతృప్తి కోసం న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేసినట్లు కనిపిస్తోందని స్టాలిన్ విమర్శించారు. గత తొమ్మిదేళ్లలో దర్యాప్తు సంస్థల స్వతంత్ర ప్రతిపత్తిని దోచుకున్నారని, ఈ సంస్థలను పదేపదే ప్రతిపక్ష పార్టీల రాజకీయ నాయకులపై రాజకీయ ప్రతీకార ఆయుధాలుగా దుర్వినియోగం చేశారని బిజెపిపై స్టాలిన్ విమర్శలు చేశారు. కాగా, సిసోడియాను విడుదల చేయాలని మోడీకి రాసినందుకు స్టాలిన్‌కు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కృతజ్ఞతలు తెలిపారు. 'స్టాలిన్‌కు కృతజ్ఞతలు. మీ మద్దతుకు కృతజ్ఞతతో ఉంటాం' అని కేజ్రీవాల్ ట్వీట్ చేశారు.

అత్యంత దయనీయ స్థితిలో భారత్

- రాహుల్‌గాంధీతో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త కుమార్తె ఆవేదన

న్యూఢిల్లీ : భారత్‌లో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందని ప్రవాస భారతీయులు సైతం ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ బ్రిటన్ పర్యటనకు అనూహ్య స్పందన కనపడుతోంది. సోమవారం లండన్‌లో 'చాతాం హౌస్'లో వివిధ వర్గాలతో కలిసి రాహుల్‌గాంధీ భారత రాజకీయాలపై మాట్లాడారు. మీడియా ప్రముఖులు, ప్రవాస భారతీయులు, ఆయన మద్దతుదారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇందులో పాల్గొన్న ఓ ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త కుమార్తె మాళినీ మెహ్రా భారత్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రస్తుత నా దేశం అత్యంత దయనీయమైన పరిస్థితిలో ఉంది. మా నాన్న ఒకనాడు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త. తన దేశం గురించి గర్వపడేవారు. కానీ నేడు ఆ భావన నా తండ్రిలో లేదు. ప్రస్తుత భారత్‌ను ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. మనదేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి మేమంతా ఏం చేయాలి" అని రాహుల్‌గాంధీని ఆమె ప్రశ్నించారు. ఆమె అభిప్రాయాన్ని స్వాగతిస్తూ రాహుల్‌గాంధీ, "ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు మీకు కృతజ్ఞతలు. ముఖ్యంగా దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితిపై మీరు మాట్లాడారు. అందుకు మిమ్మల్ని అభినందించాలి. మీ అభిప్రాయాన్ని వ్యక్తం చేయటమన్నది చాలా శక్తివంతమైంది. భారత్ కోల్పోయిన ప్రజాస్వామిక విలువల గురించి మీరు మాట్లాడారు" అని అన్నారు.

పురోగతిలో మహిళలు సమాన భాగస్వాములు

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో
మానవాళి పురోగతిలో మహిళలను సమాన భాగస్వాములుగా చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉద్ఘాటించారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా బుధవారం రాష్ట్రపతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో అట్టడుగు స్థాయిలో నిర్ణయాధికార సంస్థల్లో మహిళలకు మంచి ప్రాతినిధ్యం ఉందని, కానీ మనం పైకి వెళ్లే కొద్దీ మహిళల సంఖ్య క్రమంగా తగ్గుతుందని అన్నారు. దేశంలో మహిళల అలుపెరగని స్ఫూర్తిని రాష్ట్రపతి కొనియాడారు. 'ప్రతి స్త్రీ కథ నా కథ' అని పేర్కొంటూ సమాజంలో మహిళల స్థితిగతుల గురించి ముర్ము వివరించారు. '21వ శతాబ్దంలో మహిళలు అన్ని రంగాలలో అనూహ్యమైన పురోగతిని సాధించినప్పటికి, అనేక దేశాలలో ప్రభుత్వాధినేతల స్థాయికి ఇంకా చేరుకోవడం లేదు.' అని ముర్ము అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాష్ట్రపతిగా తాను ఎన్నికకావడం భారత మహిళా సాధికారత ప్రస్తానంలో ఒక భాగం" అని అన్నారు.

శరణార్థులపై బ్రిటన్ ప్రతిపాదన పట్ల యుఎన్‌హెచ్‌ఆర్‌సి ఆందోళన

లండన్ : శరణార్థులను బహిష్కరించే బ్రిటన్ ప్రభుత్వ ప్రతిపాదన పట్ల ఐక్యరాజ్యసమితి హై కమిషనర్ ఫర్ రెఫ్యూజీస్ (యుఎన్‌హెచ్‌సిఆర్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శరణార్థుల వాదనలను కూడా పరిగణనలోకి తీసుకోకుండా ఈ ప్రతిపాదన అమలు చేయడం సరికాదని, ఈ బిల్లుని ఆమోదించినట్లయితే ఆశ్రయం నిషేధంగా పరిగణించబడుతుందని యుఎన్‌హెచ్‌సిఆర్ తెలిపింది. చిన్న పడవలు ఇంగ్లీష్ ఛానల్ దాటకుండా నిరోధించడానికి రిషి సునక్ ప్రభుత్వం వివాదాస్పద కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇది శరణార్థుల రక్షణను పొందే హక్కును నాశనం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం మధ్యాహ్నం యుఎన్‌హెచ్‌సిఆర్ ఒక ప్రకటన విడుదల చేసింది. యుఎన్‌హెచ్‌సిఆర్ ప్రభుత్వం కొత్త అక్రమ వలసల బిల్లు అమల్లోకి వస్తే భద్రత మరియు రక్షణ అవసరమైన శరణార్థుల హక్కులను నిరాకరిస్తుందని పేర్కొంది. ఈ బిల్లు మానవ హక్కుల చట్టాలను ఉల్లంఘించే అవకాశం 50 శాతం కంటే ఎక్కువ ఉందని గతంలో పార్లమెంటులో హోం సెక్రటరీ సుయెల్లా బ్రావెర్‌మాన్ అంగీకరించారు. ఈ బిల్లు ఆశ్రయం కోరడాన్ని నేరంగా పరిగణించడం, నిర్బంధించడం, మరియు బహిష్కరిస్తుంది.

అత్యంత అణచివేత దేశంగా ఆఫ్ఘనిస్తాన్

కాబూల్ : మహిళల, బాలికల హక్కులను కాలరాస్తూ.. తాలిబన్ నేతృత్వంలోని ఆఫ్ఘనిస్తాన్ "ప్రపంచంలో అత్యంత అణచివేత దేశం" గా నిలిచిందని ఐక్యరాజ్యసమితి బుధవారం ప్రకటించింది. ఆఫ్ఘన్ మహిళలను రక్షించాలని అంతర్జాతీయ సమాజానికి పిలుపునిస్తూ.. బుధవారం కాబూల్ వీధిలో సుమారు 20 మంది మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మహిళలు, బాలికలపై గృహనిర్బంధం విధించిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. 2021 ఆగస్టులో ఆఫ్ఘన్‌ను చేజిక్కించుకున్నప్పటి నుండి తాలిబన్ ప్రభుత్వం ఇస్లాం మతం పేరుతో మహిళలు, బాలికలపై అనేక ఆంక్షలు విధిస్తున్న సంగతి తెలిసిందే. ఆఫ్ఘన్ మహిళలు, బాలికలు బయటకు రాకుండా తాలిబన్‌లు పద్ధతి ప్రకారం, ఉద్దేశపూర్వకంగా, క్రమబద్ధంగా చేపడుతున్న చర్యలు బాధకలిగిస్తున్నాయని ఆఫ్ఘనిస్తాన్‌లోని ఐరాస మిషన్ హెడ్ రోజా ఒటున్‌బయేవా పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓ ప్రకటన విడుదల చేశారు. ఆఫ్ఘనిస్తాన్ ప్రపంచంలోని అతిపెద్ద మానవతా, ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటున్న సమయంలో ఈ అణచివేత చర్యలు ఆ దేశాన్నే ప్రమాదంలోకి నెడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 80 శాతం మంది పాఠశాల వయస్సు గల బాలికలు, యువతులు మొత్తంగా 2.5 మిలియన్ల మంది పాఠశాల విద్యకు దూరమయ్యారని యునెస్కో తెలిపింది.

అక్రమంగా ప్రవేశిస్తే మళ్లీ అడుగు పెట్టనివ్వం

బ్రిటన్ ప్రధాని సునాక్



దేశంలో అక్రమంగా ప్రవేశించేవారిని నేరుగా తమతమ స్వదేశాలకు తిప్పి పంపించేస్తామని, మళ్లీ తమ దేశంలో అడుగుపెట్టనివ్వబోమని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ తెలిపారు. అక్రమ మార్గాల ద్వారా చొరబడే వారిని శరణార్థిగా పరిగణించేందుకు కూడా తాము అనుమతించబోమని తెలిపారు. బోట్ల ద్వారా అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్నవారికి అడ్డుకట్ట వేసేందుకు బ్రిటన్ కొత్తగా తీసుకువచ్చిన చట్టవిరుద్ధ వలసల బిల్లుకు సంబంధించిన వివరాలను రిషి బుధవారం మీడియాకు తెలియజేశారు. 'అక్రమంగా బ్రిటన్‌లోకి ప్రవేశిస్తే.. శరణార్థిగా కూడా ఆశ్రయం పొందలేరు. ఆధునిక బానిసత్వ రక్షణ ప్రయోజనాలను కూడా అందుకోలేరు. నకిలీ మానవ హక్కుల దావాలు కూడా వేయలేరు. మొత్తానికి ఇక్కడ ఉండలేరు' అని రిషి వెల్లడించారు. అక్రమంగా బ్రిటన్‌లోకి ప్రవేశించినవారిని నిర్బంధించి.. కొన్ని వారాల్లోనే వారిని సొంత దేశానికి పంపిస్తామని, లేదా అటువంటి వారిని రువాండా వంటి ఇతర దేశాలకు తరలిస్తామని రిషి తెలిపారు. ఒకసారి ఇలా వెనక్కి పంపినవారిని అమెరికా, ఆస్ట్రేలియా తరహాలోనే బ్రిటన్‌లోకి అడుగు పెట్టకుండా నిషేధిస్తామని రిషి చెప్పారు. చిన్న పడవల ద్వారా ఇంగ్లీష్ ఛానల్‌ను దాటుకొని వచ్చే అక్రమ చొరబాట్లకు తాజాగా తీసుకువచ్చిన బిల్లు అడ్డుకట్ట వేస్తుందన్నారు. అక్రమ వలసలను అరికట్టడం తన ప్రాధానాంశాల్లో మొదటిదని చెబుతోన్న రిషి సునాక్.. ఇందుకు సంబంధించిన ముసాయిదా చట్టాన్ని ప్రకటించారు.

జిడిపి మరింత పతనం..!

- మార్చి త్రైమాసికంలో4 శాతమే వృద్ధి
- ఇండియా రేటింగ్స్ అంచనా

న్యూఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థ మరింత మందగించనుందని రేటింగ్ ఎజెన్సీలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చితో ముగియనున్న నాలుగో త్రైమాసికం (క్యూ4)లో భారత వృద్ధి రేటు ఏకంగా 4 శాతానికి పతనం కానుందని ఇండియా రేటింగ్స్ తాజాగా అంచనా వేసింది. పూర్తి ఏడాదికి వృద్ధి 7 శాతానికి మించకపోవచ్చని పేర్కొంది. 2022-23 జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 13.2 శాతం, రెండో త్రైమాసికంలో 6.3 శాతం, మూడో త్రైమాసికంలో 4.4 శాతంగా జిడిపి నమోదయిన విషయం తెలిసిందే. వరుసగా పడిపోతూ వస్తోన్న వృద్ధి ప్రస్తుత మార్చి త్రైమాసికంలోనూ మరింత క్షీణించి 4 శాతానికే పరిమితం కావొచ్చని ఇండియా రేటింగ్స్ అనలిస్ట్ పారస్ జస్రాయి అంచనా వేశారు. 2022-23లో స్థూలంగా 7 శాతంగా ఉండొచ్చన్నారు.

దేశంలో సరుకులకు డిమాండ్ తగ్గనుందని ఆ రేటింగ్ ఎజెన్సీ పేర్కొంది. అంతర్జాతీయ మందగమనానికి తోడు ఎగుమతుల పతనం, కఠిన ద్రవ్య పరపతి విధానంతో రుణాల జారీలోనూ తగ్గుదల చోటు చేసుకోవచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం త్రైమాసికాల్లో మందగించిన తయారీ రంగం గణంకాలను గుర్తు చేసింది. ఉత్తరాదిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు గోదుమల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం చూపొచ్చని పేర్కొంది. ఇది వ్యవసాయ ఉత్పత్తిని ప్రభావితం చేయడమే కాకుండా, కరోనా నుండి ఒత్తిడిలో ఉన్న గ్రామీణ డిమాండ్‌పై మరింత ప్రతికూల ప్రభావం చూపడంతో పాటుగా ద్రవ్యోల్బణం పెరుగొచ్చని జస్రాయ్ విశ్లేషించారు.

ADITYA BIRLA CAPITAL PROTECTING INVESTING FINANCING ADVISING
ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్ ఆఫీస్: ఇండియన్ రెయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్- 362266బ్రాంచ్ అడ్రస్: 3వ అంతస్తు, 40-1-52ఎ, కెబిసిఎల్ భవనం హెడిఎఫ్‌సి బ్యాంక్ ఎదురు, బెంజ్ సర్కిల్ వద్ద, ఎమ్‌జి రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010.

అనుబంధం IV (సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, యొక్క రూల్ 8(1)చూడండి)
స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ సెక్షన్ 13(12) రూల్ 3 తో చదువుతూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధనల ప్రకారం, 22.11.2022 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. పిలువబడిన రుణగ్రహీతలు, శెనగపతి సోమ శేఖర్, శనగపతి కుమార్ స్వామి, శెనగపతి ధనలక్ష్మి, సోమ శేఖర్ కాంట్రాక్ట్ వర్క్స్, శెనగపతి కుమార్ స్వామి అండ్ శెనగపతి ధనలక్ష్మి, నోటీలో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి రూ॥ 20,08,498/- (ఇరవై లక్షల ఎనిమిది వేల నాలుగు వందల తొంబై ఎనిమిది రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని తెలపడమైనది.
మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా అధీకృత అధికారి అతని అధికారాలను నిర్ణయించి అధ్యాయనం చేస్తూ రూల్ 8 చదువుతూ సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన ఆస్థిని 07 మార్చి, 2023వ తేదీన దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకున్నాడు.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు రూ॥ 20,08,498/- (ఇరవై లక్షల ఎనిమిది వేల నాలుగు వందల తొంబై ఎనిమిది రూపాయలు మాత్రమే) దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

స్థిరాస్తి యొక్క వివరణ
ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, నందిగామ రిజిస్ట్రేషన్ ఉపజిల్లా, నందిగామ నాగర పంచాయతీ ఏరియా, నందిగామ మండలం, నందిగామ టౌన్ ఆర్.ఎస్.నం.834/3 వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ 1వ అంతస్తులో ఫ్లాట్ నం.101, బి బ్లాక్, ఫ్లాట్ యొక్క మొత్తం కొలిచే 900 చ.అడుగులు. అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి వాటా పరిధిలో 17 చ.గజాలు. బయటకు 1161.6 చ.గజాలు. "ట్రెండ్‌సెట్ టవర్స్" పేరుతో ఉన్న భవనం ఏరియా మొత్తం కొలిచే 730 చ.అడుగులు., మరియు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై.

తేది: 07.03.2023,
ప్రదేశం: నందిగామ.
ఆధీకృత అధికారి,
ఆదిత్యబిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)
IDFC FIRST Bank
CIN : L65110TN2014PLC097792
రిజిష్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
TEL: +91 44 4564 4000 | FAX: +91 44 4564 4022.

అనుబంధం 4 (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటప (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది)** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది **19.10.2022** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు **1. రాణి దరిసి, 2. బాలాజీ పేపర్ ట్రేడర్స్, 3. వరప్రసాద్ రావు దరిసి** అనువారిని సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **19.10.2022 నాటికి రూ.47,45,011.91 పైసలు (రూపాయలు నలభై ఏడు లక్షల నలభై ఐదు వేల పదకొండు మరియు తొంబై ఒక పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటెరెస్టు (ఎన్ఫోర్సుమెంటు) రూల్సు, 2002 యొక్క రూలు 8తో చదువబడే చట్టం యొక్క సెక్షను 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **06 మార్చి, 2023 న భౌతికంగా స్వాధీనంచేసుకున్నారు.**
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది)**నకు **19.10.2022 నాటికి రూ.47,45,011.91 పైసలు (రూపాయలు నలభై ఏడు లక్షల నలభై ఐదు వేల పదకొండు మరియు తొంబై ఒక పైసలు మాత్రమే)**లను చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డు అసెట్సును విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షను 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ
కృష్ణా జిల్లా, ఎస్.ఆర్.ఓ ఇబ్రహీంపట్నం యొక్క ప్రస్తుత పరిధిల్లో గొల్లపుడి గ్రామం& గ్రామపంచాయతిలో గల ఆర్.ఎస్.నం.419/1లో ప్లాట్ నం.159, 160 తో 350.0చ.గ.లు లేదా 292.705చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ నివాసిత సైటు యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు: కూచర్లపాటి వరలక్ష్మికి చెందిన ల్యాండ్-70అ.లు, పడమర: 33.0"అ.ల వెడల్పు రోడ్డు-69అ.లు, ఉత్తరం: ఆర్.ఎస్.నం.420 కు చెందిన ల్యాండ్ 45.3అ.లు, దక్షిణం: తూనుగుంట్ల కనక దుర్గకు చెందిన ల్యాండ్-45.3అ.లు.**

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)
తేది: 06 మార్చి, 2023
ప్రదేశం: విజయవాడ
రుణ ఖాతా నం.18066063 & 33818568.

यूनियन बैंक ऑफ इंडिया **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
भारत सरकार का उपक्रम A Government of India Undertaking
ఇబ్రహీంపట్నం బ్రాంచి : ఇబ్రహీంపట్నం, ఎన్‌టిఆర్ జిల్లా,

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇబ్రహీంపట్నం బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (2)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : 1) మెస్సర్స్ శ్రీకాకతీయ పేపర్స్ ప్రై.లి., ఆఫీస్ :** డి.నెం. 8-126/1, గీతా మందిరం దగ్గర, రైతుపేట, నందిగామ, కృష్ణా జిల్లా - 521185. **యూనిట్ :** సర్వే నెం. 6/1ఎ, గౌరవరం గ్రామం, జగ్గయ్యపేట మండలం, కృష్ణా జిల్లా - 521175. **2) శ్రీ సూర్యదేవర దుర్గా ప్రసాద్,** తండ్రి : వెంకట కృష్ణమూర్తి (శ్రీ కాకతీయ పేపర్స్ ప్రై.లి. నకు మేనేజింగ్ డైరెక్టర్) ఫ్లాట్ నెం. 502, వెంకటేశ్వర క్లాసిక్, సి.యం. రోడ్డు, రైతుపేట, నందిగామ మండలం, కృష్ణా జిల్లా - 521185 మరియు **3) శ్రీ గుంటుపల్లి వెంకటరావు,** ఫ్లాట్ నెం. 201, వెంకటేశ్వర హైట్స్, 4వ క్రాస్, సి.యం. రోడ్డు, నందిగామ మండలం, కృష్ణా జిల్లా - 521185 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 9,78,41,944/- (అక్షరాలా తొమ్మిది కోట్ల డెబ్బై ఎనిమిది లక్షల నలభై ఒక్క వేయి తొమ్మిది వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)** నోటిసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 04-06-2021**న **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.
ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 9 ప్రకారము **తేది. 01-03-2023** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.
ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 9,78,41,944/- (అక్షరాలా తొమ్మిది కోట్ల డెబ్బై ఎనిమిది లక్షల నలభై ఒక్క వేయి తొమ్మిది వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (నోటీసు తర్వాత రికవరీ చేయబడిన మొత్తాన్ని తీసివేయాలి)
తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు
నివాస గృహం మరియు ఆస్తి యొక్క సమానమైన తనఖా : (సహా తనఖా పెట్టబడిన ఆస్తి యొక్క పూర్తి వివరణ) : 1) శ్రీ కాకతీయ పేపర్స్ ప్రై.లి. పేరిట కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట మండలం, గౌరవరం గ్రామం, ఆర్.ఎస్.నెం. 7/1, 9/1బి, 9/1సి, 9/1ఇ, 9/1ఎఫ్ వద్ద ఎకరా 6.00 సెంట్లు లేదా 29040 చ॥గ॥ల విస్తీర్ణంలోని వ్యవసాయేతర భూమి అందలి ఎసి షీట్ రూఫ్ మరియు చుట్టూ కాంపౌండ్ వాల్‌తో సహా. **హద్దులు : తూర్పు :** పొందూరు వెంకట విశాల్ కి చెందిన ఎకరా 2.51 సెంట్ల విస్తీర్ణం గల భూమి, **పడమర :** మెస్సర్స్ వి.యం.ఎస్. ఫెర్రి అల్లాయిస్ ప్రై.లి.కి చెందిన ఆస్తి, **దక్షిణం :** మారెల్ల పుల్లారెడ్డి మరియు రావూరి శ్రీను మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** డొంక/రోడ్డు.
2) శ్రీ గుంటుపల్లి వెంకటరావు, తండ్రి : జి. సీతారామయ్య గారి పేరిట కృష్ణా జిల్లా, నందిగామ నగర పంచాయితీ & మండలం, రైతుపేట, అసిస్ట్ నెం. 1145011247, దగ్గరి డోర్ నెం. 2-103/1, ఆర్.ఎస్. నెం. 626/1 వద్ద 242 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి నివాస భవనము. **హద్దులు : తూర్పు :** ఆలా వెంకట రామయ్య గారి ఆస్తి, **పడమర :** రోడ్డు, **దక్షిణం :** సయ్యద్ మీరాసాహెబ్ గారి ఆస్తి, **ఉత్తరం :** నల్లబోతు సుబ్బారావు గారి ఆస్తి.
3) శ్రీమతి గుంటుపల్లి శారదాంబ, భర్త : గుంటుపల్లి వెంకటరావుగారి పేరిట కృష్ణా జిల్లా, నందిగామ నగర పంచాయితీ & మండలం, దగ్గరి డోర్ నెం. 21-56/1, ఆర్.ఎస్. నెం. 667/1 వద్ద 141 చ॥గ॥ల విస్తీర్ణంలోని కమర్షియల్ భూమి అందలి ఎసి షీట్ రూఫ్ షెడ్. **హద్దులు : తూర్పు :** మందడపు నారాయణ & ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర :** సయ్యద్ మౌలాలి & ఇతరులకు చెందిన ఆస్తి, **దక్షిణం :** పిన్నబోయిన శ్యామల & ఇతరులకు చెందిన ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు.
4) శ్రీ గుంటుపల్లి శ్రీహర్ష, తండ్రి : జి. వెంకటరావుగారి పేరిట కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామ పంచాయితీ, తొర్రగుంటపాలెం గ్రామం, ఆర్.ఎస్.నెం. 10/1బి, 11/1బి, 10/2 & 17 వద్ద ఎకరా 5.02 సెంట్ల విస్తీర్ణంలోని వ్యవసాయ భూమి. **సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4834/2011 : హద్దులు : తూర్పు :** మద్దాలి శంకరరావు గారి ఆస్తి, **పడమర :** డొంక రోడ్డు, **దక్షిణం :** గుంటుపల్లి శ్రీహర్ష గారి ఆస్తి, **ఉత్తరం :** మద్దాలి శంకరరావు గారి ఆస్తి. **సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4851/2011 : హద్దులు : తూర్పు :** జోగు రోశయ్య గారి ఆస్తి, **పడమర :** డొంక రోడ్డు, **దక్షిణం :** గుంటుపల్లి శ్రీహర్ష గారి ఆస్తి, **ఉత్తరం :** గుంటుపల్లి శ్రీహర్షగారి ఆస్తి, **సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5247/2011 : హద్దులు : తూర్పు :** వెంకటరావు గారి ఆస్తి, **పడమర :** డొంక రోడ్డు, **దక్షిణం :** గుంటుపల్లి వెంకటరావు గారి ఆస్తి, **ఉత్తరం :** గుంటుపల్లి శ్రీహర్ష గారి ఆస్తి,
5) శ్రీ శ్రీసూర్యదేవర వెంకట కృష్ణమూర్తి తండ్రి : ఎస్. లింగయ్య గారి పేరిట గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుజ్జనగుండ్ల, జె.కె.సి కాలేజి వెనుక, ఎస్‌విఎన్ కాలనీ, 4వ లైన్, డోర్ నెం. 3-7-448 (కొత్త), 1-2-67 (పాత), డి.నెం. 240/9 వద్ద 300 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి నివాస భవనం (జి+1). **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు పాసేజ్, **పడమర :** పాటిబండ్ల శేషాద్రినాయుడు గారి ఆస్తి, **దక్షిణం :** విక్రేతలకు చెందిన మిగతా ఆస్తి, **ఉత్తరం :** 40 అ॥ వెడల్పు రోడ్డు.
6) మెస్సర్స్ శ్రీ కాకతీయ పేపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కి చెందిన మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సూర్యదేవర వెంకట దుర్గా ప్రసాద్, తండ్రి : శ్రీ వెంకట కృష్ణమూర్తి గారి పేరిట కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట మండలం, గౌరవరం గ్రామం, డోర్ నెం. 1-3, ఆర్.ఎస్.నెం. 6/1ఏ వద్ద ఎకరా 2.60 సెంట్లు లేదా 12584 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి మెయిన్ ఫ్యాక్టరీ షెడ్ & బాయిలర్ షెడ్ తో కూడిన జి.ఐ. షీట్ రూఫ్ మరియు ఆఫీస్ షెడ్, పవర్ షెడ్ & లేబర్ క్వార్టర్స్ కి చెందిన ఎసి షీట్ రూఫ్. **హద్దులు : ఉత్తరం :** డొంక, **దక్షిణం :** యం.ఎస్.ఎన్. మూర్తి గారి భూమి, **తూర్పు :** యం. వీరభద్రరావు గారి భూమి, **పడమర :** బాలాజీ ప్యాకింగ్ ప్రొడక్ట్స్ కి చెందిన ప్లాంట్.

తేది : 01-03-2023
స్థలం : ఇబ్రహీంపట్నం
సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



చిన్నారి



మీకోసం

కాలిన మచ్చలపై తేనె రాస్తూ వుంటే త్వరగా నయమవుతాయి.

జీవన సౌరభం

గెలిచిన వాడు ఆనందంగా ఉంటాడు. ఓడినవాడు విచారంగా ఉంటాడు. అవి రెండూ శాశ్వతం కాదని తెలిసినవాడు నిత్యం సంతోషంగా ఉంటాడు.

JEEVANA జీవన the family

రైలు కూత వెనుక ఎంతో అర్థం



పిల్లలూ! మీకు రైల్లో ప్రయాణం అంటే ఇష్టం కదా! మరి రైలు కూత రకరకాలుగా వినిపిస్తుంది. ఒకే ట్రాక్‌పై ఒకే దిశలో వెళుతున్నప్పటికీ ఎందుకు అది హారన్ మోగిస్తుందో తెలుసా?

మరీ ఆ విషయాలు ఈ రోజు తెలుసుకుందాం!


డ్రైవర్ చిన్నగా విజిల్ ఊదినప్పుడు అతనికి ఇతర ఇంజన్ల నుంచి ఎటువంటి సహాయం అవసరం లేదని అర్థం.

రెండు చిన్నగా విజిల్ వేస్తే అతను రైలును ప్రారంభించే ముందు వెనుక కంపార్టుమెంట్‌లో కూర్చున్న గార్డు నుంచి సిగ్నల్ అడుగుతున్నాడని అర్థం.

మొదటగా చిన్నగా, తర్వాత గట్టిగా హారన్ మోగించినప్పుడు డ్రైవర్‌కు వెనుక ఉన్న ఇంజిన్ నుంచి కొంత సహాయం కావాలని అర్థం.

మొదట పెద్దగా, తరువాత చిన్నగా హారన్ చేసినప్పుడు రైలు డ్రైవర్ బ్రేక్ విడుదల చేయమని తన గార్డుకు సూచిస్తున్నట్లు అర్థం. దీంతో పాటు రైలు సైడింగ్‌లో తిరిగి వచ్చినా తరువాత ప్రధాన లైన్ క్లియర్ చేయబడిందని డ్రైవర్ సూచిస్తాడు.

- మూడు చిన్న విజిల్స్ వేసినప్పుడు రైలు ఇంజన్ ముందు మార్గం లేదని అర్థం. అందుకు వెనుక, ముందు స్టేషన్ గార్డుతో మాట్లాడి, సహాయం కోరుతున్నట్లు అర్థం.
- నాలుగు చిన్న హారన్‌లు వేస్తే రైలు సాంకేతిక సమస్యలు ఉన్నాయని అర్థం వెనక భాగం జాగ్రత్త అని సూచన.
- మొదట రెండు పెద్ద హారన్లు, తరువాత రెండు చిన్న హారన్లు వస్తే- రైలు డ్రైవర్ గార్డును పిలుస్తున్నట్లు అర్థం.
- ఒకసారి చిన్నగా, కొద్దిసేపు తరువాత మళ్లీ చిన్న హారన్ చేస్తే రైలు డ్రైవర్, గార్డు నుంచి టోకెన్ డిమాండ్ చేస్తున్నాడని అర్థం.
- సుదీర్ఘమైన హారన్ కొడితే రైలు సొరంగం మార్గం గుండా వెళ్లుతుందని అర్థం. సంబంధిత స్టేషన్‌కు సిగ్నల్ ఇస్తూ.. వేగంగా వెళ్లుతుంది. దీనిని త్రూ పాస్ అని అంటారు.
- మొదట చిన్న హారన్, తరువాత ఒక పెద్ద హారన్ చేస్తే ప్రయాణికులు చైన్ లాగినప్పుడు లేదా కాపాలాదారుడు రైలును ఆపడానికి ప్రయత్నించినప్పుడు ఇటువంటి హారన్ వినిపిస్తుంది.
- డ్రైవర్ నిరంతరం చిన్న హారన్ వేస్తుంటే.. అతనికి స్పష్టమైన మార్గం కనిపించడం లేదని, రైలు ముందు ప్రమాదం ఉండవచ్చు అని అర్థం. ఈ హారన్ వెనుక ఉన్న అర్థం తెలియడం వల్ల ప్రయాణికులు అప్రమత్తంగా ఉండొచ్చు.



బొమ్మ గీయండి!

చిన్నారులూ , ఈ రోజు మీకు ఎంతో ఇష్టమైన రాకెట్ బొమ్మ గీయడం నేర్చుకుందాం. ఈ బొమ్మలో ఇచ్చిన అంకెలు ఆధారంగా బొమ్మ గీయండి.

నేను గీసిన బొమ్మ



నేను గీసిన బొమ్మ
వి. నందకిశోర్,
7వ తరగతి,
జడ్. పి. ఉన్నతపాఠశాల,
మైదుకూరు, కడప జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆటపాటలతో సైన్సు పాఠాలు

పిల్లలకు కష్టమైన సబ్జెకులు ఏవీ? అంటే ముందు చెప్పేది లెక్కలు. ఆ తర్వాత సైన్సు అంటారు. టీచర్లు ఓర్పు వహించి అర్థమయ్యే రీతిలో చెబితే పిల్లలకు గుర్తుండిపోతాయి. సైన్సు టీచర్ మైథిలి అదే చేస్తున్నారు. తాను చెబుతున్న సైన్సు పాఠాలను ప్రయోగాత్మకంగానే కాదు, కథలుగా, సినిమా పాటలు, సంగీతం జోడించి రకరకాల వినూత్న రీతిలో బోధిస్తారు. తన విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తయారుచేయాలన్న పట్టుదలే ఆమెను సృజనాత్మకంగా ఆలోచింపజేస్తోంది.



తయారుచేసిన సైన్స్ ప్రాజెక్ట్ పరికరాలతో విద్యార్థులు, మైథిలీ టీచర్

తమిళనాడులో పుదుక్కోట్టైకు చెందిన మైథిలి ఎమ్మెస్సీ, ఎంఇడి, ఎంఫిల్ చేశారు. ఆమెకు సైన్సు, విజ్ఞానంతో కూడిన అంశాలు అంటే ఎంతో ఇష్టం. ఎంఎస్సీ కెమిస్ట్రీ కష్టపడి చదివి, ప్రభుత్వ ఉద్యోగం సంపాదించారు. తొలుత తొమ్మిదేళ్ల క్రితం కమ్మంగాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆమె పాఠశాలకు వెళ్లడం మొదలు పెట్టిన తర్వాత నుంచి ఆ గదుల రూపురేఖలు మారాయి. సైన్సు ప్రయోగ బొమ్మలు, పరికరాలతో ఆ గది ఆకర్షణీయంగా మారింది. సంక్లిష్టమైన పాఠాలను సినిమా పాటలను, సంగీతాన్ని జోడించి చెప్పటం మొదలు పెట్టారు. ఘన పదార్థాలు, వాయువులు, ద్రవాలు, సంక్లిష్టమైన శాస్త్రీయ సిద్ధాంతాలు వాటికి తగిన విధంగా సంగీతం వినిపిస్తున్నారు. లయబద్ధమైన పాటలను పాడే సంగీత తరగతిలాగా ఆమె క్లాస్ ధ్వనిస్తుంది. పిల్లల్లో ఈ మార్పుకు ఆమె రెండేళ్ళు కష్టపడ్డారు. ఎంతో సహనంతో పాఠాలను బోధించారు. తక్కువ సమయంలోనే ఆమెకు పిల్లలు దగ్గరయ్యారు. సైన్సు విషయాలను తెలుసుకోవడానికి ఉత్సాహం కనబరుస్తున్నారు.

తరగతిలో వెనకబడిన పిల్లల పట్ల మైథిలి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. అర్థంకాని అంశాలను వారికి వివరంగా అర్థం అయ్యేంత వరకూ చెబుతారు. పరికరాలను తీసుకొచ్చి అందరి చేత చేయించేవారు. వారిని పాఠ్యాంశంలో నిమగ్నం చేయడానికి ముందు రోజే తాను బోధించే పాఠాన్ని చదువుకొని రమ్మని చెప్పేవారు. దాంతో విద్యార్థులకు ఆ పాఠం పట్ల కొంత అవగాహన వస్తుంది. ఈ పద్ధతి వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడింది. ఇచ్చిన హోంవర్క్ చేసుకురావడం, టైంకు స్కూలుకు రావడం చేసేవారు.

సృజనాత్మకంగా పిల్లలు

ప్రపంచం మొత్తం సైన్సుతో నడుస్తుందని నమ్మిన మైథిలీ పాఠాలు బోధించడంలోనూ వినూత్న పద్ధతులు అనుసరిస్తారు. పిల్లలూ సృజనాత్మకంగా ఆలోచించేలా ప్రోత్సహిస్తారు. ఆమె ఆధ్వర్యంలో పిల్లలు ఎన్నో ప్రాజెక్టులు చేశారు. పరికరాలూ తయారుచేశారు. అది చూసి ఆమె విద్యార్థులను సైన్సు పోటీలకు సన్నద్ధం చేశారు. కదిలే సోలార్ ప్యానెల్, ప్లాస్టిక్‌లను ఉపయోగించే బ్లూటూత్ స్పీకర్, హార్ట్‌బీట్ మానిటరింగ్ సిస్టమ్, సముద్ర అలల నుంచి విద్యుత్ ఉత్పత్తి, పేపర్ రీసైక్లింగ్ మెషీన్‌తో సహా అనేక ప్రాజెక్టులను చేశారు. 2018లో ఇలాంటి ప్రాజెక్టులు రూపొందించి, ఎనిమిది మంది విద్యార్థులు బహుమతులు పొందారు. అప్పటి నుంచి మైథిలికీ ఇన్‌స్పైర్ అవార్డులు ప్రతి సంవత్సరమూ వస్తున్నాయి.

పిల్లలు ఉత్సాహపడేలా తానూ కొత్త ప్రాజెక్టులు చేశారు. ఇయర్‌బడ్స్‌తో అస్థిపంజరం మోడల్, అయస్కాంతం, ఇనుముతో జీర్ణక్రియ వ్యవస్థ, సౌర వ్యవస్థను ఒకచోట చేర్చే మెర్జ్ క్యూబ్ వంటి అనేక ప్రాజెక్టులను రూపొందించారు. దాంతో ఇన్నోవేటివ్ టీచర్ అవార్డును తమిళనాడు ప్రభుత్వం అందించి అభినందించింది. ఆ తర్వాత డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అవార్డు (డ్రీమ్ టీచర్), ఇన్నోవేటివ్ ఉమెన్ అచీవర్, బెస్ట్ ఎగ్జిబిటర్ అవార్డులను 2021లో అందుకుంది.

లాక్‌డౌన్ సమయంలోనూ ...

కరోనా వైరస్ వచ్చి ప్రతిఒక్కరూ ఇళ్లకు పరిమితి అయిన రోజుల్లోనూ మైథిలి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పాఠాలను బోధించారు. పిల్లలు నిరుత్సాహపడకుండా సైన్సు ప్రయోగాల వైపు మళ్లించారు ప్లాస్టిక్ వ్యతిరేక అవగాహన ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి, దుకాణాలకు వెళ్లి తన సొంత ఖర్చుతో గుడ్డ సంచులను అందించారు. ఆమె ఇచ్చిన శిక్షణతో విద్యార్థులు నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష రాసి, స్కాలర్‌షిప్‌ను పొందుతున్నారు. 2020 డిసెంబర్‌లో ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్-గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ఈవెంట్‌లో 23 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లల్లో ఈ అభివృద్ధిని చూసి తల్లిదండ్రులు, తోటి టీచర్లు మైథిలీని అభినందిస్తున్నారు. 'రామన్ ఎఫెక్ట్‌ని కనుగొన్నందుకు గుర్తుగా ఫిబ్రవరి 28ని నేషనల్ సైన్స్ డేగా జరుపుకుంటున్నాం. నా విద్యార్థులు ఆ స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నా' అంటారు మైథిలీ టీచర్.

'నేను చేసిన ప్రాజెక్టు వల్ల సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికయ్యాను. దానికి కారణం మా మైథిలీ టీచర్.

పి. బాలమురుగన్, 8వ తరగతి, కమ్మంగాడు పాఠశాల.

మైథిలీ టీచర్ మొదట పాఠానికి సంబంధించిన ఓ కథను చెబుతుంది. ఆ తర్వాత అసలు విషయానికి వెళుతుంది. ఆమె పాటలూ పాడుతుంది. ఆ పాటల వల్ల ముఖ్యమైన అంశాలను గుర్తుంచుకోవడానికి సహాయపడుతుంది. అలా మా ఆసక్తిని సైన్స్ వైపు మళ్లించింది. అదే మా అందరినీ సైన్స్ పోటీల్లో పాల్గొనే చేస్తోంది.

అభినయ, విద్యార్థి.



పిల్లలు గీసిన సైన్స్ బొమ్మలు, మైథిలీ టీచర్

రాజధాని భూములమ్మితే ఊరుకోం

కళ్లకు నల్ల రిబ్బన్లతో రాజధాని మహిళా రైతుల నిరసన



తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో కళ్లకు నల్లరిబ్బన్లతో నిరసన తెలుపుతున్న మహిళా రైతులు

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

భూములను అమ్మే హక్కు ప్రభుత్వానికి లేదని, రాజధానిలో ఒక్క ఎకరం అమ్మినా ఊరు కునేది లేదని తుళ్లూరు రైతులు హెచ్చరించారు. రాజధాని నిర్మాణం, అభివృద్ధికి మాత్రమే భూములను వినియోగించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు రాజధాని ప్రాంతం తుళ్లూరులోని రైతు దీక్షా శిబిరంలో రాజధాని మహిళా రైతులు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని ప్రభుత్వంపై నిరసన తెలిపారు. రాజధానిని విశాఖకు మార్చుతున్నామని పదే పదే ప్రకటించడం, రైతులిచ్చిన భూములను అమ్మకానికి పెట్టడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతేనని ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు, మహిళలు, వ్యవసాయ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారంతో 1177వ రోజుకు చేరాయి. సిఆర్‌డిఎ పరిధిలోని నవులూరు సమీపంలోని బైపాస్ రోడ్డు పక్కన పదెకరాలు, దొండపాడు దగ్గర పిచికలపాలెం వద్ద నాలుగెకరాలను ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని, నవులూరు దగ్గర ఎకరా భూమి ధర రూ ఐదు కోట్ల 94 లక్షల 50 వేలు, పిచికలపాలెం దగ్గర రూ.ఐదు కోట్ల 41 లక్షల 4 వేల 400గా ధర నిర్ణయించింది.

ప్రభుత్వ నిర్ణయంపై రాజధాని రైతులు, మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రైతు కాటా అప్పారావు, మరికొందరు మహిళా రైతులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అమరావతి రాజ ధానిపై విషం చిమ్ముతూనే ఉందని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు కూడా రైతులను ఆవేదనకు గురిచేసిందని అన్నారు. మూడేళ్లుగా రైతులు మానసిక వేదనతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని, అనేక మంది చనిపోయారని, అయినా ప్రభుత్వానికి జాలి, దయ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. తుళ్లూరు, అనంతవరం, నెక్కల్లు, వెలగపూడి, వెంకటపాలెం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి. అమరావతి వెలుగు కార్య క్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించారు.

షర్మిల మౌనదీక్ష అరెస్టు, విడుదల



ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

మహిళలపై లైంగిక దాడులకు నిరసనగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌లోగల రాణి రుద్రమదేవి విగ్రహం వద్ద వైఎస్ఆర్‌టిపి అధ్యక్షులు వైఎస్ షర్మిల బుధవారం మౌనదీక్ష చేపట్టారు. దీక్షకు అనుమతి లేదంటూ పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారికి, షర్మిలకు మధ్య వాగ్వాదం జరిగింది. షర్మిలను పోలీసులు అరెస్టు చేసి బొల్లారం స్టేషన్‌కు తరలించారు. అనంతరం విడిచిపెట్టారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె కవితకు తప్ప, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. కవిత మహిళ అయి ఉండి లిక్కర్ స్కామ్ చేశారని ఆరోపించారు. బతుకమ్మ ముసుగులో కవిత స్కాములకు పాల్పడ్డారని విమర్శించారు. బిఆర్ఎస్‌లో మహిళలకు రిజర్వేషన్ ఉందా? అని ప్రశ్నించారు. మహిళా సమస్యలపై ముఖ్యమంత్రి సమీక్షించాలని షర్మిల డిమాండ్ చేశారు.

సచివాలయాల్లో 13,995 ఖాళీలు

- అత్యధికంగా పశుసంవర్ధక శాఖలోనే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో భారీగా ఖాళీలు నెలకొన్నాయి. తాజాగా 13,995 ఖాళీలున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిల్లో కొన్ని శాఖలు మినహా మిగిలిన వాటిని భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని భావిస్తోంది. సచివాలయాలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలపైనా దృష్టి సారిస్తోంది. ఈ మేరకు అన్ని శాఖలకూ ప్రభుత్వం స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖాళీల్లో అధికంగా పశుసంవర్ధక శాఖలోనే కనిపిస్తున్నాయి. ఈ శాఖలో 4,765 పశుసంవర్ధక సహాయకుల ఖాళీలు ఉండగా, విద్యుత్‌శాఖలో గ్రేడ్-2 ఖాళీలు 1,127 ఉన్నట్లు తేలింది. ఉద్యానవన సహాయకుల పోస్టులు 1,496, గ్రేడ్-3 మహిళా పోలీస్ పోస్టులు 1092, గ్రామ సర్వేయర్ సహాయకుల పోస్టులు 1,027 ఖాళీగా ఉన్నాయి.

పలు శాఖల్లో ఖాళీల వివరాలు

విభాగం	ఖాళీలు
పశుసంవర్ధక అసిస్టెంట్	4,765
ఉద్యానవన అసిస్టెంట్	1,496
ఎనర్జీ అసిస్టెంట్	1,127
మహిళా పోలీస్	1,092
గ్రామ సర్వేయర్ అసిస్టెంట్	1,027
ఇంజినీరింగ్ అసిస్టెంట్	982
పంచాయతీ అసిస్టెంట్	731
సంక్షేమ-విద్య అసిస్టెంట్	543
వార్డు సౌకర్యాల అసిస్టెంట్	459
వార్డు ప్లానింగ్ సెక్రటరీ	436

మొత్తం ఖాళీల్లో ఏవి అవసరమున్నాయి, వేటిని త్వరగా భర్తీ చేయాలి, ఎందులో తదుపరి నియామకాలు అవసరం లేదన్నదానిపైనా ప్రభుత్వం ఒక అంచనాకు వచ్చినట్లు తెలిసింది. మహిళా పోలీస్, గ్రామ సర్వేయర్ సహాయకు లు, మున్సిపల్, పట్టణాభి వృద్ధి శాఖ పరిధిలోకి వచ్చే వార్డు సౌకర్యాల కార్యద ర్శులు, ప్లానింగ్, రెగ్యులేటరీ కార్యదర్శి, పారిశుధ్యం, పర్యావరణం, విద్య, వార్డు పాలన, వార్డు సంక్షేమానికి సంబంధించిన కార్యదర్శుల పోస్టుల ఖాళీలను భర్తీ చేయరాదని ప్రాథమికంగా నిర్ణయించారు. ఇటువంటి ఖాళీలే 3,905 వరకు ఉన్నట్లు తేలింది. మరికొన్ని పోస్టులను స్థానిక భౌగోళిక అంశాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత భర్తీ చేయాలని నిర్ణయించారు.

జాబ్ చార్టు లేని పోస్టులు

దాదాపు ఎనిమిది కీలక శాఖల్లో గ్రామ, వార్డు సచివాయాల్లో పోస్టులకు ఇంకా జాబ్ చార్టు కూడా ఖరారు కాలేదు. ఇవి ఆయా శాఖల ఉన్నతాధికారుల వద్దనే పెండింగ్‌లో ఉన్నట్లు తేలింది. సాంఘిక సంక్షేమశాఖ పరిధిలోని సంక్షేమం - విద్య సహాయకులను ఎలా వినియోగించుకోవాలో నిర్ణయించుకోలేక, అంతర్ శాఖలతో ఒక కమిటీ వేశారు. ఈ కమిటీ నివేదిక రాకపోవడంతో వారికి జాబ్ చార్టు ఖరారు చేయలేదు. వ్యవసాయం, ఉద్యానవనం, విద్యుత్, అంగన్వాడీ పోస్టుల జాబ్ చార్టు అంశం ఆయా శాఖాధిపతుల వద్దనే ఇంకా పెండింగ్‌లో ఉండగా, పట్టు శాఖకు సంబంధించి ఆ శాఖ మంత్రి వద్దనే పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

అటు డంక్లే... ఇటు హార్లీన్...

బెంగళూరుపై 11 పరుగుల తేడాతో గుజరాత్ గెలుపు



ముంబయి: మహిళల ప్రీమియర్ లీగ్ గుజరాత్ జెయింట్ బోణీ కొట్టింది. వరుసగా రెండు మ్యాచుల్లో ఓడిన గుజరాత్ జట్టు.. బుధవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. గుజరాత్ నిర్దేశించిన 202 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో బెంగళూరు జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 190పరుగులే చేయగల్గింది. దీంతో బెంగళూరు జట్టు ఈ టోర్నమెంట్‌లో ఆడిన మూడు మ్యాచుల్లోనూ ఓటమిపాలైంది. టాస్ తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జట్టులో సోఫియా డంక్లే, హర్లీన్ డియోల్ ఆకాశమే భాగంగా హద్దుగా చెలరేగారు. ఓపెనర్ మేఘన(8) నిరాశపరిచినా.. మరో ఓపెనర్ సోఫియా డంక్లీ, హర్లీన్ డియెల్ అర్ధసెంచరీలతో మెరిసారు. దీంతో గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 201పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. డంక్లే (65; 28బంతుల్లో 11ఫోర్లు, 3సిక్సర్లు) క్రీజులో ఉన్నంత సేపు బౌండరీలతో విధ్వంసం సృష్టించింది. హర్లీన్ డియోల్ (67; 45బంతుల్లో 9ఫోర్లు, సిక్సర్) కూడా దూకుడుగా ఆడింది. వీరిద్దరు ఔటయ్యాక గార్డినర్(14), హేమలత (16), సథర్లాండ్(14), స్నేహ్ రాణా(2) ఇలా వచ్చి అలా వెళ్లారు. తొలుత గుజరాత్ ఇన్నింగ్స్ నెమ్మదిగా ప్రారంభమైంది. మేఘన ఔటైన తర్వాత సోఫియా డంక్లీ దూకుడు పెంచింది. రేణుకా సింగ్ వేసిన నాలుగో ఓవర్లో రెండు ఫోర్లు, ఓ సిక్స్ బాదింది. ప్రీతి వేసిన తర్వాతి ఓవర్లో సోఫియా బౌండరీల మోత మోగించింది. వరుసగా 4,6,4,4,4 కొట్టి 18 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకుంది. శ్రేయాంక పాటిల్ వేసిన ఎనిమిదో ఓవర్లో సిక్సర్, ఫోర్ బాది చివరి బంతికి హీథర్ నైట్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. పెర్రీ వేసిన 17 ఓవర్లో హర్లీన్ డియోల్ వరుసగా మూడు ఫోర్లు బాది అర్ధ శతకాన్ని పూర్తి చేసుకుంది. బెంగళూరు బౌలర్లు శ్రేయాంక, హీథర్ నైట్‌కు రెండేసి, స్కట్, రేణుకకు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో బెంగళూరు జట్టు పవర్ ప్లే ఓవర్లు పూర్తయ్యేసరికి 59పరుగులు చేసినా.. ఆ తర్వాత స్కోర్ నెమ్మదించింది. చివర్లో హీథర్ నైట్(30నాటౌట్; 11బంతుల్లో 5ఫోర్లు, సిక్సర్) ప్రయోజనం లేకపోయింది. సోఫీ డివైన్(66) అర్ధసెంచరీతో మెరిసింది. గార్డినర్‌కు మూడు, సథర్లాండ్‌కు రెండు వికెట్లు దక్కాయి.

డబ్ల్యుపిఎల్‌లో నేడు..
ఢిల్లీ క్యాపిటల్స్ × ముంబయి ఇండియన్స్
వేదిక: డివై పాటిల్ స్టేడియం; రాత్రి 7.30గం||లకు)

స్కోర్‌బోర్డు...

గుజరాత్ జెయింట్స్ మహిళల ఇన్నింగ్స్: మేఘన (సి)రిచా (బి)స్కట్ 8, డంక్లే (సి)హీథర్ నైట్ (బి)శ్రేయాంక 65, హర్లిన్ డియోల్ (బి)శ్రేయాంక 67, గార్డినర్ (స్టంప్) రీచా (బి)హీథర్ నైట్ 19, హేమలత (సి)రేణుక (బి)హ్సెతర్ నైట్ 16, సథర్లాండ్ (సి)హీథర్ నైట్ (బి)రేణుక 14, స్నేహ్ రాణా (రనౌట్) ఎలీసా పెర్రీ/రీచా 2, కిమ్ గరాత్ (నాటౌట్) 3, సుష్మా (నాటౌట్) 5, అదనం 2. (20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 201పరుగులు. **వికెట్ల పతనం:** 1/22, 2/82, 3/135, 4/157, 5/187, 6/192, 7/196 **బౌలింగ్:** స్కట్ 3-1-26-1, ఎలీసా పెర్రీ 4-0-43-0, రేణుక 4-0-36-1, ప్రీతి బోస్ 3-0-47-0, శ్రేయాంక పాటిల్ 4-0-32-2, హీథర్ నైట్ 2-0-17-2.

బెంగళూరు మహిళల ఇన్నింగ్స్: స్మృతి మంధాన (సి)మాన్సీ జోషీ (బి)గార్డినర్ 18, సోఫీ డివైన్ (సి)గార్డినర్ (బి)సథర్లాండ్స్ 66, ఎలీసా పెర్రీ (సి)హేమలత (బి)మాన్సి జోషీ 32, రీచా ఘోష్ (బి)గార్డినర్ 10, హీథర్ నైట్ (నాటౌట్) 30, కనిక అహూజ (స్టంప్)సుష్మా (బి)గార్డినర్ 10, ఖెమ్నర్ (సి)సబ్ అశ్విని (బి)సథర్లాండ్ 2, శ్రేయాంక పాటిల్ (నాటౌట్) 11, అదనం 11. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 190పరుగులు. **వికెట్ల పతనం:** 1/54, 2/97, 3/125, 4/141, 5/169, 6/178 **బౌలింగ్:** కిమ్ గారత్ 3-0-27-0, తనూజ కన్వార్ 4-0-28-0, అష్లీ గార్డినర్ 3-0-31-3, సథర్లాండ్ 4-0-56-2, స్నేహ్ రాణా 4-0-34-0, మాన్సి జోషీ 1-0-9-1.

డబ్ల్యుటిసి బెర్త్ లక్ష్యం

- ఆస్ట్రేలియాతో చివరి టెస్ట్ నేటినుంచే..
- ముఖ్య అతిథులు ఇరుదేశాల ప్రధానులు



ఉదయం 9.30గం||ల నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

అహ్మదాబాద్: డబ్ల్యుటిసి ఫైనల్ బెర్త్ లక్ష్యంగా టీమిండియా.. ఆస్ట్రేలియాతో నాల్గో టెస్ట్‌కు సిద్ధమౌతోంది. ఇరుజట్ల మధ్య గురువారం నుంచి జరిగే టెస్ట్‌లో భారతజట్టు గెలిస్తే.. నేరుగా డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరుతుంది. గుజరాత్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే ఈ టెస్ట్‌కు ముఖ్య అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీతోపాటు ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోని ఆల్బనీస్ హాజరుకానున్నారు. వీరిద్దరు కలిసి తొలిరోజు ఆటను వీక్షించనున్నారు. నూతనంగా నిర్మించిన ఈ స్టేడియంలో ఇప్పటివరకు ఒక అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్ జరిగిన దాఖాలాలు లేవు. దీంతో పిచ్ బౌలర్లకా, బ్యాటర్లకు సహకరిస్తుందనే విషయమై స్పష్టతలేదు.

జట్లు(అంచనా)..

ఇండియా: రోహిత్(కెప్టెన్), శుభ్‌మన్/కేఎల్ రాహుల్, పుజారా, కోహ్లి, శ్రీకర్ భరత్(వికెట్ కీపర్), శ్రేయస్, జడేజా, అక్షర్, అశ్విన్, షమీ, ఉనాద్కట్/సిరాజ్.

ఆస్ట్రేలియా: స్మిత్(కెప్టెన్), క్యారీ(వికెట్ కీపర్), హెడ్, ఖవాజా, లబూషేన్, హ్యాండ్ కోంబ్, గ్రీన్, స్టార్క్, మర్ఫీ, కుహ్నెమన్, లియాన్.

టాప్‌లో అశ్విన్, ఆండర్సన్

ఐసిసి టెస్ట్ బౌలర్ల జాబితా విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) తాజా టెస్ట్ బౌలర్ల జాబితాలో భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, ఇంగ్లండ్ పేసర్ జేమ్స్ అండర్సన్ సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగు తున్నారు. ఆస్ట్రేలియాతో మూడో టెస్టు మ్యాచ్‌లో నాలుగు వికెట్లు మాత్రమే తీసిన అశ్విన్ నాలుగు ర్యాంకింగ్ పాయింట్లు కోల్పోయాడు. దాంతో అశ్విన్, అండర్సన్ ఇద్దరూ 859 ర్యాంకింగ్ పాయింట్లతో సంయుక్తంగా టాప్ ప్లేస్‌లో కొనసాగుతున్నారు. ఇక కమ్మిన్స్(ఆస్ట్రేలియా) 849 ర్యాంకింగ్ పాయింట్లతో మూడో స్థానం, దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబడా 807 ర్యాంకింగ్ పాయింట్స్‌తో నాలుగో స్థానంలో ఉన్నారు. భారత్‌తో జరిగిన మూడో టెస్ట్ రాణించిన ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లియాన్ ఐదు స్థానాలు మెరుగుపర్చుకుని ఏకంగా 9వ స్థానంలోకి దూసుకొచ్చాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68